తాతలనాటి కథలు
రూ॥ 70/-
పేజీలు: 64

నవచేతన పబ్లిషింగ్ హౌస్
గిరిప్రసాద్ భవన్, బండ్లగూడ (నాగోల్), హైదరాబాద్-68. ఫోన్: 040-29884453/54
E-mail: navachethanaph@gmail.com
నవచేతన బుక్ హౌస్
బ్యాంక్ స్ట్రీట్(అబిడ్స్),హిమాయత్‌నగర్, కొండాపూర్, బండ్లగూడ(నాగోల్)- హైదరాబాద్ హన్మకొండ.



www.prajapaksham.in

# ప్రజాపక్షం

ప్రతి అక్షరం ప్రజల కోసం

PRAJAPAKSHAM ★

సంపుటి 27, సంచిక: 218 | సోమవారం | 27-01-2025 | హైదరాబాద్ | Published from: Hyderabad, Khammam, Karimnagar, Mahabubnagar | పేజీలు: 12 | ఖమ్మం : 12+8 | కరీంనగర్ : 12+8 | మహబూబ్‌నగర్ : 12 | వెల రూ. 5.00


### ఇస్రో ఎల్‌పిఎస్‌సి డైరెక్టర్‌గా మోహన్

**తిరువనంతపురం :** ప్రముఖ శాస్త్రవేత్త, విక్రమ్ సారాభాయ్ స్పేస్ సెంటర్‌లో ప్రస్తుత (ప్రాజెక్టు) డైరెక్టర్ ఎం.మోహన్ ఎల్‌పిఎస్‌సి (లిక్విడ్ ప్రొపల్షన్ సిస్టమ్ సెంటర్) డైరెక్టర్‌గా నియమితులయ్యారు. ఇస్రో ఛైర్మన్ సోమనాథ్ ఈ నియామకం చేశారు. ఇంతకుముందు ఆయన హ్యూమన్ స్పేస్ ఫ్లైట్ సెంటర్ డైరెక్టర్‌గా (2023 జూన్ నుండి 2024 జూన్ వరకు) పనిచేశారు. విఎస్‌ఎస్‌సి (ఆర్–డి) అసోసియేట్ డైరెక్టర్‌గా, విఎస్‌ఎస్‌సి (ఎంఎంఇ) డిప్యూటీ డైరెక్టర్‌గా, విఎస్‌ఎస్‌సి (ఎఎస్‌ఓఇ) డిప్యూటీ డైరెక్టర్‌గా కూడా బాధ్యతలు నిర్వహించారు.

## సంపద.. సామరస్యం వైపు

# తెలంగాణ పయనం

### సమానత్వం, న్యాయం, స్వేచ్ఛకోసం ప్రభుత్వ పాలన
### గణతంత్ర దినోత్సవ వేడుకల్లో గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ

ప్రజాపక్షం/హైదరాబాద్

సమాజంలోని అన్ని వర్గాలవారి జీవన ప్రమాణాలను పెంపొందించేందుకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అనేక కీలకమైన కార్యక్రమాలను ప్రారంభించిందని గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ చెప్పారు. వ్యవసాయం, సంక్షేమం, ఆహార భద్రత, గృహనిర్మాణం, వివిధ రంగాలతో పాటు ప్రగతి ప్రతి పౌరునికీ చేరేలా ప్రభుత్వం ప్రయత్నిస్తోందని తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో మౌలిక సదుపాయాల అభివృద్ధి కీలకమని, మన రాజ్యాంగంలోని అత్యున్నత ఆదర్శాలను సమర్థించే భవిష్యత్తు కోసం ప్రభుత్వం నిబద్ధతతో పనిచేస్తున్నదని, ప్రతి అడుగు ముందుకేస్తూ, సమానత్వం, న్యాయం, స్వేచ్ఛ కోసం ప్రభుత్వ పరిపాలన సాగుతోందని, సంపద, సామరస్యం వైపు తెలంగాణ పయనిస్తోందని గవవర్నర్ వివరించారు. భారత 76వ గణతంత్ర దినోత్సవ వేడుకల్లో భాగంగా సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్‌లో గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ ఆదివారం జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యమంత్రి ఎ.రేవంత్‌రెడ్డి, ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, మంత్రులు తుమ్మల నాగేశ్వర్‌రావు, పొన్నం ప్రభాకర్, కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, శాసన మండలి ఛైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి, శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఎ.శాంతికుమారి తదితరులు హాజరయ్యారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన ప్రజాపాలనతో పాటు పలు కార్యక్రమాలను సమర్థవంతంగా నిర్వహించడంలో విశేష కృషి చేసిన 13 మంది అధికారులకు గవర్నర్ జిష్ణు దేవ్ శర్మ ప్రత్యేక పురస్కారాలను అందజేశారు. అంతకుముందు గవర్నర్ ప్రసంగిస్తూ అట్టడుగు వర్గాల సంక్షేమానికి ప్రభుత్వం ప్రాధాన్యమిస్తోందని, ఎస్‌సి, ఎస్‌టి, బిసి వర్గాలకు అవకాశాలను కల్పించాలనే లక్ష్యంతో సామాజిక ప్రాతిపదిక కార్యక్రమాలను చేపడుతోందన్నారు. స్వేచ్ఛ అనేది ఒక ప్రత్యేక హక్కు కాదని, అదొక బాధ్యత అని అన్నారు. సమ్మిళిత పాలన, కొత్త విధానాలు, ప్రజాస్వామ్యం పట్ల అచంచలమైన అంకితభావంతో ప్రభుత్వం ఏడాది కాలాన్ని పూర్తి చేసుకున్నదన్నారు. 'ఎక్కడైతే మనస్సు భయం లేకుండా ఉంటుందో, తల ఎత్తుకుని ఉండగలమో, ఎక్కడైతే స్వేచ్ఛగా జ్ఞానాన్ని సముపార్జించగలమో, నాలుగు గోడల మధ్య ప్రపంచం ముక్కలుగా విడిపోదో' అని రవీంద్రనాథ్ ఠాగూర్ చెప్పిన వ్యాఖ్యల నుంచి మనం స్ఫూర్తి పొందాలని చెప్పారు. ఈ వ్యాఖ్యలు సమైక్య, సమ్మిళిత, ప్రగతిశీల తెలంగాణ రాష్ట్ర దృక్పథాన్ని ప్రతిబింబిస్తున్నాయన్నారు. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాల పరిరక్షణకు ప్రజాప్రభుత్వం ప్రాధాన్యమిస్తోందన్నారు.





రాష్ట్ర ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి తన వాగ్దానాలను నెరవేర్చడానికి, ప్రజల తక్షణావసరాలను తీర్చడానికి ప్రాధాన్యమిస్తోందని గవర్నర్ చెప్పారు. ఈ ఏడాది ప్రభుత్వం ఆవిష్కరించిన తెలంగాణ తల్లి విగ్రహం, తెలంగాణ గేయం, సాంస్కృతిక వైభవాన్ని చాటాయని, ఇదొక ముఖ్యమైన ఘట్టమని అభివర్ణించారు. తెలంగాణకు కళలు, సంస్కృతి, సాహిత్యం, జర్నలిజం రంగాలలో అపారమైన సేవలందించిన ప్రముఖులు గద్దర్, గూడ అంజయ్య, బండి యాదగిరి, అందెశ్రీ, గోరటి వెంకన్న, జయరాజు, సుద్దాల అశోక్ తేజ, ఎక్కా యాదగిరిరావు, పాశం యాదగిరి వంటి వారిని సత్కరించాలని ప్రభుత్వం నిర్ణయించిందని, వారికి లేదా వారి కుటుంబ సభ్యులకు రూ.కోటి నగదు బహుమతి, ఫ్యూచర్ సిటీలో 300 చదరపు గజాల చొప్పున స్థలం, తామరపత్రాన్ని అందించాలని నిర్ణయించిన విషయాన్ని గవర్నర్ గుర్తు చేశారు. తెలంగాణ ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా రాష్ట్ర సచివాలయంలో తరువాయి 2లో



## గణతంత్ర వేడుకల్లో కళ్ళకు కట్టిన

### భిన్న సంస్కృతుల వారసత్వం

# సైనిక పాటవం



**న్యూఢిల్లీ :** భారతదేశ భిన్న సాంస్కృతిక వారసత్వాన్ని, సైనికపాటవాన్ని 76వ గణతంత్ర వేడుకలు చాటి చెప్పాయి. ముఖ్యఅతిథిగా హాజరైన ఇండోనేసియా అధ్యక్షుడు ప్రబోవో సుబైంతో సమక్షంలో న్యూఢిల్లీలోని కర్తవ్యపథ్‌లో ఆదివారం ఉదయం జరిగిన గణతంత్ర పరేడ్ ప్రధానంగా భారత మహిళాశక్తిసామర్థ్యాన్ని కూడా ప్రపంచానికి చాటి చెప్పింది. ఇండోనేసియాకు చెందిన 352 మంది సభ్యులుగల సైనికబృందం, బ్యాండ్ బృందం మొదటిసారి భారత గణతంత్ర వేడుకల్లో పాల్గొంది. ఈ బృందం రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ముకు అభివాదం చేస్తూ కర్తవ్యపథ్‌లో ప్రయాణించి ఆకర్షణగా నిలిచింది. భారత ఆయుధశక్తి ప్రదర్శనకు ఈ వేడుక దర్పణంపట్టింది. వివిధ రాష్ట్రాలకు చెందిన రెజిమెంట్లు ఆయా ప్రాంతీయ సంస్కృతులను, సంప్రదాయాలను ప్రతిబింబించే నినాదాలతో ఈ పరేడ్‌లో పాల్గొన్నాయి. నాగాస్త్రం(నాగాక్షిపణి),బ్రహ్మోస్త్రం, ఆకాశ్ క్షిపణులు, టి–90 'భీష్మ' బిఎం–21 అగ్నిబాణ్, పదాతిదళ యుద్ధశకటాలు, సమీకృత యుద్ధరంగ నిఘా వ్యవస్థ, అన్ని కాలాలలో సమర్థవంతంగా పనిచేయగల ఛేతక్ వాహనాలు, సత్వర కార్యాచరణ బృందాల వాహనాలు, శత్రు లక్ష్యాలను నాశనంచేసేందుకు ఏకకాలంలో అనేక రాకెట్లను ప్రయోగించే 122 ఎంఎం మల్టిపుల్ బ్యారెల్ రాకెట్ లాంఛర్, తేలికపాటి ప్రత్యేక వాహనం "బజ్రంగ్", దేశ భద్రతకు ముప్పు రాకుండా రక్షణకోసం అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞాన సహాయంతో రూపొందించిన బ్రహ్మోస్ సహా పినాక, ఆకాశ్, రక్షణ సంస్థ డిఆర్‌డిఓ రూపొందించిన భూతలం నుండి భూతలంపై లక్ష్యాలను ఛేధించగల "ప్రాలే" క్షిపణిని మొదటిసారి ప్రదర్శించిన ఈ వేడుక భారత రక్షణపాటవానికి గర్వకారణంగా నిలిచింది. రాష్ట్రపతితోపాటు ఇండోనేసియా అధ్యక్షుడు కూడా అత్యంత గౌరవప్రదమైన సంప్రదాయ గుర్రపుబగ్గీలో కూర్చుని కర్తవ్యపథ్‌లోని వేదికవద్దకు భారీ భద్రతమధ్య చేరుకున్నారు. వారు రాగానే గణతంత్రవేడుకలు ప్రారంభమయ్యాయి.

**యుపి కుంభమేళా సహా అలరించిన రంగురంగుల 31 శకటాలు**

దేశవ్యాప్తంగా రాష్ట్రాలు, తరువాయి 5లో



## పాలకుల తిరోగమన విధానాలతో

# దేశ పరిస్థితి దిగజారుతోంది

### రాజ్యాంగ నిర్మాతల ఆశలు, ఆకాంక్షలకు భిన్నంగా పాలన
### జాతీయ జెండా ఆవిష్కరణలో కూనంనేని సాంబశివరావు విమర్శ

ప్రజాపక్షం/హైదరాబాద్

రాజ్యాంగ నిర్మాతల ఆశలు, అకాంక్షలకు భిన్నంగా దేశంలో పరిపాలన కొనసాగుతున్నదని, పాలకుల తిరోగమన విధానాల కారణంగా దేశ రాజకీయ ఆర్థిక, సామాజిక, సాంస్కృతిక తదితర రంగాల్లో దేశం పరిస్థితి నిత్యం దిగజారిపోతోందని సిపిఐ రాష్ట్ర కార్యాదర్శి, ఎంఎల్‌ఎ కూనంనేని సాంబశివరావు ఆందోళన వ్యక్తం చేశారు. దేశం ఎంతో అభివృద్ధి చెందిందని గొప్పలు చెబుతున్న పాలకులు... ఆకలిలో 100వ స్థానం, మత సామరస్యం, అసమానతలలో 50 స్థానం ఇలా అన్ని రంగాల్లో ఎందుకు వెనబడి ఉన్నామో సమాధానం చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు. భారత 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలను పురస్కరించుకుని ఆదివారం సిపిఐ రాష్ట్ర కార్యాలయం మగ్దూంభవన్‌లో కూనంనేని సాంబశివరావు జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. కార్యక్రమంలో సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యులు చాడ వెంకటరెడ్డి, పశ్య పద్మ, తరువాయి 2లో



## అర్ధరాత్రి నుంచే

# ఖాతాల్లో జమ

### అర్హులైన ప్రతిరైతుకు ఎకరాకు రూ. 12వేలు సాయం
### 70 లక్షల మంది రైతులకు ఏటా రూ.20 వేల కోట్లు రైతు భరోసా
### నిరుపేదల అభివృద్ధి, సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం
### చిట్టచివరి అర్హుడి వరకు సంక్షేమ పథకాలను అమలు చేస్తాం
### చంద్రవంచలో నాలుగు కొత్త పథకాలను లాంఛనంగా ప్రారంభించిన సిఎం రేవంత్ రెడ్డి



**నారాయపేట :** రాష్ట్రంలోని నిరుపేదల అభివృద్ధి, సంక్షేమ ధ్యేయంగా ప్రభుత్వం పనిచేస్తుందని ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. 119 నియోజకవర్గాలలో చిట్ట చివరి అర్హుని వరకు ప్రభుత్వ సంక్షేమ పథకాలను అమలు చేసి తీరుతామని పేర్కొన్నారు. ఎన్నికల సందర్భంగా ఇచ్చిన ఆరు గ్యారంటీల్లో భాగంగా రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇళ్లు, రేషన్ కార్డుల జారీ పథకాలను నారాయణపేట జిల్లా కోస్గి మండలం చంద్రవంచ గ్రామంలో ఆదివారం ముఖ్యమంత్రి లాంఛనంగా ప్రారంభించారు. అనంతరం సభలో ముఖ్యమంత్రి మాట్లాడుతూ భూమికి , విత్తుకు ఎంత అనుబంధమో కాంగ్రెస్‌కు.. రైతులకు అంత అనుబంధం ఉందన్నారు. గతంలో రైతు భరోసా సాయం 5000 రూపాయలు ఉంటే ఈ సారి ఎకరానికి ఎడాదికి 12 వేల రూపాయలకు పెంచామని, ఏటా 20 వేల కోట్ల రైతు భరోసాను 70 లక్షల మంది రైతులకు చంద్రవంచ నుంచి ప్రారంభిస్తున్నట్లు తెలిపారు. ఆదివారం, గణతంత్ర దినోత్సవం సందర్భంగా బ్యాంకులకు సెలవు ఉందని, అర్ధరాత్రి దాటిన తర్వాత నుంచి అర్హులైన ప్రతి రైతు కు ఎకరాకు 6 వేల చొప్పున వారి ఖాతాలో జమ అవుతుందని స్పష్టం చేశారు. గతంలో వైఎస్ రాజశేఖర్ రెడ్డి రైతులకు ఉచిత విద్యుత్ ఇవ్వడంతో పాటు విద్యుత్ బకాయిలను రద్దు చేశారని, యుపిఎ హయాంలో మన్మోహన్ సింగ్, సోనియా గాంధీ దేశ వ్యాప్తంగా 72 వేల కోట్ల రైతు రుణమాఫీ తరువాయి 2లో

### వర్సిటీలపై పెత్తనం చెలాయిస్తే ఊరుకోం

విశ్వవిద్యాలయాలపై రాష్ట్రం హక్కును కేంద్రం ఎలా తీసుకుంటుంది

సిఎం రేవంత్‌రెడ్డి ఆగ్రహం

02



# ఆటోలను ఢీకొట్టిన లారీ

### ఒకే కుటుంబానికి చెందిన నలుగురు మృతి
### ఆరుగురికి గాయాలు, ఇద్దరి పరిస్థితి విషమం
### వరంగల్ మామునూరులో ఘోర రోడ్డు ప్రమాదం

ప్రజాపక్షం/ వరంగల్ ప్రతినిధి

రెండు ఆటోలను లారీ ఢీకొట్టడంతో నలుగురు అక్కడికక్కడే మృతి చెందిన ఘటన వరంగల్‌లోని మామునూరు వరంగల్–ఖమ్మం జాతీయ రహదారిపై ఆదివారం చోటుచేసుకుంది. స్థానికుల కథనం ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి. మధ్యప్రదేశ్ రాష్ట్రంలోని భోపాల్ ప్రాంతానికి చెందిన ఒకే కుటుంబానికి చెందిన ఆరుగురు కార్మికులు వ్యవసాయ పనిముట్లతో పనులుచేసేందుకు వర్ధన్నపేట నుండి వరంగల్‌వైపు ఆటోలో వెళ్తున్నారు. ఈ ఆటో వెనకాలే మరో ఆటోలో డ్రైవర్ ఒక్కరే వస్తున్నారు. మమూనూరు వద్దకుచేరుకునే సరికి ఐరన్‌లోడ్‌తో ఖమ్మం నుండి వరంగల్ వైపు వస్తున్న లారీ రెండు ఆటోలను ఢీకొట్టింది. డ్రైవర్ ఒక్కసారిగా బ్రెక్ వేయడంతో లారీలో ఉన్న ఐరన్ లోడంతా తరువాయి 12లో

## నేటి నుంచి 120 మున్సిపాలిటీలు.. 9 కార్పొరేషన్లలో

# ప్రత్యేక అధికారుల పాలన

ప్రజాపక్షం/హైదరాబాద్

రాష్ట్ర వ్యాప్తంగా 120 మున్సిపాలిటీలు, 9 కార్పొరేషన్ల పరిధిలో ప్రత్యేక అధికారుల పాలన అమలులోనికి వచ్చింది. ఆదివారంతో పాలకవర్గాల పదవికాలం ముగియడంతో పురపాలికలకు ప్రభుత్వం ప్రత్యేక అధికారులను నియమించింది. ఈ మేరకు మున్సిపల్ శాఖ ముఖ్యకార్యదర్శి ఎం.దానకిశోర్ ఉత్తర్వులు జారీ చేశారు. కరీంనగర్ కార్పొరేషన్ పాలక మండలి కాలపరిమితి కూడా ఈనెల 28తో ముగియనుంది. నస్పూర్ మున్సిపాలిటీ మంచిర్యాలలో, కొత్తపల్లి కరీంనగర్‌లో విలీనంతో 128 పురపాలికలకు ప్రత్యేక అధికారులను నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. పట్టణ స్థానిక సంస్థలకు ఎన్నికలు జరిగి కొత్త పాలక మండళ్లు కొలువుదీరే వరకూ ప్రత్యేక అధికారుల పాలన కొనసాగనుంది.




## కొత్త వ్యవసాయ మార్కెట్ విధానంతో

# రైతాంగానికి దెబ్బ

### ఆదానీ, అంబానీలకు దోచిపెట్టేందుకే కేంద్రం ఈ విధానం తీసుకొస్తోంది
### ఎస్‌కెఎం తెలంగాణ రాష్ట్ర కమిటీ కన్వీనర్ పశ్య పద్మ ధ్వజం
### ఆర్‌టిసి క్రాస్‌రోడ్స్ నుంచి ధర్నాచౌక్ వరకు ద్విచక్రవాహన ర్యాలీ

ప్రజాపక్షం/హైదరాబాద్

ఆదానీ, అంబానీలకు దోచిపెట్టేందుకే కేంద్ర ప్రభుత్వం నూతన వ్యవసాయ మార్కెట్ విధానాన్ని తీసుకొస్తోందని సంయుక్త కిసాన్ మోర్చా (ఎస్‌కెఎం) తెలంగాణ రాష్ట్ర కమిటీ కన్వీనర్ పశ్య పద్మ ధ్వజమెత్తారు. ప్రజాపంపిణీ వ్యవస్థను ధ్వంసం చేసేందుకే తరువాయి 2లో

## ప్రజాస్వామ్య, లౌకిక, సమాఖ్య విలువలకు

# మోదీ సర్కార్ తిలోదకాలు

### బిజెపి అనుసరిస్తున్న హిందుత్వ, కార్పొరేట్ విధానాలు తిప్పికొట్టాలి
### సిపిఐ(ఎం) పొలిట్‌బ్యూరో సభ్యుడు ప్రకాశ్ కరత్ పిలుపు




బొమ్మలపల్లి అంజన్ కుమార్

**సంగారెడ్డి :** హిందూత్వ సిద్ధాంతం, కార్పొరేట్ ప్రయోజనాలను కాపాడడమనే రెండు స్థంభాలపై ఆధారపడి బిజెపి మనుగడ సాగిస్తోందని, విశాల ప్రజాఉద్యమాల ద్వారా బిజెపి అనుసరిస్తున్న హిందుత్వ, కార్పొరేట్ విధానాలను తిప్పికొట్టాలని సిపిఐ(ఎం) పొలిట్ బ్యూరో సభ్యులు, పార్టీ సమన్వయకర్త ప్రకాశ్ కరత్ పిలుపునిచ్చారు. మరోవైపు సరళీకరణ ఆర్థిక విధానాలు, సామాజిక అణచివేత, కుల వివక్షకు వ్యతిరేకంగా పోరాడాలన్నారు. సొంత బలాన్ని పెంచుకోవటంతోపాటు వామపక్షాల ఐక్యత కోసం కృషి చేయాలని ఆయన సూచించారు. సంగారెడ్డి పట్టణంలోని సీతారామ్ ఏచూరినగర్, మల్లు స్వరాజ్యం ప్రాంగణంలో ఆదివారం సిపిఐ(ఎం) 4వ రాష్ట్ర మహాసభల ప్రతినిధుల సభను ప్రకాశ్ కరత్ ప్రారంభించారు. ప్రకాశ్ కరత్ ప్రారంభోపన్యాసం చేస్తూ దేశంలో 63 సీట్లు తరువాయి 12లో



# ఏకమైతే ఎర్రకోట కమ్యూనిస్టులదే

### సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు

ఎర్రజెండాలన్నీ ఏకమైతే ఢిల్లీలోని ఎర్రకోట మనదేనని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, ఎంఎల్‌ఎ కూనంనేని సాంబశివరావు అన్నారు. కమ్యూనిస్టులంతా ఐక్యం కావాలని ప్రజలంతా కోరుకుంటున్నారని, వారి ఆకాంక్షలకు అనుగుణంగా కమ్యూనిస్టులంతా కలిసిపోదామని ఆయన పిలుపునిచ్చారు. సంగారెడ్డి పట్టణం సీతారామ్ ఏచూరి నగర్, మల్లు స్వరాజ్యం ప్రాంగణంలో తరువాయి 12లో

# ఒప్పందాన్ని ఉల్లంఘించిన ఇజ్రాయెల్



## హమాస్ విమర్శ
## ఐడిఎఫ్ కాల్పుల్లో 22మంది మృతి

**గాజా :** ఇళ్ళకు తిరిగి వెళ్ళేందుకు సరిహద్దుల్లోంచి ఉత్తరగాజాలోకి ప్రవేశించిన పాలస్తీనియన్లపై ఇజ్రాయెల్ సైనికులు కాల్పులు జరిపారు. ఈ కాల్పుల్లో 22మంది మృతిచెందగా, మరో 124మంది గాయాలపాలయ్యారు. ఒప్పందం పూర్తిగా అమలు జరిగేదాకా, తమ ప్రయోజనాలు నెరవేరేదాకా పాలస్తీనియన్లను ఉత్తరగాజాలోకి అనుమతించేదిలేదని ఇజ్రాయెల్ సైన్యం స్పష్టం చేసింది. ఒప్పందాన్ని అమలు చేసేందుకు ఇజ్రాయెల్ తాత్సారం చేస్తోందని, పాలస్తీనియన్లను మట్టుపెడుతోందనీ హమాస్ తీవ్ర విమర్శలు చేసింది. మధ్యవర్తుల ద్వారా కుదిరిన ఒప్పందాన్ని ఇజ్రాయెల్ ఉల్లంఘించి ఉత్తర గాజాలోకి ప్రజలను ఇళ్ళకు వెళ్ళేందుకు అనుమతించడంలేదని హమాస్ ఆరోపించింది. ఒప్పంద నిబంధనల ప్రకారం ఇజ్రాయెల్‌కు చెందిన యువకుడు అర్బెల్ యెహుద్‌ను హమాస్ తమకు స్వాధీనం చేయలేదని, తక్షణం అతడిని స్వాధీనం చెయ్యాలని ఇజ్రాయెల్ డిమాండ్ చేస్తుండగా, వచ్చేవారంనాటికి యెహుద్‌ను అప్పగిస్తామని, ఈ వంకతో పాలస్తీనియన్లను ఐడిఎఫ్ అడ్డుకుంటున్నదని మాస్ చెబుతున్నది. ఈనెల 19న గాజాలో మొదలైన కాల్పుల విరమణ ఒప్పందం 26వ తేదీ నాటికి రెండోవారంలోకి ప్రవేశించింది. ఇప్పటివరకూ ఇజ్రాయెల్‌–హమాస్ రెండువైపుల నుండి రెండు విడతల ఒప్పందాలను విజయవంతంగా పూర్తిచేశాయి. ఐనాగానీ హమాస్ కాల్పుల విరమణ ఒప్పంద నిబంధనలను ఉల్లంఘించిందని ఆరోపిస్తూ ఇజ్రాయెల్ సైన్యం ఉత్తర గాజాలోకి ప్రవేశిస్తున్న వేలాదిమంది పాలస్తినా ప్రజలను అడ్డుకుంటున్నది. వారిని స్వస్థలాలకు వెళ్ళకుండా సరిహద్దుల్లోనే అడ్డుకుంటున్నది. మరోవైపు టెల్ అవీవ్‌లో బాధిత బందీల కుటుంబీకులు భారీ ఎత్తున నిరసన ప్రదర్శనలు చేస్తున్నారు. మొత్తం బందీలందరినీ విడుదల చేయాలని డిమాండ్ చేస్తున్నారు. గాజా సరిహద్దుల్లో వేలాదిమంది ఇళ్ళకు తిరిగి వెళ్ళేందుకు సిద్ధపడుతున్నారు.




**లెబనాన్‌ను వదిలిరాని ఇజ్రాయెలీ సైన్యం**

గడువుతేదీ ఆదివారంనాటితో ముగిసినాగానీ ఇజ్రాయెలీ సైన్యం లెబనాన్‌ను వదిలిరాకుండా అక్కడే ఉంది. హిజ్బుల్లాతో కాల్పుల విరమణ ఒప్పందం పూర్తిగా అమలులోకి రాలేదని ఇజ్రాయెల్ సైన్యం వాదిస్తున్నది. అమెరికా,ఫ్రాన్స్ మధ్యవర్తిత్వంతో 60 రోజుల కాల్పుల విరమణ ఒప్పందం కుదిరిన తర్వాత 14 నెలల ఘర్షణకు స్వస్తిచెప్పి దక్షిణ లెబనాన్ నుండి
ఇజ్రాయెల్ సైన్యం నిర్ణీత ప్రకారం వైదొలగవలసి ఉంది. ఐతే ఆదివారంనాటికి లెబనాన్‌లో ఇంకా ఎంతమంది ఇజ్రాయెలీ సైన్యం ఉందనే విషయంపై ఒక స్పష్టత లేదు. గత ఏడాది సెప్టెంబరులో దక్షిణ లెబనాన్‌లో యుద్ధం మొదలైంది. హిజ్బొల్లా సీనియర్ నాయకులు హతులు కావడంతో భూతల దాడుల్లో 4,000 మంది ప్రజలు మరణించారు. 12లక్షలమంది ఇళ్ళువదలి పారిపోయారు.

## గాజాను శుభ్రంచేసేదాకా శరణార్థులకు ..
# జోర్డాన్, ఈజిప్టు అరబ్ ఆశ్రయం ఇవ్వాలి



**విమానంలో :** ధ్వంసమైన గాజా ప్రాంతాన్ని పరిశుభ్రం చేసేదాకా శరణార్థులైన మరింతమంది పాలస్తినా ప్రజలకు జోర్డాన్, ఈజిప్టు సహా ఇతర అరబ్ దేశాలు ఆశ్రయం ఇవ్వాలని అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ అన్నారు. ఇప్పుడున్నవారేకాకుండా ఇంకా ఎక్కుమంది శరణార్థులకు ఈ రెండు దేశాలు ఆశ్రయం ఇవ్వాలని ఆయన అన్నారు. విమానంలో ప్రయాణిస్తున్న ట్రంప్ 20 నిమిషాలసేపు ఆ ప్రయాణ సమయంలోనే పాత్రికేయులు అడిగిన అనేక ప్రశ్నలకు సమాధానాలు చెప్పారు.
ఇజ్రాయెల్‌–హమాస్ మధ్య కుదిరిన ఒప్పందం ప్రకారం మూడోదశలో గాజాలో పునర్నిర్మాణ ప్రక్రియ ప్రారంభం అవుతుంది. అనేక సంవత్సరాలపాటు ఈ ప్రక్రియ కొనసాగుతుంది. పైగా కొన్ని లక్షల టన్నుల మేరకు శిథిలమైన దుమ్ము ధూళిని గాజా నుండి తొలగించాలంటే అనేక సంవత్సరాలు పడుతుంది. అదేవిధంగా ఇజ్రాయెల్‌కు 2000 పౌండ్ల బాంబులను పంపడాన్ని గత ప్రభుత్వం నిలిపివేసిందనీ, ఈరోజే ఆదివారంనాడు ఈ నిషేధాన్ని తాము తొలగించామని ట్రంప్ చెప్పారు. ఎందుకు నిషేధం ఎత్తివేశారని ప్రశ్నించగా ఇజ్రాయెల్ ఆ బాంబులను కొనుగోలు చేసిందన్నారు.

**గ్రీన్‌లాండ్‌ను స్వాధీనం చేసుకుంటాం**

అమెరికా భద్రతరీత్యా గ్రీన్‌లాండ్ ఒక వ్యూహాత్మక ప్రదేశమని, అందువల్ల తాము ఎలాగైనా గ్రీన్‌లాండ్‌ను స్వాధీనం చేసుకుంటామని అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ విశ్వాసం వ్యక్తం చేశారు. ఈ దీవుల్లో నివసించే 57,000 మంది ప్రజలు, నివాసితులు అమెరికాతో కలిసి మనుగడ సాగించాలని గాఢంగా కోరుకుంటున్నారని విమాన ప్రయాణ సమయంలో పాత్రికేయులతో ఆయన అన్నారు. డెన్మార్క్ ప్రధానమంత్రి మెట్టే ఫ్రెడెరిక్‌సెన్ ఫోన్‌లో గతవారం ట్రంప్‌తో మాట్లాడుతూ, గ్రీన్‌లాండ్‌ను ఎవరూ అమ్మకానికి పెట్టలేదని, తమ దేశం ఎవరికీ అమ్ముడుపోయేందుకు సిద్ధంగా లేదని తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసిన పూర్వరంగంలో పాత్రికేయుల ప్రశ్నలకు జవాబుగా ట్రంప్ మరోసారి తన వైఖరిని పునరుద్ఘాటించారు. డెన్మార్క్ ప్రధానమంత్రికి ఈ విషయంలో సంబంధం ఏమిటో తనకు తెలియడంలేదని, పైగా ఒక స్వేచ్ఛాయుతమైన ప్రపంచం ఏర్పాటు చేసేందుకు గ్రీన్‌లాండ్‌ను స్వాధీనం చేయడం అవసరమని, ఈ విషయాన్ని వ్యతిరేకించడం పూర్తిగా మిత్రభేదమేనని ట్రంప్ విమర్శించారు. కాగా బ్రిటన్ ప్రధానమంత్రి కైర్ స్టార్‌మర్ చాలా మంచిపని చేస్తున్నారని, పాలన బాగుందని ప్రశంసించారు. కొద్ది గంటల్లోనే తాము మళ్ళీ కలుసుకుంటున్నామన్నారు.

## ప్రవక్తను దూషించిన నలుగురికి పాకిస్థాన్ కోర్టు మరణశిక్ష

**రావల్పిండి :** మహ్మద్ ప్రవక్తను దూషిస్తూ సోషల్ మీడియాలో పోస్టింగులు పెట్టిన నలుగురికి పాకిస్థాన్ న్యాయస్థానం మరణశిక్షలు విధించింది. నిందితులకు 16,500 డాలర్ల జరిమానా కూడా న్యాయమూర్తి విధించారు. ముస్లిం మతంపై విమర్శలు చేసినవారికి మరణశిక్ష విధించాలనే చట్టాన్ని 1980లో పాకిస్థాన్‌లో అమలులోకి వచ్చింది. రావల్పిండి కోర్టు న్యాయమూర్తి తారిక్ ఆయూబ్ తీర్పు చెబుతూ ఖురాన్‌ను, ముస్లిం మత ప్రముఖులను అవమానించినవారిని క్షమించేదిలేదని, వారిని ఉపేక్షించబోమని ప్రకటించారు. కాగా నిందితుల తరపు న్యాయవాది కోర్టు తీర్పును విమర్శించారు. దీనికి తగిన సాక్ష్యాధారాలు లేవన్నారు. ఈ విషయంపై ఇంకా పైకోర్టుకు వెళతామని న్యాయం కోరతామన్నారు.

# వర్సిటీలపై పెత్తనం చెలాయిస్తే ఊరుకోం

## విశ్వవిద్యాలయాలపై రాష్ట్ర హక్కును కేంద్రం ఎలా తీసుకుంటుంది : ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆగ్రహం

**ప్రజాపక్షం/హైదరాబాద్ :** రాష్ట్రాల పరిధిని విశ్వవిద్యాలయాలపై పెత్తనం చెలాయించాలని కేంద్రం ప్రభుత్వం ప్రయత్నిస్తే చూస్తూ ఊరుకోబోమని ముఖ్యమంత్రి ఎ.రేవంత్‌రెడ్డి స్పష్టం చేశారు. వర్సిటీలపై రాష్ట్ర హక్కును కేంద్రం ఎలా తీసుకుంటుందని?, కేంద్ర కుట్రలను ఎలాగైనా అడ్డుకోవాల్సిందేనని, ఇతర సిఎంలతో కలిసి యుజిసి నిబంధనలపై పోరాటం చేస్తామని తెలిపారు. యుజిసి కొత్త నిబంధనలు రాజ్యాంగంపైన దాడి లాంటిదని, రాష్ట్రాలపైన కేంద్రం దండయాత్ర చేస్తోందని దుయ్యబట్టారు.
76వ గణతంత్ర' దినోత్సవ వేడుకల సందర్భంగా హైదరాబాద్‌లోని డాక్టర్ బిఆర్. అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ క్యాంపస్‌లో అంబేద్కర్ విగ్రహాన్ని సిఎం రేవంత్ రెడ్డి ఆదివారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సిఎం మాట్లాడుతూ అంబేద్కర్ రాసిన రాజ్యాంగంలోనే అధికార విభజన ఉన్నదని, కేంద్రం తక్షణమే యుజిసి నిబంధనలను ఉపసంహరించుకోవాలని, కేంద్రం ఒక్కొక్కటిగా రాష్ట్రాల హక్కులను స్వాధీనం చేసుకుంటే ఎలా అని ప్రశ్నించారు. పద్మ అవార్డుల విషయంలో కేంద్రం తెలంగాణ రాష్ట్రం పట్ల వివక్షత చూపుతోందని ఆరోపించారు. మందకృష్ణకు పద్మశ్రీ ఇవ్వడాన్ని స్వాగతిస్తున్నామన్నారు. గద్దర్, చుక్కా రామయ్య, అందెశ్రీ, గోరటి వెంకన్న, జయధీర్ తిరుమలరావు పేర్లను కేంద్రానికి రాష్ట్ర ప్రభుత్వం సిఫారసు చేసినప్పటికీ వారికి పురస్కారాలు ఇవ్వలేదని ఆరోపించారు. ఎపికి ఐదు అవార్డులు ఇచ్చారని, తెలంగాణకు నాలుగైనా ఇవ్వలేదని, ఈ వివక్షపై తాను కేంద్ర ప్రభుత్వానికి లేఖ రాస్తామని



చెప్పారు. ప్రొఫెసర్ వయోపరిమితిని 65కు పెంచే ఆలోచన ఉన్నదన్నారు. విశ్వవిద్యాలయాల స్వయంప్రతిపత్తిని కాపాడుకునేందుకు తమిళనాడు, కర్నాటక, కేరళ, ఆంధ్రప్రదేశ్ తదితర రాష్ట్రాల ముఖ్యమంత్రులతో చర్చలు జరపనున్నట్లు తెలిపారు. రాష్ట్రాలలోని విశ్వవిద్యాలయాలపైన ఆధిపత్యం చెలాయించాలని చూడటం సాంస్కృతిక దాడిగా ఆయన అభివర్ణించారు.
ఈ విషయంలో మేధావులందరూ ఆలోచనలు చేయాలని పిలుపునిచ్చారు. విద్యా వ్యవస్థలో పారదర్శకతకు, సామాజిక న్యాయానికి ప్రజా ప్రభుత్వం ప్రాధాన్యతనిస్తోందని, ఉస్మానియా యూనివర్సిటీకి మొదటిసారిగా దళిత విసిని నియమించడమే ఇందుకు నిదర్శనమన్నారు. యుజిసి ముసుగులో వర్సిటీలను తమ అధీనంలోకి తీసుకోవాలని కేంద్రం చేస్తున్న ప్రయత్నాలను వివరిస్తూ తీవ్ర నిరసనను వ్యక్తం చేశారు. కేంద్రం, రాష్ట్రాల అధికారాల విషయంలో రాజ్యాంగంలో స్పష్టంగా ఉన్నప్పటికీ ఆ స్ఫూర్తికి విరుద్ధంగా చేసే ప్రయత్నాలపై సమిష్టిగా కోట్లాడుతామన్నారు. ఈ కుట్రను తమపై దాడిగానే భావిస్తామని, ఆ ప్రతిపాదనను తక్షణం ఉపసంహరించుకోవాలని, ఒక్కొక్కటిగా ఇలా చేస్తూపోతే చివరకు స్థానిక సంస్థలు, మున్సిపాలిటీలు, జిల్లాపరిషత్‌లు కేవలం పన్నులు వసూలు చేసుకునే సంస్థలుగా మిగిలిపోతాయని సిఎం ఆందోళన వ్యక్తం చేశారు. కొన్నేళ్లుగా విశ్వవిద్యాలయాలు నిర్లక్ష్యానికి గురయ్యాయని, సిఎం బాధ్యత తీసుకున్న మరుక్షణం మంత్రివర్గాన్ని ఏర్పాటు చేసుకోవడానికి ఎంత ప్రాధాన్యత ఇచ్చామో, విశ్వవిద్యాలయాల విసిల నియామకానికి కూడా అంతే ప్రాధాన్యత ఇచ్చామని వివరించారు. వర్సిటీ విసిల నియామకంలో సామాజిక న్యాయం అనే కోణానికి కూడా ప్రాధాన్యతనిచ్చామని, వంద సంవత్సరాలు పూర్తిచేసుకున్న ఉస్మానియా యూనివర్సిటీ చరిత్రలో ఏ రోజూ ఒక దళిత సామాజిక వర్గానికి చెందిన విసిని నియమించలేదని సిఎం గుర్తుచేశారు. ఆ సామాజిక వర్గం నుంచి విద్యావేత్తను విసిగా నియమించామని వివరించారు. విశ్వవిద్యాలయాల పునర్నిర్మాణం జరగాలని, మన కళ్ళ ముందే వాటి ప్రతిష్ట దిగజారుతుంటే చూస్తూ ఊరుకుంటే మనం ఈ సమాజానికి అన్యాయం చేసిన వాళ్ళమవుతామని అన్నారు. ఓపెన్ యూనివర్సిటీ విద్యార్థులకు ఫీజు రీయింబర్స్‌మెంట్ విషయంలో ప్రభుత్వ ప్రధానకార్యదర్శి ద్వారా వివరాలు తెప్పించుకుని సానుకూల నిర్ణయం తీసుకుంటారన్నారు. ఖాళీలు భర్తీ చేయడం, సిలబస్‌ను సమాజ అవసరాలకు అనుగుణంగా మార్చడం, సాంకేతిక నైపుణ్య శిక్షణ అందించడం, అలాగే ప్రొఫెసర్ల రిటైర్‌మెంట్ వయస్సును 65 సంవత్సరాలకు పెంచడం వంటి చర్యలు తీసుకుంటామని తెలిపారు. విశ్వవిద్యాలయాలను సామాజిక మార్పు, ఆవిష్కరణల కేంద్రాలుగా తీర్చిదిద్దడం తమ లక్ష్యమని సిఎం రేవంత్ రెడ్డి చెప్పారు.
ఈ కార్యక్రమంలో మంత్రి పొన్నం ప్రభాకర్, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి, తెలంగాణ ఉన్నత విద్యామండలి చైర్మన్ వి.బాలకిష్టారెడ్డి వర్సిటీ విసి ఘంటా చక్రపాణితో పాటు ప్రొఫెసర్లు, మేధావులు, తదితరులు పాల్గొన్నారు.

## రైతాంగానికి దెబ్బ (మొదటి పేజీ తరువాయి)

ఈ నూతన వ్యవసాయ మార్కెట్ విధానాన్ని కేంద్రంలోని నరేంద్ర మోదీ ప్రభుత్వం తెచ్చేందుకు కుట్ర చేసిందని నిప్పులు చెరిగారు. కొత్త వ్యవసాయ మార్కెట్ విధానాన్ని రద్దు చేయాలని, పంటలకు మద్దతు ధరల గ్యారెంటీ చట్టాన్ని, రుణమాఫీ చట్టాన్ని పార్లమెంట్‌లో చేయాలని డిమాండ్ చేస్తూ సంయుక్త కిసాన్ మోర్చా తెలంగాణ కమిటీ.. జాతీయ కమిటీ పిలుపులో భాగంగా ఆదివారం హైదరాబాద్ ఆర్‌టిసి క్రాస్‌రోడ్స్ నుంచి ఇందిరా పార్క్ వరకు ద్విచక్ర వాహన ర్యాలీ నిర్వహించారు. ర్యాలీ అనంతరం ఇందిరా పార్క్‌లో జరిగిన సభకు పశ్యపద్మ అధ్యక్షత వహించారు. పశ్యపద్మ ప్రసంగిస్తూ కొత్త వ్యవసాయ మార్కెట్ విధానం పూర్తిగా రైతాంగాన్ని దెబ్బతీసేలా ఉందన్నారు.
**కేంద్ర ప్రభుత్వం రైతు వ్యతిరేక చర్యలు : పశ్యపద్మ**
ఈ దేశ రైతాంగం మద్దతు ధరల గ్యారెంటీ చట్టం కోసం చేసి, రైతుల ఆర్థిక స్థితిగతులు మెరుగుపరచాలని నిరంతరం పోరాడుతుందన్నారు. రైతాంగ ఉద్యమానికి తలొగ్గి వెనక్కు తీసుకున్నా రైతు వ్యతిరేక 3 చట్టాలను తిరిగి దొంక తిరుగుడు పద్ధతుల్లో అమలు చేసేందుకే ఈ విధానాన్ని తీసుకొస్తున్నారని పశ్య పద్మ మండిపడ్డారు. వ్యవసాయ మార్కెట్‌లను రైతుల ముంగిట్లోకి తీసుకువచ్చి, రవాణా ఖర్చులు తగ్గించే విధంగా ధాన్య సేకరణ ఉండాలన్నారు. పంటల సేకరణ ఉండాలనే రైతాంగ ఉద్యమ ఆందోళనలను ఖాతరు చేయకుండా అస్సలు ఉన్న మార్కెట్‌లను కూడా తొలగించి, భారీ ఎత్తున సేకరించే ఆదానీ, అంబానీ చేతుల్లో ధాన్యం సేకరణ ఉంచాలనే విధానాన్ని కేంద్రం తీసుకురావడం రైతువ్యతిరేక చర్య అని విమర్శించారు.
**అసెంబ్లీలో తీర్మానం చేయాలి..** కొత్త వ్యవసాయ మార్కెట్ విధానాన్ని వ్యతిరేకిస్తూ తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీలో కూడా తీర్మానం చేయాలని పశ్య పద్మ డిమాండ్ చేశారు. ఈ విధానాన్ని రద్దు చేసేంత వరకూ పాలక పార్టీ, ఇతర రాజకీయ పార్టీలు కూడా దృష్టి సారించాలన్నారు. రైతాంగ ఉద్యమానికి బాసటగా నిలబడాలని కోరారు. భిక్షపతి మాట్లాడుతూ నూతన మార్కెట్ ఈ విధానాన్ని రద్దు చేసేంత వరకు మడమ తిప్పని పోరాటం కొనసాగిస్తామని హెచ్చరించారు. వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కలకొండ కాంతయ్య మాట్లాడుతూ ప్రజల జీవనాధారాన్ని దెబ్బ కొట్టడమే ఈ విధానం ఉద్దేశమన్నారు. రామయ్య, కొండల్, కార్మిక సంఘాల నేత శ్రీనివాస్ ఈ కార్యక్రమంలో పాల్గొని ప్రసంగించారు.
**పార్లమెంట్‌లో చర్చించాలంటూ ఎంపిలకు విజ్ఞాపనపత్రాలు**
ఫిబ్రవరి 8, 9 తేదీలలో ఎంపిలకు విజ్ఞాపన పత్రాలు అందచేస్తూ కొత్త వ్యవసాయ మార్కెట్ విధానాన్ని రద్దు చేయటానికి పార్లమెంట్‌లో చర్చించాలని కోరుతామన్నారు. మార్చి 5వ తేదీన నుండి 13వ తేదీ వరకు నిరంతర సామూహిక ధర్నాలను నిర్వహిస్తామని, గ్రామస్థాయి వరకు ఉద్యమాన్ని తీసుకువెళ్లటానికి ప్రయత్నాలను ముమ్మరం చేస్తామన్నారు. దేశవ్యాప్తంగా ఈ ఉద్యమాన్ని నిరంతరం కొనసాగించటానికి కృతనిశ్చయంతో రైతాంగం జాతీయ కౌన్సిల్‌లో నిర్ణయం తీసుకున్నారని పశ్య పద్మ తెలిపారు. ఈ కార్యక్రమంలో విస్సా కిరణ్, కన్నెగంటి రవి, ఎస్. వెంకట్ రెడ్డి, సంధ్య, అనురాధ, అరుణ, హరిత, నరేంద్ర ప్రసాద్, నరసింహులు, శంకర్, నంది రామయ్య, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## ఖాతాల్లో జమ (మొదటి పేజీ తరువాయి)

చేశారని గుర్తు చేశారు. నాటి తమ పాలనను వారసత్వంగా తీసుకొని నేడు ప్రజా ప్రభుత్వంలో రైతులకు రెండు లక్షల రుణమాఫీ చేస్తామని చెప్పి చేసి చూపించాం అని తెలిపారు. ఆగస్టు 15న 22.50 లక్షల రైతులకు 21 వేల కోట్ల రుణమాఫీ చేసి వారిని రుణవిముక్తి చేశామన్నారు. దేశంలోనే ఏ రాష్ట్రం చేయని విధంగా మొదటి ఏడాదిలోనే 55,145 ప్రభుత్వ ఉద్యోగాలు ఇచ్చి నిరుద్యోగులను ఆదుకున్న ప్రభుత్వం తమదన్నారు. ఇందిరమ్మ ఆత్మీయ భరోసా కింద భూమి లేని పేదలకు ప్రతి యేడాది 12 వేల రూపాయలను చెల్లిస్తామని, ఈ కార్యక్రమం ద్వారా 10 లక్షల నిరుపేద భూమిలేని కుటుంబాలకు లబ్ధి చేకూరుతుందని చెప్పారు. రాష్ట్రంలో కొత్తగా 40లక్షల కుటుంబాలకు రేషన్ కార్డులు ఇవ్వాలని నిర్ణయించాం.. రేషన్ కార్డు ఉన్న ప్రతి ఒక్కరికి సన్నబియ్యం ఇస్తాం అన్నారు. 'గత పదేళ్లలో ఎప్పుడైనా గ్రామాల్లో అధికారులను చూశారా? ప్రజలకు జవాబుదారితనం ఉండాలనే అధికారులను గ్రామాలకు పంపించామని, అధికారులే కాదు ప్రజల వద్దకే రోజు ముఖ్యమంత్రి స్వయంగా వచ్చారు.. ప్రజలే రాజులు, పాలకులు అన్నారు. సిఎస్ నుంచి రాష్ట్ర, జిల్లా అధికారులు చంద్రవంచకు వచ్చారని, ఇదే తమ ప్రజాపాలన అని, ప్రభుత్వంలో ముఖ్యమంత్రైనా, మంత్రైనా ప్రజల దగ్గరకే వెళ్లాలన్న మార్పు తీసుకువచ్చాం అని తెలిపారు. ప్రజలకు జవాబుదారీగా ఉంటాం.. వారి ప్రశ్నలకు సమాధానం ఇస్తాం.. ఫామ్ హౌస్‌లో ఉండి గడీలు కట్టుకొని పాలన చేస్తామంటే కుదరదన్నారు. గ్రామసభల్లో అక్కడక్కడ కావాలనే కొందరు గందరగోళం సృష్టిస్తున్నారు.. కొంతమందిని ఉసిగొల్పి చిల్లర మల్లర పంచాయతీలు పెడుతున్నారని మండిపడ్డారు. కాళేశ్వరం కూలిపోయినా ఒక కోటి యాభై ఆరు లక్షల మెట్రిక్ టన్నుల వరి ధాన్యాన్ని పండించి,సన్న వడ్ల కు క్వింటాల్ కు 500 రూపాయల బోనస్ ఇచ్చామని స్పష్టం చేశారు. పదేళ్ల అయినా పాలమూరు రంగారెడ్డి పూర్తికాలేదు.. కొడంగల్,నారాయణపేట ఎత్తిపోతల పథకం మొదలు కాలేదని, కృష్ణా జలాలను కొడంగల్ తీసుకురావడానికి ప్రయత్నిస్తుంటే కాళ్ల లో కట్టె పెడుతున్నారని అసహనం వ్యక్తం చేశారు. కొడంగల్ నియోజకవర్గంలో పరిశ్రమల ఏర్పాటు చేసి ఇక్కడ ప్రజలను ఆదుకోవాలని 1300 ఎకరాల భూసేకరణ చేస్తే అధికారులపైన దాడులు చేపించారన్నారు. 'కొండంగల్ నియోజకవర్గం నుంచి నాలుగు పథకాలు రాష్ట్రానికి అంకితం ఇస్తున్నాం... ప్రతి లబ్దిదారుడికి మార్చి 31 నాటికి పథకాలన్నీ అమలు అవుతాయి...22,500 కోట్ల తో 4 లక్షల ఇందిరమ్మ ఇల్లు కట్టిస్తాం.. వ్యవసాయ యోగ్యమైన భూములకు మార్చి 31లోపు 10 వేల కోట్లు రైతులకు ఇస్తాం.. ఇందిరమ్మ ఆత్మీయ భరోసాలో భాగంగా 10 లక్షల కుటుంబాలకు 6 వేల రూపాయలు అందిస్తాం.. వలస పోయిన కుటుంబాలు కూడా సొంతూరులో రేషన్ కార్డులు తీసుకోవాలి' అని సిఎం కోరారు.రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపేందుకు దావోస్ నుంచి లక్షా డైబ్బై ఎనిమిది వేలకోట్ల రూపాయలపెట్టుబడులను రాష్ట్రానికి తీసుకువచ్చామని ముఖ్యమంత్రి సభలో వెల్లడించారు.

## తెలంగాణ పయనం (మొదటి పేజీ తరువాయి)

తెలంగాణ తల్లి విగ్రహాన్ని ప్రజాప్రభుత్వం ఆవిష్కరించిందని, రాష్ట్ర సాధన ఉద్యమంలో పాల్గొన్న యువత, ప్రజల సంకల్పం, త్యాగాలు, పోరాటాలను ఇది ప్రతిబింబిస్తుందన్నారు. సామాన్యుల శక్తి, సాంస్కృతిక గుర్తింపు ప్రతిబింబించేలా తెలంగాణ తల్లి విగ్రహాన్ని రూపొందించామని, నిజానికి ఇలాంటి ప్రభుత్వ చొరవ తెలంగాణ స్ఫూర్తిని పెంపొందిస్తుందని, మన వారసత్వం, ఆకాంక్షలను ప్రోత్సహిస్తుందని, ఇలాంటి సాంస్కృతిక పునరుజ్జీవనం మన సంప్రదాయాలు, ప్రజల ఐక్యతను చాటుతాయని గవర్నర్ తెలిపారు. ప్రభుత్వ నిరంతర ప్రయత్నాల కారణంగా కృష్ణా వాటర్ ట్రిబ్యునల్ 2 ఇటీవల ఇచ్చిన తీర్పు ఫలితంగా కృష్ణా నది జలాల్లో తెలంగాణ తగిన వాటాను పొందడానికి ఆస్కారమేర్పడిందని, కృష్ణా జలాల్లో తెలంగాణ హక్కులను కాపాడటంలో రాష్ట్రం సాధించిన ఘన విజయమని గవర్నర్ అన్నారు. మహాలక్ష్మి పథకం ద్వారా ఇప్పటి వరకు 133.91 కోట్ల మంది మహిళలు ఆర్‌టిసి బస్సుల్లో ఉచిత ప్రయాణాలు చేసి రూ.4501.10 కోట్లను ఆదా చేశారని వివరించారు. గృహజ్యోతి పథకం కింద 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్తును అందిస్తున్నామని, తద్వారా 50 లక్షల పేద కుటుంబాలకు ప్రయోజనం చేకూరుతుందన్నారు. సుమారు 43 లక్షల కుటుంబాలకు రూ.500లకే ఎల్.పి.పి సిలిండర్ పథకాన్ని కూడా అమలు చేస్తుందన్నారు. గత ఏడాది కాలంలో 55,000 మందికి పైగా యువతీ యువకులు ప్రభుత్వ రంగంలో ఉద్యోగాలు పొందారని, ఈ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత తెలంగాణ రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమిషన్‌లో సంస్కరణలు ఇంకా కొనసాగుతున్నాయన్నారు.
**ఆర్థిక వ్యవస్థకు వ్యవసాయం వెన్నెముక :** తెలంగాణ ఆర్థిక వ్యవస్థకు వ్యవసాయం వెన్నెముకగా నిలుస్తోందని గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ అన్నారు. ప్రభుత్వ హయాంలో 2024 వర్షాకాలంలో రికార్డు స్థాయిలో 1.59 కోట్ల మెట్రిక్ టన్నుల వరి ధాన్యం పండిందని, దేశంలోనే తెలంగాణ అత్యధిక ఉత్పత్తి సాధించిన రాష్ట్రంగా నిలిచిందన్నారు. ప్రభుత్వం తమ మాటకు కట్టుబడి. 27 రోజుల్లోనే రాష్ట్రంలోని రైతులకు రూ.2 లక్షల లోపు రుణాలను మాఫీ చేసిందని, 25,35,934 మంది రైతులకు ఈ రుణ మాఫీ పథకం వర్తించిందని, ఈ పథకం కింద మొత్తం రూ.20,616.89 కోట్లను వెచ్చించిందని గవర్నర్ వివరించారు.
**ఎస్‌సి,ఎస్‌టి,బిసిలకు నాణ్యమైన విద్యా సౌకర్యాలు :** ఎస్‌సిలు, ఎస్‌టిలు, బిసిల పిల్లలకు నాణ్యమైన విద్యాసౌకర్యాలను అందించాలనేదే ప్రభుత్వ సంకల్పమని గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ అన్నారు. వెనుకబడిన తరగతులు, ఎస్‌సి, ఎస్‌టి, మైనారిటీలు సమాజంలోని ఇతర బలహీన వర్గాలకు వివిధ సామాజిక, ఆర్థిక, విద్య, ఉద్యోగ, రాజకీయ అవకాశాలను కల్పించే ప్రణాళికలో భాగంగా ప్రభుత్వం రాష్ట్ర వ్యాప్తంగా 'కుల గణన సర్వే'ను చేపట్టిందని, ఈ సర్వే వివిధ రకాల విధానాల రూపకల్పనకు దోహదపడుతుందని తెలిపారు. ఇది తెలంగాణ ప్రజల విభిన్న అవసరాలను తీర్చాలన్న ప్రభుత్వ నిబద్ధతను చాటుతుందని, ఇదొక నవశకం అని గవర్నర్ పేర్కొన్నారు.
**దావోస్‌లో రూ.1,78,950 కోట్ల పెట్టుబడుల ప్రతిపాదనలకు ఒప్పందం**
దావోస్ వరల్డ్ ఎకనామిక్ ఫోరం సదస్సు సందర్భంగా తెలంగాణ రాష్ట్రంలో రూ.1,78,950 కోట్ల పెట్టుబడుల ప్రతిపాదనలకు ప్రభుత్వంతో పలు కంపెనీలు ఒప్పందం కుదుర్చుకున్నాయని, తద్వారా 49,500 ఉద్యోగాలను సృష్టించి తెలంగాణ పారిశ్రామిక వృద్ధికి ఊతమిస్తాయని గవర్నర్ తెలిపారు. మెట్రో రైల్ నెట్ వర్క్ విస్తరణ పట్టణ రవాణా సౌకర్యాలను మెరుగుపరుస్తుందని వివరించారు. మూసీ నది పునరుజ్జీవన ప్రాజెక్టు నది, దాని పరిసరాలను పునరుజ్జీవింపజేయడానికి ఉద్దేశించిన మరో ప్రతిష్టాత్మక కార్యక్రమం అని అన్నారు. ఎలివేటెడ్ ఎక్స్‌ప్రెస్ వేలు, రీజినల్ రింగ్ రోడ్ల నిర్మాణం కనెక్టివిటీ, మొబిలిటీని పెంచుతుందని, ఆర్థిక, సామాజిక ఏకీకరణకు మద్దతు ఇస్తుందని వివరించారు.
**రాజ్యాంగం కేవలం న్యాయపత్రమే కాదు..జీవన వాహకం**
రాజ్యాంగం కేవలం న్యాయపత్రమే కాదని, అది జీవన వాహకమని, ఎల్లప్పుడూ యుగ యుగాలకు స్ఫూర్తి వంటిదని గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ ఉద్ఘాటించారు. అంబేద్కర్ వ్యాఖ్యలను స్ఫూర్తిగా తీసుకుని తెలంగాణను, దేశాన్ని ప్రగతి వైపు, సమ్మిళిత అభివృద్ధి వైపు నడిపించుకుందామన్నారు. రాజ్యాంగం కల్పించిన ప్రజాస్వామ్యం, స్వేచ్ఛ, సంక్షేమం, సమానత్వ విలువలకు అందరూ పునరంకితమవ్వాలని పిలుపునిచ్చారు. సత్యం, అహింస వంటి తత్వంతో భారతదేశ స్వాతంత్ర్యానికి నైతిక పునాదిని వేసిన మహాత్మాగాంధీ ఆదర్శాలు మన ప్రస్థానానికి మరింత స్ఫూర్తినిస్తాయన్నారు.




## జర్మనీ మితవాద 'ఎఎఫ్‌డి'కి మస్క్ మద్దతు

**బెర్లిన్ :** జర్మనీలో పచ్చిమితవాద పార్టీ ఎఎఫ్‌డి (ఆల్టర్నేటివ్ ఫర్ జర్మనీ)కి అమెరికా సంపన్నుడు, డోనాల్డ్ ట్రంప్ అనుచరుడు ఎలాన్ మస్క్ మద్దతు తెలియజేశారు. ఒకవైపు మితవాద ఎఎఫ్‌డి పార్టీకి వ్యతిరేకంగా జర్మనీవ్యాప్తంగా అనేక ప్రాంతాలలో వేలాదిమంది నిరసన ప్రదర్శనలు చేస్తున్న తరుణంలో ఎఎఫ్‌డి పార్టీకి చెందిన సమావేశంలో దృశ్యమాధ్యమ పద్ధతిలో ఎలాన్‌మస్క్ ఆకస్మికంగా తెరపై ప్రత్యక్షమై ఆ పార్టీకి ఎన్నికల్లో తన మద్దతు తెలియజేశారు. ఫిబ్రవరి 23వ తేదీన జర్మనీలో ఛాన్సలర్ పదవికి, బుందేస్టాగ్‌కు, రాష్ట్రాల అసెంబ్లీలకు ఎన్నికలు జరగనున్నాయి. ఈ నేపథ్యంలో మస్క్ ఎఎఫ్‌డి చాన్సలర్ అభ్యర్థి అలైస్ వైడెల్‌తో మాట్లాడుతూ రాబోయేకాలంలో జర్మనీకి ఎఎఫ్‌డి పార్టీయే ఒక పెద్ద ఆశాకిరణమని అన్నారు. అనేక నెలలుగా అస్థిరంగా కొనసాగిన ఓలాఫ్ షుల్జ్ ప్రభుత్వం కుప్పకూలిపోవడంతో జర్మనీలో ఎన్నికలు అనివార్యమయ్యాయి. వలస సమస్యలు కూడా ఈ ఎన్నికల అనంతరం పరిష్కారం కావాల్సి ఉందని మస్క్ అన్నారు. బెర్లిన్‌లో శనివారంనాడు వేలాదిమంది ఎఎఫ్‌డి పార్టీకి వ్యతిరేకంగా భారీ ప్రదర్శన చేశారు.

## దేశ పరిస్థితి దిగజారుతోంది (మొదటి పేజీ తరువాయి)

రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బొమ్మగాని ప్రభాకర్, ఎస్.బాల్‌రాజ్, కౌన్సిల్ సభ్యులు ఆర్.అంజయ్య నాయక్, కె.కాంతయ్య, ఎం.అనిల్‌కుమార్, విజయలక్ష్మి పండిత్, ఎం.ప్రవీణ్‌కుమార్, పి.ప్రేంపావని, పడాల నళిని, ప్రజానాట్య మండలి రాష్ట్ర అధ్యక్షులు, కె.శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి పల్లె నరసింహా, నాయకులు ఉప్పలయ్య పాల్గొన్నారు. ఈ సందర్భంగా కూనంనేని సాంబశివరావు ప్రసంగిస్తూ భారతదేశం ఆర్థిక అభివృద్ధిలో ప్రపంచంలోనే 5వ స్థానంలో ఉందని పాలకులు గొప్పలు చెప్పుతున్నారని, ఇది ఈ దేశంలోని 90 శాతం ప్రజల కష్టంతో కూడిన ఫలితమన్నారు. ప్రజలు కష్టపడి తమ చెమట చుక్కలను సంపదగా సృష్టించి పన్నుల రూపంలో చెల్లిస్తే, చీమలు పెట్టిన పుట్టలో పాములు చేరినట్లు, బిజెపి పాలకులు ఈ సంపదను బడా కార్పొరేట్ శక్తులకు దోచి పెడుతున్నారని సాంబశివరావు ఆగ్రహం వ్యక్తం చేశారు. పాలకుల ప్రజావ్యతిరేక విధానాలను నిరసిస్తూ రోడ్లపైకి వచ్చి ప్రశ్నించిన వారిని జైళ్లలో నిర్బంధిస్తుండగా, సమసమాజం కోసం అడవుల్లో ఉండి ఉద్యమిస్తున్న మావోయిస్టులను అత్యంత కిరాతకంగా వేటాడి, వెంటాడి కాల్చి చంపేస్తున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. అడవుల్లో ఉండి ప్రజా సమస్యలపై ఉద్యమిస్తున్న మవోయిస్టులు ఈ దేశ ప్రజలు కాదా, ప్రభుత్వ విధానాలను గట్టిగా వ్యతిరేకించినంత మాత్రాన వారిని కాల్చి చంపుతారా, పాలకులకు ఈ అధికారం ఎవరిచ్చారని ఆయన నిలదీశారు. అదాని, అంబనీలు ఇచ్చే డబ్బులను వెదజల్లుతూ జైళ్లలో ఉండాల్సిన రౌడీలు, గుండాలు అధికార గద్దెనెక్కితూ ప్రజలకు కోసం పనిచేసే సామాజిక శక్తులను చట్ట సభల్లోకి రాకుండా అడ్డుకుంటున్నారని ఆయన విమర్శించారు. ఒక విధంగా చెప్పాలంటే రౌడీల నాయకుడైన అమిత్‌షా దేశ హోంమంత్రిగా, ఫ్యాక్షన్ నాయకుడుగా ఉండాల్సిన నరేంద్ర మోదీ దేశ ప్రధానిగా ఉండడం దేశ ప్రజల దురదృష్టకరమన్నారు. ఇలాంటి పరిస్థితులు నెలకొన్న తరుణంలో సిపిఐ 100 వసంతాల ఉత్సవాలను స్ఫూర్తిగా తీసుకుని పార్టీని మరింత బలోపేతం చేసేందుకు సన్నద్ధం కావాలని సాంబశివరావు పిలుపునిచ్చారు. చాడ వెంకటరెడ్డి మాట్లాడుతూ రాజ్యాంగం అమల్లోకి వచ్చి 76వ ఏట అడుగు పెడుతున్న తరుణంలో కూడా రాజ్యాంగంలో పొందుపర్చిన ఏ హక్కులు అమలు కావడంలేదన్నారు. అంతరాలు లేని సమసమాజాన్ని నిర్మించుకోవాలని లక్ష్యంగా చేసుకుని రాజ్యాంగం రూపొందించుకున్నామని, ఇందులో భాగంగా ప్రతి ఒక్కరికి కూడు, గూడు, గుడ్డ, విద్య, వైద్యం, ఉపాధి కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వాలపై ఉందని, వీటిని అమలు చేయాలని ప్రశ్నించే గొంతులను పాలకులు నిర్ధాక్షిణ్యంగా నొక్కి వేస్తున్నారన్నారు. మార్క్సిజం సిద్ధాంతం పునాదులపై వామపక్ష శక్తులు అంతరాలు లేని సమసమాజం లక్ష్యంగా పనిచేస్తున్నాయని, పాలకులు ఈ శక్తులను భౌతికంగా నిర్మూలించగలరేమో గానీ, వామపక్ష భావజాలాన్ని ఎవరూ అంతమొందించలేరని, ప్రపంచం ఉన్నంత కాలం కమ్యూనిజం ఉంటుందని స్పష్టం చేశారు. కేంద్రంలోని పాలకులు ఒకే దేశం, ఒకే ఎన్నిక అంటూ రాజ్యాంగాన్ని నిర్వీర్యం చేసేందుకు కుట్రలు పన్నుతున్నారన్నారు. మరీ ఒకే దేశం, ఒకే పన్ను విధానాన్ని ఎందుకు అమలు చేయడంలేదని ప్రశ్నించారు. దేశ స్వాతంత్రోద్యమం మొదలు ఇప్పటివరకు అనేక ఉద్యమాలు, త్యాగాలు చేసింది కమ్యూనిస్టులేనని, వారి త్యాగాలు వృథా కాకుండా ఉండాలంటే వామపక్ష శక్తులన్నీ ఏకతాటిపైకి వచ్చి 'బిజెపికో అటావో, దేశ్‌కో బచ్చవో' నినాదంతో ప్రజాస్వామ్యాన్ని పరిరక్షింకుందామని చాడ వెంకట్‌రెడ్డి పిలుపునిచ్చారు. పశ్యపద్మ మాట్లాడుతూ భారత స్వాతంత్రోద్యమంలో కమ్యూనిస్టు పార్టీ కీలకపాత్ర పోషించిందని, రాజ్యాంగ నిర్మాణ కమిటీలో సభ్యులుగా ఉన్న కమ్యూనిస్టు ప్రముఖ నాయకులు సోమనాథ్ లహరీ కమ్యూనిస్టుల ఆలోచనలను రాజ్యాంగంలో పొందపర్చేలా చేయడం గర్వకారణమన్నారు. అనాడే అంబేద్కర్ హిందుత్వంపై పోరాటాన్ని ఎక్కుపెట్టడమే కాకుండా అట్టడుగు ప్రజలు, మహిళల హక్కులను పొందపర్చడంలో ఎక్కడా రాజీ పడలేదని, అవసరమైతే రాజీనామా చేసేందుకు సైతం ఆయన సిద్ధపడ్డారని పశ్య పద్మ గుర్తు చేశారు. అంతేకాకుండా అనాడు పంచవర్ష ప్రణాళికను ప్రతిపాదించింది ప్రముఖ సిపిఐ నేత ఎంఎన్ రాయ్ అని పేర్కొన్నారు. నాటి కమ్యూనిస్టు నాయకుల అశయాలను స్ఫూర్తిగా తీసుకుని ప్రజా సమస్యల పరిష్కారానికి పునరంకితం కావాలని కోరారు.

# కార్మికుల హక్కులను కాలరాస్తున్న మోదీ సర్కార్

ఎఐటియుసి తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్.బాలరాజ్
ఎఐటియుసి రాష్ట్ర కార్యాలయంలో ఘనంగా 76 వ గణతంత్ర దినోత్సవం




**ప్రజాపక్షం / హైదరాబాద్:** బాబా సాహెబ్ అంబేడ్కర్ రాజ్యాంగం ద్వారా అందించిన కార్మికుల హక్కులను ప్రధాని మోదీ సర్కార్ కాలరాస్తోందని ఎఐటియుసి తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్.బాలరాజ్ విమర్శించారు. భారత 76వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా హైదరాబాద్ హిమాయత్‌నగర్‌లోని ఎఐటియుసి రాష్ట్ర కార్యాలయం వద్ద ఆదివారం ఎస్.బాలరాజ్ త్రివర్ణ పతాకాన్ని ఎగురవేశారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ ప్రపంచంలోని అతిపెద్ద ప్రజాస్వామ్య దేశాలలో ఒకటిగా ఉన్న భారతదేశ రాజ్యాం గం పౌరులకు, గణనీయంగా ఉన్న కార్మికుల సంక్షేమం, భద్రత కోసం అనేక హక్కులు, రక్షణలు కల్పించిందన్నారు. మానవీయ పని పరిస్థితులు, సామాజిక భద్రత, కనీస వేతనాలు తదితర ప్రయోజనాల అమలుకు కార్మిక చట్టాల కోసం ఎఐటియుసి వంటి కార్మిక సంఘాల అవిశ్రాంత ఉద్యమాల ఫలితంగా గత ప్రభుత్వాలు రూపొందించిన 44 కార్మిక చట్టాలను, కార్మికుల హక్కులను నేటి నిరంకుశ మోదీ ప్రభుత్వం రద్దు చేసి 4 లేబర్ కోడ్‌లను తీసుకవచ్చి కార్మిక వర్గంపై క్రూరమైన దోపిడీ, అణచివేతకు పాల్పడుతుందని అయ న ఆగ్రహం వ్యక్తం చేశారు. కేంద్ర ప్రభుత్వ కార్మిక వ్యతిరేక విధానాలు, రద్దు చేసిన 44 కార్మిక చట్టాలు తిరిగి పొందడం కార్మికవర్గం ఉద్యమం ముందున్న తీవ్రమైన సవాళ్లు అని, వీటిని ఎదుర్కోవడానికి బలమైన ప్రతిఘటన ఉద్యమాలను నిర్మించాలని బాలరాజ్ పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఎఐటియుసి తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు పి.ప్రేమ్ పావని, కార్యదర్శులు నందూరి కర్ణకుమారి, ఎం.ప్రవీణ్ కుమార్ గౌడ్, నేతలు బొడ్డుపల్లి కిషన్, చెట్టుకింది శ్రీనివాస్ పాల్గొన్నారు.

# రాజ్యాంగాన్ని కాపాడుకోవాలి

సిపిఐ మాజీ ప్రధాన కార్యదర్శి సురవరం సుధాకర్‌రెడ్డి పిలుపు



**ప్రజాపక్షం/శేరిలింగంపల్లి:** భారత 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని కొండాపూర్‌లోని చంద్ర రాజేశ్వర్‌రావు ఫౌండేషన్‌లో గణతంత్ర వేడుకలను ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సిఆర్ ఫౌండేషన్ సలహాదారు, మాజీ పార్లమెంటు సభ్యులు సురవరం సుధాకర్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే, సిఆర్ ఫౌండేషన్ ప్రధాన కార్యదర్శి పల్లా వెంకట్ రెడ్డి విచ్చేసి జెండా ఆవిష్కరణ చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ భారత రాజ్యంగ ఫెడరల్ వ్యవస్థను డాక్టర్ బిఆర్ అంబేద్కర్ లాంటి మహోన్నత వ్యక్తులు రూపోందించిన రాజ్యాంగాన్ని కాపాడుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని తెలిపారు. దేశంలో నిరుద్యోగం, దారిద్ర్యం పెరిగిపోతున్నాయని, మతం పేరుతో ప్రజల మధ్య ఘర్షణలు సృష్టించి రాజకీయాలు చెలగాటమాడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. డాక్టర్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగాన్ని అమలు చేయకుండా తూట్లు పొడుస్తున్నారని రాజ్యంగాన్ని, రాజ్యాంగ విలువులను కాపాడుకోవడానికి మనమందరం పునరంకితం కావాలని పిలుపునిచ్చారు. సనాతన వర్సెస్ ఆధునికత ఇది మతానికి సంబంధించిన అంశం కాదని సమాజంలో మార్పులు రావాలని, కుల వివక్షత, వర్ణ వివక్షత లేని సమా జం కావాలని పిలుపునిచ్చారు. 76వ గణతంత్ర దినోత్సవాలను పురస్కరించుకొని సిఆర్ ఫౌండేషన్‌లో సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఫౌండేషన్ ఆవరణలో సిఆర్ కళాక్షేత్రం స్థాపనకు, వృద్ధాశ్రమంలో వసతుల అభివృద్ధికి కృషి చేసిన మల్లంపాటి వెంకటేశ్వర్‌రావును సుడోకో పుస్తకాన్ని రచించి వేదిక్ మాథ్స్ తదితర అంశాలపై యూట్యూబ్‌లో విద్యాభివృద్ధికి కృషి చేసి వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డ్స్ సాధించిన డాక్టర్ ఏవి రావులను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో సిఆర్ ఫౌండేషన్ ప్రధానకార్యదర్శి పల్లా వెంకట్ రెడ్డితో పాటు కార్యదర్శి వెంకటేశ్వర్‌రావు, మహిళ సంక్షేమ కేంద్రం డైరెక్టర్ జ్యోతి భట్ల కల్పన, ఎఐటియూసి మాజీ జాతీయ కార్యదర్శి బివి విజయలక్ష్మి , కోశాధికారి చెన్నకేశ్వర్‌రావు, హోమ్ సలహా కమిటీ సభ్యులు పల్లా విజయ, మమత, లలిత, రాజేందర్ రావు, గోపిచంద్, తమ్మారెడ్డి తన్యా, హోమ్ మేనేజర్ శ్రీనివాస్ ఆశ్రమవాసులు, సంక్షేమ కేంద్ర విద్యార్థినులు తదితరులు పాల్గొన్నారు.

# సంక్షేమ రాజ్యానికి చిరునామాగా తెలంగాణ

వ్యవసాయ, మార్కెటింగ్, సహకార శాఖ మంత్రి తుమ్మల



**ప్రజాపక్షం/సూర్యాపేట ప్రతినిధి :** సంక్షేమ రాజ్యానికి చిరునామాగా తెలంగాణ రాష్ట్రం నిలిచిందని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార శాఖ మంత్రి, జిల్లా ఇన్‌చార్జీ మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు అన్నారు. ఆదివారం జిల్లాలోని సూర్యాపేట మండలం కెటి అన్నారం గ్రామంలో ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీష్ రెడ్డి అధ్యక్షతన నిర్వహించిన రైతు భరోసా, ఇందిరమ్మ ఇండ్లు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, కొత్త రేషన్ కార్డుల ప్రారంభోత్సవ కార్యక్రమానికి రాష్ట్ర టూరిజం కార్పొరేషన్ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డితో కలిసి ముఖ్యఅతిథిగా ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు మాట్లాడుతూ రాష్ట్ర ప్రజలందరికి 76వ గణతంత్ర దినోత్సవ సందర్భంగా ప్రజలకు ఇచ్చిన హామీ మేరకు రైతు భరోసా, ఇందిరమ్మ ఇండ్లు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, నూతన రేషన్ కార్డుల పథకాలను ప్రారంభించడం చాలా సంతోషంగా ఉందన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందజేస్తామన్నారు. ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీష్ రెడ్డి మాట్లాడుతూ ప్రజలకు ఇచ్చిన హామీలన్ని రాష్ట్ర ప్రభుత్వం నేరవేర్చాలన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికి పథకాలు అందేలా చూడాలన్నారు. కాళేశ్వరం నీరును తమ ప్రభుత్వ హయాంలో తుంగతుర్తి, సూర్యాపేట, కోదాడ నియోజకవర్గాల్లో అందించామని నేడు రైతులకు సాగునీరు అందడం లేదన్నారు. నీటి విడుదలపై షెడ్యూల్ ప్రకటించి రైతుల పంటలను కాపాడాలని కోరారు. రాష్ట్ర టూరిజం కార్పొరేషన్ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి మాట్లాడుతూ ప్రజలందరి ఆశీర్వాదంతో 13నెలల క్రితం అధికారంలో వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం సిఎం రేవంత్ రెడ్డి ఆధ్వర్యం లో నేడు నాలుగు పథకాలను ప్రారంభించడం శుభపరిణామం అన్నారు. జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ మాట్లాడుతూ అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందుతాయన్నారు. సంక్షేమ పథకాల జాబితాలో పేర్లు లేకపోతే ప్రజలు ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్‌డిఓ వేణుమాదవరావు, డిఆర్‌డిఓ వివి అప్పారావు, జిల్లా వ్యవసాయ అధికారి శ్రీధర్ రెడ్డి, జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారి రాజశేఖర్, డిపిఓ నారాయణరెడ్డి, తహసీల్దార్ శ్యాంసుందర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు రాంరెడ్డి సర్వోత్తంరెడ్డి, కొప్పుల వేణారెడ్డి, పెద్దిరెడ్డి రాజా, చకిలం రాజేశ్వర్ రావు, కక్కిరేణి శ్రీనివాస్ పాల్గొన్నారు.

# ఇచ్చిన ప్రతి హామీని అమలు చేస్తాం

నూతన పథకాల ప్రారంభోత్సవంలో మంత్రి కోమటి రెడ్డి



**ప్రజాపక్షం/ఖమ్మం/ముదిగొండ :** ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీని క్రమ పద్ధతిలో అమలు చేస్తామని రాష్ట్ర రోడ్డు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి, ఉమ్మడి ఖమ్మం జిల్లా ఇంచార్జి మంత్రి వర్యులు కోమటి రెడ్డి వెంకటరెడ్డి తెలిపారు. ఆదివారం మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి ముదిగొండ మండలం ఖానాపూర్ గ్రామంలో నిర్వహించిన నూతన పథకాల ప్రారంభోత్సవ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ డా.పి.శ్రీజ, సహయ కలెక్టర్ మృణాల్ శ్రేష్టలతో కలిసి పాల్గొన్నారు. గ్రామంలోని వివిధ పథకాల లబ్ధిదారులతో మంత్రి కోమటిరెడ్డి మాట్లాడి వారికి వచ్చే లబ్ధి వివరాలను వివరించారు. ఈ సందర్భంగా మంత్రి కోమటిరెడ్డి మాట్లాడుతూ ప్రజలకు ఇచ్చిన ప్రతి మాటను నెరవేర్చే దిశగా ప్రజా ప్రభుత్వం కార్యాచరణ ప్రారంభించిందన్నారు. గతంలో పేదలకు పని కల్పించేందుకు చట్టబద్ధతను కల్పిస్తూ ఉపాధి హామీ పథకాన్ని తమ ప్రభుత్వం ప్రవేశపెట్టిందన్నారు. ఖానాపూర్ వంటి చిన్న గ్రామంలో 107 ఇందిరమ్మ ఇండ్లు, 32 నూతన రేషన్ కార్డులు, 144 మందికి రైతు భరోసా, 35 మందికి ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకం అమలు చేస్తున్నామన్నారు. అదనపు కలెక్టర్ శ్రీజ మాట్లాడుతూ వ్యవసాయ సాగుయోగ్యమైన భూమిని గుర్తించి గ్రామంలో గ్రామసభ ద్వారా ఆమోదించుకుని 144 మందికి రైతుభరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా క్రింద 35 మందికి, నూతన రేషన్ కార్డులు 32 మందికి, ఇందిరమ్మ ఇండ్లు 107 మందిని అర్హులుగా ప్రాథమికంగా ఎంపిక చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వర రావు, డిపివో ఆశాలత, మండల ప్రత్యేకాధికారి, గిరిజన సంక్షేమ శాఖ ఉప సంచాలకులు విజయ లక్ష్మి , తహసీల్దార్ సునీత ఎలిజబెత్, ఎంపిడివో శ్రీధర్ స్వామి, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఇచ్చిన మాట నిలబెట్టుకుంటాం



ప్రతి పేదవాడికి ఇందిరమ్మ ఇళ్లు : ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క

**ప్రజాపక్షం/కొణిజర్ల :** ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన ప్రతి మాటను నిలబెట్టుకుంటామని ఇందిరమ్మ రాజ్యంలో ప్రతిపేదవాడికి న్యాయం జరుగుతుందని కాంగ్రెస్ పార్టీ మాటల పార్టీ కాదు చేతల పార్టీ అని ఉపముఖ్యమంత్రి, ఆర్థిక, ఇంధనశాఖల మంత్రి భట్టి విక్రమార్క అన్నారు. మండల పరిధిలోని చిన్నగోపతిలో ప్రజాపాలనలోని నాలుగు పథకాల ప్రారంభోత్సవం ఆదివారం జరిగింది. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన బహిరంగసభలో ఆయన మాట్లాడుతు ఎన్నికల్లో ఆరుగ్యారంటీలను తప్పకుండా అమలు చేస్తామని ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చి పేదవాళ్ల కన్న కలలను సాకారం చేస్తామని ఆయన అన్నారు. రాష్ట్రంలో సంపదను సృష్టించి నిరుపేదలకు పంచడమే లక్ష్యంగా తమ ప్రభుత్వం పని చేస్తోందని అన్నారు. స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత రాజ్యాంగాన్ని తయారుచేసుకొని నేడు అమలు చేస్తున్న పవిత్రమైన రోజు అని ప్రపంచంలో అతిపెద్ద ప్రజాస్వామ్య దేశంగా ఉంటు ప్రపంచంతో పోటీ పడేలా ఎదిగేందుకు మనరాజ్యాంగం బలమైన పునాదుల మీద వేసిందని అన్నారు. ఈరోజు నాలుగు పథకాలు ప్రారంభించడం చాలా సంతోషంగా ఉందని అన్నారు. ఈ నాలుగు పథకాల కోసం సంవత్సరానికి 45 వేల కోట్లు అందించడం జరుగుతుందని అన్నారు. గత పాలకులు రైతుకూలీలు, పేదలకు ఇండ్లు గురించి ఆలోచన చేయలేదని గడిచిన పది సంవత్సరాల పాలనలో ఒక్క రేషన్‌కార్డు కూడా పేదవాడికి ఇవ్వలేదని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ముజమ్మిల్‌ఖాన్, వైరా నియోజకవర్గ శాసనసభ్యులు మాళోత్ రాందాస్‌నాయక్, పోట్ల నాగేశ్వరరావు, వైరా మున్సిపల్ చైర్మన్ సూతకాని జైపాల్, బొర్రా రాజశేఖర్, దొబ్బల సౌజన్య, వడ్డే నారాయణరావు, ఖమ్మం సిపి సునీల్‌దత్, ఖమ్మం ఆర్డీఓ నరసింహారావు, డిఎల్‌పిఓ రాంబాబు, పలువురు ప్రజాప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు.



ఇందిరమ్మ రాజ్యం ... ఇంటింటా సౌభాగ్యం

# లక్ష్యంగా నూతన పథకాలు

వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహా

**ప్రజాపక్షం/ సంగారెడ్డి ప్రతినిధి :** ఇందిరమ్మ రాజ్యం.. ఇంటింటా సౌభాగ్యం అన్న నినాదంతో రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్రంలో సంక్షేమ అభివృద్ధి పథకాలను అమలు చేస్తున్నదని రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహా అన్నారు. పుల్కల్ మండలం ఈసోజిపేట, అందోల్ మండలం నేరడిగుంట గ్రామాలలో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఆదివారం నుండి ప్రారంభించిన ఇందిరమ్మ, ఇండ్లు, రైతు భరోసా, రేషన్ కార్డుల పంపిణీ, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా కార్యక్రమాలను జిలాల్లో లాంఛనంగా మంత్రి దామోదర్ రాజనర్సింహా, జిల్లా కలెక్టర్ వల్లూరి క్రాంతితో కలిసి ప్రారంభించారు. అనంతరం ఆయా గ్రామాల్లోని లబ్ధిదారులకు ఆయా పథకాల మంజూరు పత్రాలను మంత్రి జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా అందజేసారు. ఇసోజిపేట గ్రామంలో 123 మంది ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేసనట్లు మంత్రి తెలిపారు. త్వరలో 168 కోట్లతో సింగూరు ప్రాజెక్టు నుండి అందోల్ నియోజకవర్గంలోని పంట పొలాలకు నీరు అందించే పంట కాలువలకు సిమెంట్ లైనింగ్ పనులు ప్రారంభించనున్నట్లు మంత్రి తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన నాలుగు సంక్షేమ పథకాలు అర్హులకు అందేలా చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ చంద్రశేఖర్ ,డిఆర్‌డిఓ జ్యోతి ఆందోల్ ఆర్డీఓ పాండు, జిల్లా పంచాయతీ అధికారి సాయిబాబా ,హౌసింగ్ ప్రాజెక్టు డైరెక్టర్ చలపతిరావు ప్రజాప్రతినిధులు వివిధ శాఖల అధికారులు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి, సంక్షేమానికి పెద్దపీట



పథకాల ప్రారంభోత్సవంలో మంత్రి తుమ్మల నాగేశ్వరరావు

**ప్రజాపక్షం/ఖమ్మం అర్బన్ :** ప్రజల ఆకాంక్షకు అనుగుణంగా ఏర్పడిన ఇందిరమ్మ రాజ్యం కాంగ్రెస్ ప్రభుత్వంలో అభివృద్ధి, సంక్షేమానికి పెద్దపీట వేస్తూ పాలన సాగిస్తున్నామని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు. ఆదివారం ఖమ్మం నియోజకవర్గ పరిధిలోని రఘునాథపాలెం మండలంలోని మల్లేపల్లి గ్రామంలో నాలుగు పథకాలు రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇండ్లు, నూతన రేషన్‌కార్డుల పంపిణీ కార్యక్రమాన్ని కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్‌తో కలిసి మంత్రి తుమ్మల నాగేశ్వరరావు లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా జరిగిన సభలో మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ అభివృద్ధి, సంక్షేమానికి పెద్దపీట వేస్తూ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సారథ్యంలో పాలన సాగిస్తున్నామని మంత్రి తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన నాటికి ఖజానా ఖాళీ అయిన ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. రఘునాథపాలెం మండలాన్ని ఆదర్శంగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తున్నామన్నారు. రఘునాథపాలెం మండలానికి సాగునీటిని అందించేందుకు రూ.66 కోట్లతో మంచుకొండ ఎత్తిపోతల పథకానికి శంకుస్థాపన చేశామని ఉగాది నాటికి పూర్తి చేసి సాగునీటిని అందిస్తామని తెలిపారు. కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ ప్రభుత్వం విద్య, వైద్యం, వ్యవసాయానికి పెద్ద పీట వేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పోలీస్ కమిషనర్ సునీల్ దత్, అదనపు కలెక్టర్ డా.పి.శ్రీజ, జెడ్పిసిఈవో దీక్షా రైనా, డిప్యూటీ సిఈవో నాగపద్మజ, మాజీ ఎంఎల్‌సి బాలసాని లక్ష్మి నారాయణ, ఏఎంసి చైర్మన్ యరగర్ల హన్మంతరావు, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ మానుకొండ రాధాకిషోర్, ఆర్డీవో జి. నర్సింహారావు, డిఆర్‌డివో సన్యాసయ్య, జేడిఏ పుల్లయ్య, సొసైటీ చైర్మన్ తాతా రఘురాం, ఇందిరమ్మ కమిటీ అధ్యక్షులు బండి వెంకన్న, తహసీల్దార్ లూథర్ విల్సన్, ఎంపిడివో అశోక్‌కుమార్, వివిధ శాఖల అధికారులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# పేదలకు అండగా కాంగ్రెస్ ప్రభుత్వం

రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార శాఖ, జిల్లా ఇన్చార్జ్ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి




**ప్రజాపక్షం/ధర్మసాగర్ :** రాష్ట్రంలోని నిరుపేదలకు కాంగ్రెస్ ప్రభుత్వం అండగా నిలుస్తుందని రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార శాఖ, జిల్లా ఇన్చార్జ్ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య అన్నారు. ధర్మసాగర్ మండలం, క్యాతంపల్లి గ్రామంలో రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, కొత్త రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు పథకాల ప్రారంభోత్సవ కార్యక్రమానికి మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, మాజీ ఉప ముఖ్యమంత్రి స్టేషన్ ఘనపూర్ శాసనసభ్యులు కడియం శ్రీహరి, ఎంపి కడియం కావ్యతో కలిసి ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రాష్ట్రంలో అర్హులందరికీ ప్రభుత్వ పథకాలు అందించడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని అన్నారు. వరంగల్ ప్రజల ఎన్నో ఏండ్ల కళను గౌరవ ముఖ్యమంత్రి రెడ్డి నెరవేర్చారని అన్నారు. హైదరాబాద్ తర్వాత రెండో రాజధానిగా పేరున్న వరంగల్‌ను అన్ని రంగాల్లో అభివృద్ధి చేసేందుకు కాంగ్రెస్ పార్టీ కట్టుబడి ఉందని స్పష్టం చేశారు. వరంగల్ జిల్లా అభివృద్ధికి 6 వేల కోట్లు కేటాయించారని అన్నారు. వరంగల్ సిటీ మాస్టర్ ప్లాన్, భూగర్భ డ్రైనేజీ, మామునూరు ఎయిర్‌పోర్టు, కాజీపేట జంక్షన్, రైల్వే కోచ్ ఫ్యాక్టరీ, కాకతీయ మెగా టెక్స్‌టైల్ పార్కు పనులు వెగంగా జరుగుతున్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆయిల్ ఫెడ్ కార్పొరేషన్ చైర్మన్ జంగా రాఘవ రెడ్డి, స్పెషల్ చీఫ్ సెక్రటరీ ఫైనాన్స్ రామకృష్ణారావు, జిల్లా కలెక్టర్ ప్రావీణ్య, అడిషనల్ కలెక్టర్ వెంకట్ రెడ్డి, పిఎసిఎస్ చైర్మన్ రాజేశ్వర్ రెడ్డి, హనుమకొండ ఆర్డీఓ రాథోడ్ రమేష్, హౌసింగ్ సీఈ చైతన్య కుమార్, ఇతర అధికారులు, ప్రజాప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు.

**ప్రతిపక్షాల కల్లబొల్లి మాటలు నమ్మి మోసపోవద్దు**
**మంత్రులు పొంగులేటి, కొండా సురేఖ**

**ప్రజాపక్షం/హసన్‌పర్తి:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం, ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న 4 పథకాలు ఇందిరమ్మ ఇళ్లు, రేషన్ కార్డులు, రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాలను హసన్‌పర్తి మండలం పెంబర్తి గ్రామంలో మంత్రులు శ్రీనివాస్‌రెడ్డి, సురేఖ, ఎంపీ డాక్టర్ కావ్య, ఎమ్మెల్యేలు ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రులు శ్రీనివాస్‌రెడ్డి, సురేఖలు మాట్లాడుతూ.. రైతు భరోసా పథకం ప్రారంభించామన్నారు. ఇందిరమ్మ ఆత్మీయ భరోసా ద్వారా గ్రామంలోని అర్హులందరికీ భూమిలేని వ్యవసాయ కూలీ కుటుంబాలకు మొదటి విడతగా రూ. 6000 చొప్పున ఆత్మీయ భరోసా అందిస్తున్నామన్నారు. ప్రజలు ప్రతిపక్షాల మాటలు నమ్మవద్దన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీ కడియం కావ్య, ఎమ్మెల్యేలు కేఆర్ నాగరాజు, నాయిని రాజేందర్‌రెడ్డి, కుడా చైర్మన్ వెంకట్రాంరెడ్డి, హన్మకొండ, వరంగల్ జిల్లా కలెక్టర్లు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# అర్హులకు పథకాలు ఇవ్వడమే లక్ష్యం



**ప్రజాపక్షం/వలిగొండ :** ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన రైతు భరోసా, ఇందిరమ్మ ఇళ్లు, ఆహార భద్రత (రేషన్) కార్డులు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాలను అర్హులందరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందివ్వడం జరుగుతుందని రాష్ట్ర నీటిపారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ కుమార్ రెడ్డి అన్నారు. ఆదివారం వలిగొండ మండలంలోని నాతాళ్ల గూడెం గ్రామంలో ఏర్పాటు చేసిన ఆయా పథకాల పంపిణీ కార్యక్రమానికి పార్లమెంటు సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి, భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి, జిల్లా కలెక్టర్ హనుమంతరావు తో కలసి జ్యోతి ప్రజ్వలన చేసి నాలుగు పథకాలను లాంఛనంగా ప్రారంభించారు. ఆయా పథకాల కింద అర్హులైన లబ్ధిదారులకు మంజూరీ పత్రాలు అందజేశారు. అంతకుముందు ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి సందేశంతో కూడిన వీడియో క్లిప్‌ను ప్రదర్శించారు. ముఖ్యమంత్రి సందేశాన్ని గ్రామ ప్రజలు వీక్షించారు. మంత్రి మాట్లాడుతూ సంక్షేమ పథకాల అమలు తీరును, ప్రభుత్వ మార్గదర్శకాలకు అనుగుణంగా లబ్ధిదారులను ఎంపిక చేయడం జరిగిందని తెలిపారు. రైతు భరోసా కింద వ్యవసాయ యోగ్యమైన భూములకి ఎకరానికి 12,000 చొప్పున అర్హులైన వారికి అందివ్వడం జరుగుతుందని తెలిపారు. కొత్త రేషన్ కార్డులు అర్హత కలిగిన ప్రతి కుటుంబానికి రేషన్ కార్డు ఇవ్వడం జరుగుతుందని, అదనంగా కుటుంబ సభ్యులను పేర్లు యాడ్ చేసుకునే అవకాశం ఉందన్నారు. రేషన్ కార్డుల జారీ ప్రక్రియ నిరంతరంగా కొనసాగుతుందన్నారు. పార్లమెంట్ సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ వ్యవసాయానికి యోగ్యమైన భూములకే రైతు భరోసా ఇవ్వాలని, భూమిలేని ప్రతి పేదవారికి ఇందిరమ్మ ఆత్మీయ భరోసా ఇవ్వాలనేది ప్రభుత్వ లక్ష్యం అని అన్నారు. భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ ఏ కార్యక్రమం చేపట్టిన నాతాళ్ళగూడెం నుండే నాలుగు పథకాలను లాంఛనంగా అర్హులకు పత్రాలు ఇవ్వడం చాలా సంతోషమన్నారు. రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు వంటి పథకాలు అర్హులైన అందరికీ ఇవ్వడం జరుగుతుందని అన్నారు. రేషన్ కార్డుపై సన్న బియ్యం ఇవ్వాలనే ఉద్దేశం ప్రభుత్వానికి ఉందన్నారు. జిల్లా కలెక్టర్ హనుమంతరావు మాట్లాడుతూ రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, కొత్త రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇల్లు అర్హులైన వారికి ఈ పథకాలు ఈ గ్రామాన్ని ఎన్నుకోవడంతో పండగ వాతావరణంలో అట్టహాసంగా నాలుగు పథకాలు అర్హులైన లబ్ధిదారులకు పత్రాలు లాంఛనంగా ఇవ్వడం జరిగిందన్నారు. ఇందిరమ్మ ఇల్లు గుంట భూమిలేని నిరుపేదలకు 5 లక్షల రూపాయల ఇవ్వడం జరుగుతుందని, పేదవారి సొంత ఇంటి కళ నెరవేరుతుందన్నారు. ఈ కార్యక్రమంలో భువనగిరి మున్సిపల్ కమిషనర్ పోతంశెట్టి వెంకటేశ్వర్లు, వలిగొండ మార్కెట్ చైర్మన్ భూక్య భీమా నాయక్, భువనగిరి మార్కెట్ కమిటీ చైర్మన్ రేఖ బాబురావు, రెవిన్యూ డివిజనల్ అధికారి కృష్ణారెడ్డి, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి నాగిరెడ్డి, ప్రజా ప్రతినిధులు, గ్రామ పెద్దలు సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# పేదల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

అర్హులకు అన్యాయం జరగకుండా చర్యలు తీసుకుంటాం

నాలుగు సంక్షేమ పథకాల అమలును ప్రారంభించిన మంత్రి సీతక్క

**ప్రజాపక్షం/ములుగు ప్రతినిధి :** పేదల సంక్షేమమే తమ ధ్యేయంగా ప్రజా ప్రభుత్వమని చేస్తున్నదని, ఇచ్చిన హామీలన్నింటిని ఖచ్చితంగా అమలు చేస్తామని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళ శిశు సంక్షేమశాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క అన్నారు. ఆదివారం ములుగు మండలం జీవంతరావుపల్లి గ్రామంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా ప్రవేశపెట్టిన రైతు భరోసా, ఇందిరమ్మ ఇళ్ల కొత్త రేషన్‌కార్డులు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాలను జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ గ్రంథాలయ సంస్థ చైర్మన్ రవిచందర్‌లతో కలిసి మంత్రి ప్రారంభించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి ఎ.రేవంత్‌రెడ్డి సందేశంతో కూడిన వీడియో క్లిప్‌ను ప్రదర్శించారు. అనంతరం మంత్రి సీతక్క మాట్లాడుతూ ఇప్పటికే పలు పథకాలను రాష్ట్రంలో విజయవంతంగా అమలు చేస్తున్నామని, గతంలో కాకుండా నేడు గ్రామాలలో నిజమైన లబ్ధిదారులను గుర్తించడానికి ఈ నెల 21 నుండి 24 వరకు గ్రామసభలు నిర్వహించి ప్రజల సమక్షంలో అర్హత జాబితాను ప్రకటించడం జరుగుతుందని అన్నారు. ప్రభుత్వ పథకాలు అందని అర్హులు ఆందోళన చెందవద్దని, అర్హులకు అన్యాయం జరగకుండా చర్యలు తీసుకుంటామని అన్నారు. నిజమైన లబ్ధిదారులకు ప్రభుత్వ పథకాలు అందని పక్షంలో అధికారులకు దరఖాస్తు చేసుకోవచ్చని, నిరంతరంగా ఈ ప్రక్రియ కొనసాగుతుందని అన్నారు. ప్రస్తుతం ప్రతి మండలంలో ఒక ఆదర్శ గ్రామాన్ని ఎంపిక చేయడం జరిగిందని, విడతల వారీగా లబ్ధిదారులను ఎంపిక చేసి పథకాలను అందజేస్తామని స్పష్టం చేశారు. గ్రామాలలోని ప్రజలు సహకరిస్తేనే లబిదారుల ఎంపిక పూర్తి అవుతుందని, కొందరు రాజకీయ పార్టీల నాయకులు కావాలనే గొడవలు సృష్టిస్తున్నారని వారి మాటలను ప్రజలు నమ్మవద్దని తెలిపారు. 10 సంవత్సరాల గత ప్రభుత్వ హయాంలో ఒక్క రేషన్‌కార్డు మంజూరు చేయలేదని అన్నారు. జీవంతరావుపల్లి గ్రామంలో 995 మందికి రైతు భరోసా, 4 ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, 125 మందికి ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేయడంతో పాటు 119 నూతన రేషన్‌కార్డులను మంజూరు చేయడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేకాధికారి కొమురయ్య, డిసిఎస్ఓ షా ఫైజల్‌హుస్సేని, తహసీల్దారు విజయభాస్కర్, స్థానిక అధికారులు, ప్రజా ప్రతినిధులు, గ్రామస్తులు, లబ్ధిదారులు పాల్గొన్నారు.




# భిన్న లైంగికత్వ సాహిత్యం విస్తరించాలి..

**కుక్కపిల్లా,**
**అగ్గిపుల్లా,**
**సబ్బుబిళ్లా–**
**హీనంగా చూడకు దేన్నీ!**



కవితామయమేనోయ్ అన్నీ! అన్నాడు మహాకవి శ్రీశ్రీ. సాహిత్యానికి అనర్హమైనది ఏదీ లేదని తేల్చిచెప్పాడు. కానీ, ఇప్పటికీ కొన్ని పార్శ్వాలను స్పృశించడానికి చాలా మంది సాహితీకారులు సాహసం చేయడం లేదు. అలాంటి ఇతివృత్తాల్లో 'భిన్న లైంగికత్వం' కూడా చేరుతుంది. నిజానికి ఈ సాహిత్యం కొత్తదేమీ కాదు. పాశ్చా త్య దేశాల్లో దశాబ్దాలుగా కొద్దోగొప్పో ఈ రకమైన సాహి త్య సృష్టి జరుగుతునే ఉంది. అయితే, మన దేశంలోనే తక్కువ. తమ ఆలోచనలకు... శరీరాలకు పొంతన లేకపోవడంతో మానసికంగా కుంగిపోయే హిజ్రాలు, స్వలింగ సంపర్కులు మనుషులుకారా? వారి బాధామయ గాథలు ఎవరికీ అవసం లేదా? ఎవరికివారు వేసుకోవాల్సిన ప్రశ్నలివి. ప్రస్తుత సమాజంలో వారి గురించి మాట్లాడడం నేరం.. వారిని సమర్థించడం ఘోరం.. వారి జీవితాలను ఇతివృత్తాలుగా తీసుకొని రచనలు చేయడం క్షమించరాని మహాపాపం. కానీ, ప్రపంచ సాహిత్యాన్ని సింహావలోకనం చేసుకుంటే, భిన్న లైంగికత్వ సాహిత్యం ఈనాటిది కాదని స్పష్టమవుతుంది. క్రీస్తు శకం 8వ శతాబ్దంలోనే ఓవిడ్ రచనల సంకలనం 'మెటామార్ఫోసెస్'లో ఈ అం శం ప్రస్తావన ఉంది. 1703లో ఈ సంకలనం వెలువడిం ది. అయితే, 20వ శతాబ్దంలో భిన్న లైంగికత్వ సాహిత్యానికి ఒక గుర్తింపు లభించింది. ఆంగ్ల సాహిత్యంలో తొలిసారి వర్జీనియా ఊల్ఫ్ ఈ సమస్యను తెరపైకి తీసుకొచ్చిం ది. 1928లో విడుదలైన ఆమె నవల ఓర్లాండోను తొలి లింగమార్పిడి నవలల్లో ఒకటిగా పేర్కొంటారు. సుమారు వందేళ్ల క్రితమే ఆమె ఒక మగవాడు మహిళగా మారడం, తదనంతర పరిణామాలను వివరించింది. లెస్బియన్, గే, బైసెక్స్యువల్, ట్రాన్స్‌జెండర్, ఇంటర్‌సెక్స్, క్వీర్ (ఎల్‌జిబిటిఐక్యు) సాహిత్యానికి ప్రాచుర్యాన్ని తెచ్చిపెట్టింది. ఈ నవల కంటే ముందు ఎల్. ఫ్రాంక్ బామ్ నవల 'ది మార్వెలస్ ల్యాండ్ ఆఫ్ ఓజ్' 1904లో ప్రచురితమైంది. అందు లో ఆడపిల్లగా జన్మించిన ఓజ్మా అనే ప్రధాన పాత్ర, ఆ త ర్వాత మగబిడ్డగా మారిన వైనం, తదుపరి ఘటనల చు ట్టూ కథ నడుస్తుంది. గోర్ విడాల్ వ్యంగ్య రచన 'మైరా బ్రెకిన్రిడ్జ్' (1968)లో పితృస్వామ్యాన్ని ఎదిరించే ట్రాన్స్‌జెండర్‌ది ప్రధాన పాత్ర. రెండు మిలియన్ల కంటే ఎక్కువ కాపీలు అమ్ముడైన ఈ నవలను తర్వాతి కాలంలో నిషేధించారు. పురుషాధిక్యాన్ని ఎవరైనా సవాలు చేసి నెగ్గడం అనేది విమర్శకులకు నచ్చలేదు. అందునా ఒక ట్రాన్స్‌జెండర్ ఈ ఘనత సాధించిందన్న అంశాన్ని జీర్ణించుకోలేకపోయారు. ఫలితంగా నిషేధం వేటుపడింది. లిలీ ఎల్బే రచించిన 'మ్యాన్ ఇన్ టు ఉమన్' (1933), కేట్ బోర్‌స్టెయిన్ రచన 'జెండర్ అవుట్ లా (1994), జెన్ కౌంటీ రచించిన 'మాన్ ఎనఫ్ టు బి ఎ ఉమన్' (1996) తదితర పుస్తకాలు సంచలనం సృష్టించినా, మత, వర్గ ప్రాతిపదికన వాటిని తిరస్కరించిన వారు, వ్యతిరేకంగా ఉద్యమాలు చేసిన వారు లేకపోలేదు. ఇరవై ఒకటో శతాబ్దం ప్రారంభంలో లింగమార్పిడి సాహిత్యం (ఎల్‌జిబిటిక్యుఐఎ+) ఒక సాహితీ ప్రక్రియగా ఉద్భవించింది. ట్రాన్స్ అనుభవంపై దృష్టి సారించిన కల్పిత రచనల సంఖ్యలో కొంత పెరుగుదల సాధ్యమైంది. వైవిధ్యానికి బాటలు వేసింది.

అయితే, ప్రపంచ వ్యాప్తంగా చాలా దేశాల్లో భిన్న లైంగికత్వాన్ని ఇప్పటికీ విద్యాసంబంధమైన అంశంగాగానీ, సాహిత్య వస్తువుగాగానీ చూడడం లేదు. అంగీకరించడం లేదు. అంతేకాదు, ఈ వాదనను సాహిత్యం నుంచి దూరం చేసే ప్రయత్నాలు ముమ్మరమయ్యాయి. లింగ మార్పిడి గురించి గతంతో పోలిస్తే పరిస్థితి కొంత మెరుగ్గానే కనిపిస్తున్నప్పటికీ, వాస్తవ సమస్య సృష్టిస్తున్న డిమాండ్‌తో పోలిస్తే ఈ రచనల రాశి తక్కువే. 2017లో ప్రచురితమైన 'ది రూట్స్ ఆఫ్ టుడేస్ రివల్యూషన్'లో సుసాన్ స్ట్రెయికర్ భిన్న లైంగికత్వాన్ని గట్టిగా సమర్థించగా, ఆ వివరాలను రివైజ్డ్ ఎడిషన్‌లోనూ పొందుపరిచారు. స్ట్రయికర్ పరిభాష నుంచి సామాజిక ఉద్యమాల వరకూ ఈ తాజా ఎడిషన్‌లో ఉన్న సమస్త వివరాలు లింగ మార్పిడి సంస్కృతికి పరిచయ వాక్యంగా పేర్కోవచ్చు. లూకాస్ రిజ్నేవెల్‌కు అతను రాసిన 'ది డిస్‌కంఫర్ట్ ఆఫ్ ఈవినింగ్' బుకర్ ప్రైజ్‌ను అందించింది. స్పానిష్ భాషలో వచ్చిన ఈ పుస్తకం ఎంతో మంది రచయితలకు మార్గదర్శకంగా నిలుస్తున్నది. స్త్రీలను స్త్రీలు... పురుషులను పురుషులు ఎందుకు ప్రేమించకూడదు? అనే ప్రశ్నకు సమాధానాన్ని వైద్యపరంగా ఇస్తే హేతుబద్ధంగా ఉంటుంది. కానీ, సామాజిక కోణంలో మాత్రమే ఈ అంశాన్ని చూడడం అలవాటైంది. కులాలు... మతాలు... ప్రాంతాలు.. ఇలా అనేకానేక అంశాలను ప్రాతిపదిగా తీసుకొని, స్వలింగ సంపర్కాన్ని ఘోరంగానూ, నేరంగానూ పేర్కోవడం ఆనావాయితీగా మారింది. ఒక మూస పద్ధతిలో కొట్టుకుపోతున్న వారికి ఇది ముమ్మాటికీ కొత్త అంశమే. కాదనడానికి వీల్లేదు. అయితే, ఆ కోణంలో ఆలోచించడమే నేరం అనే ధోరణి ఎంతమాత్రం పనికిరాదు. మతతత్వాన్ని నరనరానా జీర్ణించుకొని, మత విశ్వాసాల పునాదుల మీద దేశాన్ని నిలబెడుతున్న, చట్టాలను చేస్తున్న దేశాలకు భిన్న లైంగికత్వం అనే పదాన్ని వినడానికి కూడా ఇష్టపడడం లేదు. మన దేశాన్ని కూడా మత రాజ్యంగా మార్చడానికి జరుగుతున్న ప్రయత్నాలు ఎన్నో సందర్భాల్లో బయటపడుతునే ఉన్నాయి. అందుకే, భిన్న లైంగికత్వ సాహిత్యంపై అనధికార నిషేధం కొనసాగుతున్నది. అయినప్పటికీ, కొంత మంది ధైర్యంగా ముందుకురావడం హర్షణీయ పరిణామం. కేరళకు చెందిన 'రేవతి' రెండు దశాబ్దాల క్రితమే దక్షిణాది రాష్ట్రాల్లోని హిజ్రాల జీవితాలను, వారి కష్టాలను, కన్నీళ్లను కథల రూపంలోకి మార్చింది. వాటిని 'ఉనర్వ్యమ్ ఉరువముమ్' (మా జీవితాలు... మా మాటలు) అనే పేరుతో సంకలంగా తీసుకొచ్చింది. తన లాంటి ఎంతో మంది ట్రాన్స్‌జెండర్ల బాధామయ గాథలను ప్రపంచానికి పరిచయం చేసింది. ప్రియభాను (నాన్ సర్వన్న అల్లా), విద్య (ఐయామ్ విద్య) తదితరులు అదే దారిలో నడిచారు. అయితే, హిజ్రాల గురించి రాడానికి ఎవరూ ముందుకు రాకపోతే, వారే స్వయంగా తమ జీవితాలను అక్షరబద్ధం చేయాల్సి వచ్చింది. ఆ పుస్తకాల్లో అక్షరాలు కూడా కన్నీరు కారుస్తాయి... ట్రాన్స్‌జెండర్ల దుర్భర జీవితాలను ప్రతిబింబిస్తాయి. దేశ వ్యాప్తంగా ఎక్కడైనా ట్రాన్స్‌జెండర్లది దాదాపు అదే పరిస్థితి. అదే చీదర.. అదే పీడన.. శారీరక, మానసిక హింసలతోనే జీవితాలు గడిచిపోతాయి. ఎవరైనా సరే.. పురుషులా? మహిళలా? హిజ్రాలా? గేలా? లెస్బియన్‌లా? అని చెప్పే ముందు... అందరూ మనుషులే అనే విషయాన్ని మరచిపోకూడదు. ముందు వారు మనుషులు.. మనలో ఒకరు. ఆ తర్వాతే భేదాలు. మనిషిని మనిషిగా జీవించడానికి అడ్డుపడే శక్తులను ఎండగట్టే సాహితీకారులకు ఎల్‌జిబిటిఐక్యు విషయంలో మాత్రం ఎందుకో అంతులేని నిర్లక్ష్యం? వారిని ఎవరికీ చెందని మానవులుగా ఎందుకు ముద్రవేయాలి? ఎందుకు సమాజం నుంచి విడదీయాలి? మాటలతో.. చేష్టలతో ఎందుకు హింసించాలి? వారి జీవితాలు మారాలంటే, ముందుగా ప్రజల ఆలోచనా విధానం మారాలి. 'ఎల్‌జిబిటిఐక్యు' విశ్వవ్యాప్తం కావాలి. ఆ రోజు రావాలంటే, సమాజంలో మార్పు రావాలి. సాహితీకారులే కీలక బాధ్యత తీసుకోవాలి. భిన్న లైంగికత్వ సాహిత్యం విస్తరిస్తేగానీ మతం మౌఢ్యం నిండిన మెదళ్ల ప్రక్షాళన కావు. సమానత్వానికి పట్టాభిషేకం జరగదు.

– బిత్రగుంట



## మనిషి 'లోపలి వాన' కురిపించిన కుడికాల వంశీధర్

**'మనిషి దేహం**
**కనిపించే హార్డ్ వేర్,**
**మనసు, ప్రాణం**
**కదిలించే సాఫ్ట్ వేర్' (సాఫ్ట్ వేర్ నానీలు)**

వర్తమాన కవి, సాఫ్ట్ వేర్ ఇంజనీర్ వంశీధర్ కుడికాల. ఇంతకు ముందు రెండు నానీల కవితా సంపుటలాను రాశారు. మొదటిది నానీల వసంతం(2019), రెండవది సాఫ్ట్ వేర్ నానీలు(2021). ఒక సాఫ్ట్ వేర్ వ్యక్తి సాహిత్యంపై అభిరుచి ఏర్పరచుకొని కవిత్వం రాయడం అనేది మనందరం సంతోషించదగిన విషయం. సాఫ్ట్ వేర్ ఉద్యోగులు నిత్యం కంప్యూటర్‌తో పోటిపడడం మనం చూస్తూనే ఉంటాం. ఎప్పుడు మేధస్సుకు పనిపెడుతూ రాత్రుళ్ళు, పగళ్ళు అనే తేడా లేకుండా జీవనం కొనసాగిస్తారు. అలాంటిది కుడికాల వంశీధర్ సాహిత్యానికి సమయం వెచ్చించి వివిధ పత్రికల్లో కవిత్వం రాయడం చూస్తుంటే తను ఎంత కష్టపడుతున్నాడో అర్థమవుతూనే ఉంది. అన్నింటికి మించి సమాజం పట్ల ఒక బాధ్యతను కలిగి ఉండడం వంశీలోని గొప్ప లక్షణం.

'లోపలి వాన' వచన కవితా సంపుటిని 56 కవితలతో అచ్చువేశారు. తాను సాఫ్ట్ వేర్ కాబట్టి తన కవితలన్నీ తానే టైప్ చేసుకొని అందమైన కవర్ పేజీని కూడా తానే వేసుకున్నారు. ఈ కవితలన్ని కూడా సమాజం లోపలి వాన కాదు మనిషి లోపల వాన కురిస్తే ఎలా ఉంటుందో కవితల రూపంలో వ్యక్తం చేశారు. నిజానికి కవి ఎప్పటికప్పుడు సమాజం పట్ల బాధ్యతగా ఉంటూ లోపాలను ప్రశ్నిస్తూ, క్షేమాన్ని కోరుకుంటాడు. సమాజంలో జరిగే పరిణామాలను గమనిస్తూ తనలో తాను అంతర్ఘతంగా సంఘర్షణకు గురవుతుంటాడు. ఆ సంఘర్షణలో కలిగే భావాలను కవిత్వీకరిస్తుంటాడు. సామాన్యంగా సాఫ్ట్ వేర్లకు సమాజం పట్ల సంఘర్షణ గుర్తై సాహిత్యాన్ని సజనీకరించడం లాంటి లక్షణం ఉండడం చాలా అరుదు. అలాంటిది కుడికాల వంశీధర్‌కు అలవడిందంటే సమాజం పట్ల గాఢమైన ప్రేమ ఉన్నట్లు తెలుస్తుంది. ఈ ఆకలిరాజ్యంలో పేద ప్రజల ఆశలు ఆవిరైపోతున్నాయి అంటూ 'కష్టాల కారు మబ్బులు కమ్ముకున్నప్పుడు/ నమ్ముకున్నవే అమ్ముకోక తప్పదు' అని అంటారు. కాలం ఎప్పుడు మార్పుకు గురవుతూ ఉంటుం ది. మా మార్పులో భాగంగా కొన్ని నష్టాలు కూడా జరుగుతుంటాయి. ఇవన్నీ గమనించడం వాటిపై స్పందించడం కవి బాధ్యత. తెలుగు సమాజంలో ప్రపంచీకరణ ప్రభావం వల్ల గ్రామాల్లో అనేక రకాల నష్టాలు జరిగాయి అని తెలుపుతూనే ఔటర్ రింగురోడ్ల వల్ల ఎంతో మంది గ్రామాల్లో ఉండే రైతులకు నష్టాలు జరిగాయి అంటూ 'అనకొండలా మారిన / ఔటర్ రింగ్ రోడ్ / గ్రామాల్ని మింగి / ముద్దలు ముద్దలుగా విశాలమైన రహదారుల్ని / నగరం కోసం కక్కుతుంది' అంటారు. ఔటర్ రింగు రోడ్డులు వచ్చి గ్రామీణ ప్రజల గుండెలను తొక్కుతూ వెళ్ళిన పరిస్థితిని కవి ఆవేదన చెందుతూ తెలిపారు. అలాగే కార్మికుల కష్టాలను కళ్ళకు కట్టినట్లు చిత్రించారు. కొంతమంది కార్మికులు వలస జీవులుగా మరో ప్రాంతానికి వెళ్ళి కరోనా కాలంలో ఎన్నో ఇబ్బందులకు గురయ్యారు. వారు ఎన్నో పనులను చాల నైపుణ్యంతో చేసి ఎంతో మంది పెట్టుబడిదారులకు కార్మికులుగా మా రిపోతున్న వైనం మనం నిత్య చూస్తూనే ఉన్నాం. అలా కార్మికులుగా మారిన వలస కార్మికులు కరోన తలపెట్టిన లాక్‌డౌన్‌లో అందరు వారి వారి సొంత గ్రామాలకు వెళ్ళే ప్రయత్నం చేశారు. ఆ క్రమంలో అనేక ఇబ్బందులు ఎదుర్కున్నారు అంటూ 'రెక్కల కష్టం నమ్ముకొని వచ్చిన /వలస పక్షులు ఇబ్బంది పడుతున్నాయి/ సొంత ఊరుకు వెళ్ళాలన్నా / ఆకాశంలో మబ్బులకి కంచెలున్నాయి.' ప్రతి పట్టణం, పల్లెలో ఇతర ప్రాంతాల వారు రాకుండా వారి ఊరి పొలిమేరల్లో కంచెలు ఏర్పాటు చేసి ఊరికి రాకుండా చేశారు. అలా వారి స్థితిగతులను కవి పైవిధంగా స్పందించారు. సాఫ్ట్ వేర్ ఉద్యోగులు నిత్యం కంప్యూటర్‌తో కుస్తీ పడుతూ ఉంటారు. వారి ప్రాజెక్టులను సకాలంలో పూర్తి చేయాలని పగలనక, రాత్రనక కష్టపడుతూ కళ్ళన్నీ కంప్యూటర్‌కు కట్టేసి చేతిలోని మౌస్ ఎలుకలా అటు ఇటు తిరుగుతూ నలిగిపోతున్న విధానం సాఫ్ట్‌వేర్ మిత్రుల్ని చూస్తూనే ఉంటాం. ఇలా కవి కూడా స్వయాన సాఫ్ట్ వేర్ కాబట్టి తన, తనలాంటి మిత్రుల బాధలను ఇలా కవిత్వీకరించాడు. 'ఎన్నో ఉదయాలు/ప్రాజెక్టు డెడ్ లైన్స్,/ బ్రేక్ ఫాస్ట్ బ్రెడ్ స్లైసుల్లో చేరిపోతాయి, ఎన్నో మధ్యాహ్నాలు/ పనిభారంతో కళ్ళు/ లంచ్‌బాక్స్‌ని మరిచిపోతా యి, ఎన్నో రాత్రులు స్క్రీన్ మీద ఎర్రర్స్ ఎర్రని కంటిజీరలా మారిపోతాయి. అంటూ వర్క్ ఫర్ హోం టైమ్‌లో ఇంట్లో బంది అయి సరైన సమయానికి తిండి తినకపడే సాధకబాధకాలను తెలుపుతూ 'సగటు సాఫ్ట్ వేర్ ఇంజనీరు బ్రతుకు/రోజు కూలీకి ఎక్కువగా, వెట్టి చాకిరీకి తక్కువగా/వెగటు కాకపోయినా ఉన్నది వేడి కన్నీరు' అని కవి తెలియజేశారు. ఒక్కోసారి కవి తన మనస్సాక్షి కే ప్రశ్నలు కురిపిస్తున్నాడు. ఉదయాన్నే వాకిట్లో రేకులు విప్పుకున్న పువ్వులు రా త్రి చీకట్లో భయపెట్టిన నవ్వులు రెండూ నిజాలే అని అంటారు అలా అంటూ 'నిజాలన్నీ నచ్చాలని లేదు, నచ్చేవన్నీ నిజాలైపోవు, నిశ్శబ్దంగా నడిచే నీడ కూడా నిజమే' (పుట:82) నిజం రెండు రకాలుగా ఉంటుందని చూపించారు. అలాగే మనందరం ఎప్పుడు కూ డా గతాన్ని కొన్ని సార్లైనా తలచుకోవడం చేస్తుంటూనే ఉంటాం. మన బా ల్య మిత్రులు కలిసినప్పుడో, బంధువులు కలిసినప్పుడో కా ల్ని కట్టేసి గతంలోకి వెళ్ళిపోతుంటాము. అలా కవికి కూడా ఇలాంటివి జరుగుతుంటుంది. అందుకే ఇలా అం టారు. 'గతమంతా ఒక జ్ఞాపకం, అక్షరీకరించడం ఒక వ్యాపకం'(పుట:26) అంటూ గతాన్ని కవిత్వంలో చెప్పుకుంటుంటుంటాం. ఇలా కవి తన జీవితంలో ఉన్న లోపలివానను తెలుపుతూ లోపలి వాన పుస్తకాన్ని గుండెకు హత్తుకో, వెచ్చని నిట్టూర్పు తాకుతుంది అని తెలుపుతూ ముగిస్తారు.




**డా॥గిన్నారపు ఆదినారాయణ.**
**9949532456**






## దర్జాగా 'జార్జియా'

జార్జియా విశ్వవిద్యాలయం 'ఏథెన్స్'లో ఉంది. కానీ, ఇది గ్రీస్ ఏథెన్స్ కాదు.. అమెరికాలోని ఏథెన్స్ నగరం. జార్జియా అనే దేశం ఉన్నప్పటికీ, ఈ వర్సిటీ అమెరికాలోని జార్జియా అనే రాష్ట్రంలో ఉంది. సాహిత్యం, లలితకళలుసహా ఎన్నో రంగాల్లో విద్యార్థులకు మార్గదర్శకం చేస్తూ, 'బోధన', 'సేవ' ప్రధాన లక్ష్యాలుగా, సరిగ్గా 239 సంవత్సరాల క్రితం.. అంటే 1785 జనవరి 27న స్థాపించిన జార్జియా విశ్వవిద్యాలయం నేటికీ విద్యా, పరిశోధన రంగాల్లో విశిష్ట సేవలు అందిస్తున్నది. లైమాన్ హాల్, అబ్రహం బాల్డ్‌విన్ కలిసి నెలకొల్పిన ఈ వర్సిటీ, ఇప్పటికీ కొనసాగుతున్న అతి పురాతన వర్సిటీల్లో ఇది ఒకటి. గత ఏడాది ప్రారంభం నాటికి వర్సిటీలో 3,119 మంది బోధన, బోధనేతర సిబ్బంది, 40,607 మంది విద్యార్థులు ఉన్నారు. వర్సిటీ విస్తీర్ణం 41,539 ఎకరాలుకాగా, అందులోని 762 ఎకరాలలో ప్రధాన క్యాంపస్ ఉంది. సుమారు 470 భవనాలతో, అమెరికాలోని అతిపెద్ద వర్సిటీగా విరాజిల్లుతున్నది. 'ఓల్డ్ కాలేజ్' ఈ వర్సిటీకి తొలి భవనం. వర్సిటీ ప్రారంభమైన ప్రాంతంలో, వివరాలు వెల్లడించే ఫలకాన్ని ఏర్పాటు చేశారు.


'ఓల్డ్ కాలేజ్'

## జగమొండి స్టీవెన్సన్



ట్రేజర్ ఐలాండ్' (1883), 'ది స్ట్రేంజ్ కేస్ ఆఫ్ డాక్టర్ జెకిల్ అండ్ మిస్టర్ హైడ్' (1886), 'కిడ్నాప్డ్' (1886), 'ది రాంగ్ బాక్స్' (1886) వంటి నవలలతో జగద్విఖ్యాతిని ఆర్జించిన స్కాటిష్ రచయిత రాబర్ట్ లూయిస్ స్టీవెన్‌సన్ చిన్నతనం నుంచి జగమొండిగా ముద్రపడ్డాడు. ఎడిన్‌బరోలో 1850 నవంబర్ 13న జన్మించిన స్టీవెన్సన్ పూర్తిపేరు రాబర్ట్ లూయిస్ బాల్ఫోర్ స్టీవెన్సన్. 18 వయసులో తన పేరులోని లూయిస్ స్పెల్లింగ్‌ను మార్చుకున్నాడు. అదే సమయంలో 'బెల్ఫోర్'ను తన పేరునుంచి తొలగించుకున్నాడు. స్టీవెన్సన్ తండ్రి థామస్ స్కాట్‌లాండ్‌లో పేరుమోసిన లైట్‌హౌస్ ఇంజనీర్. తల్లి మార్గరెట్ ఇసాబెల్లా కూడా ఇంజనీర్ల కుటుంబంలోనే పుట్టింది. రాబర్ట్ తాత సీనియర్ రాబర్ట్ కూడా ఇంజనీరే. స్టీవెన్సన్ చిన్నాన్నలు అలాన్, డేవిడ్ ఇంజనీర్లుగా స్థిరపడ్డారు. ఇసాబెల్లా తండ్రి థామస్ స్మిత్ సైతం ఇంజనీర్‌గా మంచిపేరు సంపాదించాడు. ఇటు తండ్రివైపు, అటు తల్లివైపు కూడా అందరూ ఇంజనీర్లే కావడంతో, స్టీవెన్సన్ కూడా తమ దారిలోనే నడుస్తాడని అంతా అనుకున్నారు. ఇంజనీరింగ్ కళాశాలలో చేర్పించారు. అక్కడ డిగ్రీ పూర్తి చేసి, ఇంజనీరింగ్ పట్టాను తీసుకున్నప్పుడు సంతోషించారు. కానీ, సివిల్ ఇంజనీర్‌గా కెరీర్‌ను ప్రారంభించడం తనకు ఇష్టం లేదని స్టీవెన్సన్ ప్రకటించాడు. అంతేగాక, తాను రచయితగా స్థిరపడాలన్న అభిలాషను వ్యక్తం చేసి, అందరినీ సంభ్రమాశ్చర్యాలకు గురి చేశాడు. ఇంజనీర్ల నేపథ్యం నుంచి వచ్చి, ఇంజనీరింగ్ కోర్సు పూర్తి చేసిన ఒక యువకుడు ఎవరూ ఊహించని విధంగా రచయితగా మారాలని కోరుకుంటాడన్న ఆలోచన కూడా ఎవరికీ రాలేదు. ఇంజనీర్‌గా వృత్తిని కొనసాగిస్తూనే, రచనలు చేసుకోవచ్చని ఎంత మంది నచ్చచెప్పినా స్టీవెన్సన్ ససేమిరా అన్నాడు. ఈ వైఖరితో తల్లిదండ్రులు, బంధుమిత్రులు నిరాశచెందారు. అతి కష్టం మీద సర్దుకుపోయారు. అయితే, ఆ తర్వాత కొన్నేళ్లకు స్టీవెన్సన్ మరో బాంబు పేల్చాడు. తన కంటే 12 సంవత్సరాలు ఎక్కువ వయసుగల ఫెన్నీ వాన్ డి గ్రిఫ్ట్ ఓస్బోర్న్‌ను వివాహం చేసుకుంటానని ప్రకటించాడు. అమెరికాకు చెందిన ఓస్బోర్న్‌కు అప్పటికే వివాహమైంది. భర్తతో మస్పర్థలు రావడంతో విడాకులు తీసుకుంది. తన కంటే పెద్దదైన, విడాకులు తీసుకున్న మహిళను ప్రేమించి, వివాహం చేసుకొని స్టీవెన్సన్ తాను తనకు నచ్చిందే చేస్తానని మరోసారి నిరూపించుకున్నాడు. అతని జీవితంలో తీసుకున్న రెండు నిర్ణయాలు కూడా తప్పుకాలేదు. రచయితగా అంతర్జాతీయ స్థాయిలో పేరు సంపాదించాడు. భార్యతో సంతోషకరమైన జీవితాన్ని గడిపాడు. 44 ఏళ్లకే మెదడులోని నరాలు చిట్లడంతో మృతి చెందిన స్టీవెన్సన్ మొండివాడైతేనేం... మంచివాడు. సమర్థుడు. తన జీవితాన్ని తానే నిర్మించుకున్న ధన్యుడు.

## ఈ వారం కవితలు

### కాలం సమాధానం

రేయింబవళ్ల కాలమా
చీకటి వెలుగుల గాలమా
వెనుకకు మరలని గమనమా
పొద్దు మాపుల మాపనమా!

కనిపించని ఇంద్రజాలమా
కనికట్టు మహేంద్ర జాలమా
అలుపెరుగని ఇచ్చంత్రమా
ఆగితే సాగని యంత్రమా!

నీతో నడవ జాలమా
నడిస్తే మహిని విడువజాలమా
జాలి లేక మధ్యలో తోసి వేయడమా
కొత్తదనానికి చోటుండదని భయమా!

అందమైన రూపమా
సుఖ దుఃఖాల దేహమా
పెరుగుట విరుగుట శాపమా వరమా
కాలాతీతం కావని సందేహమా
కాలం చెప్పే సమాధానమా!

**– పి.బక్కారెడ్డి**
**9705315250**

### సుగంధాలు వెదజల్లు



మద్యం మత్తులో
నీ జీవితం ఛిద్రం
ఓ బిడ్డా జర భద్రం
అక్కర్లేదు దానికేగోత్రం

తల్లికి మిగల్చకు శోకం
అదవుతుంది నీ జన్మ పాపం
పడతికి పెద్ద గాయం
నీవు లేవన్న నిజం

నీ దేహానికి అందిన దాహం
చేర్చదు నిన్ను పరలోకం
కుళ్ళిన కంపుతో
చివరికి చేరావు నరకం

అందమైన జీవితాన్ని
పునర్నిర్మించు తక్షణమే...!
జననం సుమధుర ప్రయాణం
సుగంధాలు వెదజల్లు నీ చుట్టూ..!

మత్తులో అవ్వొద్దు చిత్తు
మద్యంతో కుదుర్చుకోకు పొత్తు
దాహాన్ని తీరుస్తూ దేహాన్ని కాల్చుతూ
నీ రూపాన్ని నామరూపాల్లేకుండా చేసి

ప్రభుత్వానికి ఖజానా నింపేస్తుంది
నిన్ను బికారిని చేసి,
అమ్మినోడ్ని కుభేరుణ్ణి చేస్తుంది
నిన్ను బానిసను చేసి ఆటాడిస్తుంది

**– వాసి జ్యోత్స్న**
**9866843005**

### గాంధేయం – మార్గదర్శకం

అనంతశక్తి సమన్వితమై,
అఖండ చైతన్యాలను
తనలో నింపుకొని,
జాతి చైతన్యాన్ని
నరనరాన జీర్ణించుకుని,
అఖండభారతావనినే
తన గృహంగా భావించి,
మస్తిష్క పొరల్లోంచి ఉబికివచ్చిన
ఆలోచనామృత ధారలతో,
పోటెత్తిన వివేకవచనాలతో,

స్వదేశీయుల్లో అంతర్లీన అద్భుతశక్తులు
వెలికితీసిన స్ఫూర్తిమంత్రం,
భారతీయ మేరుపర్వతం 'బాపూ'.
ఆయన శాంతిసందేశాలు
జాతిమనుగడకు గమ్యాలు.
తన ఆత్మవిశ్వాసపు ఆచరణ
జగతికి ప్రేరణ.
ఆ మహనీయుని జీవితమే
'పెద్దగ్రంథం',
అది తరతరాలకూ తరగని 'సుమగంధం'.
నడవాలి ఆ మహనీయుని బాటలో
మనమందరం.

**వేమూరి శ్రీనివాస్, 9912128967**

### అలా ఐతే ఇలా !

డిజిటల్ తెరల్లో మునకలు..
మానసికరోగాలనెలవులు!
సహజీవన సంసారాలు..
సంస్కృతుల పాతరలు !

డేటింగ్ డేంజర్ రోతలు..
అంగట్లో పెట్టిన శీలాలు !
ఈర్ష్య అసూయల పోషణలు..
దేహాన్ని దహించే దుర్గుణాలు!

క్షణికావేశాల మనోఘటనలు..
నోరు జారి చేయ్యెత్తే తప్పిదాలు!
అపకార ఆలోచనల బురదలు
ఉచితంగా అపఖ్యాతి
మూటలు !

సద్గుణాల సంపాదనలు&
కీర్తికిరీట విజయ దరహాసాలు!
ఆశావహ ఆలోచనల నడకలు..
ఆకసాన ఎగిరే విమాన రెక్కలు!

**– మధురాళీ**
**9949700037**

### నిరీక్షణకే... నీరసం

నేనెంతగానోప్రేమించాను
నాకన్నా కూడా నిన్నే
పొట్టకూటి కోసం పరుగులు పెట్టి పెట్టి..
దశాబ్దాలుగా నీతోనే ఉన్నా..
తినే ప్రతిమెతుకు నీవే
జ్ఞాపకాలనుపొదువుకొని,
సంతృప్తినిచంకనేసుకుని,
ఘొల్లుమంటున్నమనసును ఓదార్చుకొని,
నీ ఎడబాటును హుందాగా స్వీకరించాను.

గొర్రెతోక బెత్తెడు జీతంతో వెల్లదీసినా,
గొప్పగా జీతంపెరిగినా,
సమాజంలోకేప్రవహించి
తూములామిగిలిపోయా..
సమస్యల సంద్రంలో ఈదుకుంటూ,
ఒడ్డునపడ్డాననుకున్నా
వచ్చేడబ్బులెక్కేసుకుని
ప్రావిడెంట్ ఫండుకు
అర్జీ పెట్టి రెండేళ్లు..
ఈలోగా విరమణపొంది
ఎనిమిది నెల్లు.. దాచుకుందీ ఇవ్వరు
వచ్చేదీ రాదు ఏమిటీ అన్యాయం?
ఇదీ, నా దౌర్భాగ్యం!!

తీసుకున్న అప్పుల వడ్డీ
పాపంలా పెరుగుతుంది..
గుండె దడదడమంటుంది
పసిడిపరుగందుకుంటే,
పిల్లకు పెట్టాల్సిన నగనట్రా
గుర్తొచ్చి వెర్రిచూపులుచూస్తుంది
మనసు..
ఏరుకుందామనుకున్న ఆనందాలు
అందకుండా పోతున్నై..
ఉన్న జబ్బులకు తోడు
కొత్త జబ్బులు తొంగి చూస్తున్నై..
నిరీక్షణకే నీరసం వస్తుంది..

గీసి గీసి ఖర్చెట్టినా,
నాలుగురాళ్లువెనకపడలే!
వయసు మళ్ళిన సగటు ఉద్యోగిని..
పైరవీలురావు పైసలియ్యను
చస్తానని అనను. కానీ ......!
ఉద్యోగ విరమణ పైసలొచ్చేలోగా..
నా జీవితమే విరమణఅవుతుందేమో!

**– గడ్డం సులోచన**
**7702891559**









## సైనిక పాటవం (మొదటి పేజీ తరువాయి)

కేంద్రపాలిత ప్రాంతాల నుండి వచ్చిన రంగు రంగుల 16 ప్రభుత్వ శకటాలు, మరో 15 కేంద్ర మంత్రిత్వశాఖల శకటాలు తమ తమ లక్ష్యాలను, పు,రోగతిని ప్రదర్శిస్తూ కర్తవ్యపథ్‌లో అతిథులను, ప్రేక్షకులను అలరించాయి. ముఖ్యంగా ఈ ఏడాది కుంభమేళా జరుగుతున్న ఉత్తర ప్రదేశ్ నుండి ఆ ప్రత్యేకతను చాటిచెప్పేందుకు కుంభమేళా శకటాన్ని యోగి ప్రభుత్వం వేడుకల్లో ప్రదర్శించింది. కేంద్ర ప్రభుత్వంలో ని వివిధ మంత్రిత్వశాఖలు తమ తమ శాఖల పనితీరును ప్రదర్శించే చిహ్నాలను ప్రదర్శించారు. పంజాబ్, జమ్మూ కశ్మీర్, త్రిపుర, మహారాష్ట్ర, బీహార్, పశ్చిమ బెంగాల్, ఆంధ్రప్రదేశ్‌లకు చెందిన శకటాలు తమ తమ వ్యావసాయక, ఆర్థిక, సాంస్కృతిక ముఖచిత్రాలను ప్రతిబింబించాయి. దేశ త్రివిధ దళాలు ఉమ్మడిగా పనిచేసే షశక్త్ ఔర్ సురక్షిత్ భారత్ పేరుతో జాయింట్ ఆపరేషన్ రూమ్ శకటాన్ని ప్రదర్శించారు.

1950 జనవరి 26వ తేదీన భారత రాజ్యాంగం అమలులోకి వచ్చిన శుభసందర్భాన్ని ప్రతి సంవత్సరం గణతంత్రవేడుకలుగా భారత ప్రభుత్వం నిర్వహిస్తున్నది. మొట్టమొదటిసారి ఈ వేడుకలకు దేశవ్యాప్తంగా వచ్చిన 5,000 మందికిపైగా ఉన్న జానపద, గిరిజన కళాకారులు 45 రకాల నృత్యరీతులను ప్రదర్శించారు. మరో 300 మంది సాంస్కృతిక కళాకారులు సంగీత వాద్యాలను ఉపయోగిస్తూ "సారే జహాసే అచ్ఛా" గీతాలాపన చేశారు. గణతంత్ర వేడుకలలో దేశవ్యాప్తంగా అన్ని రాష్ట్రాల నుండీ వివిధ రంగాలకు చెందిన ఉత్తమ ప్రతిభాపాటవాలు ప్రదర్శించిన ప్రముఖులు, యుతకెరట భాగస్వామ్యాన్ని పెంచడంకోసం 'జన్ భాగీదరి' లక్ష్యంలో భాగంగా కేంద్ర ప్రభుత్వం ఆహ్వానించిన 10,000 మంది ఈ వేడుకల్లో ప్రేక్షకులను అలరించారు.

**మోటార్ సైకిల్ డేర్ డెవిల్స్,ఫ్లయ్ పాస్ట్ :** గణతంత్ర వేడుకల్లో చివరి అంశాలుగా అత్యంత ప్రధానమైన ఆకర్షణ మహిళల మోటార్ బైక్‌లపై డేర్ డెవిల్స్ హ్యూమన్ పిరమిడ్ ప్రదర్శన, ఫ్లయ్ పాస్ట్. ఈ రెండింటినీ కర్తవ్యపథ్‌లో ప్రేక్షకులు, అతిథులు ఎంతో ఉత్కంఠతో తిలకించారు. డేర్ డెవిల్స్ పేరుతో ఎంతో ప్రతిసిద్ధి చెందిన మోటార్‌బైక్‌ల మహిళలు అనేక రకాల సాహసోపేత భంగిమలలో విన్యాసాలు చేసి అకట్టుకున్నారు. బుల్లెట్ శాల్యూట్, ట్యాంక్ టాప్, డబుల్ జిమ్మీ, డెవిల్స్ డౌన్, లేడర్ శాల్యూట్, శత్రుజీత్, శ్రద్ధాంజలి, మెర్క్యూరీ పీక్, ఇన్ఫో వారియర్స్, లోటస్, హ్యూమన్ పిరమిడ్ విన్యాసాలతో అందరినీ అబ్బురపరిచారు. ఇక భారత వైమానికదళం చివరి ఘట్టంగా గగనతలంలో వివిధ భంగిమల్లో అత్యంత సాహసోపేతమైన విన్యాసాలు చేశాయి. 40 విమానాలు, హెలికాప్టర్లు, 22 ఫైటర్ జెట్‌లు, 11 ట్రాన్స్‌పోర్ట్ ఎయిర్‌క్రాఫ్టులు, ఏడు హెలికాప్టర్లు చేసిన విన్యాసాలను ప్రేక్షకులు, అతిథులు ఊపిరిబిగబట్టి తిలకించారు. కర్తవ్యపథ్ మార్గంలో భారత హెలికాప్టర్లు పూలవర్షం కురిపించి ఈ వేడుకకు సరికొత్త అందాలను తీర్చిదిద్దింది.

**ప్రధానమంత్రి 'సఫా':** కర్తవ్యపథ్‌కు హాజరైన ప్రధానమంత్రి నరేంద్రమోదీ, రక్షణమంత్రి రాజ్‌నాథ్ సింగ్‌లు పక్కపక్కనే ఆశీనులై గణతంత్ర వేడులకు ఆసాంతం తిలకించారు. వారితోపాటు కేంద్రమంత్రులు, దేశ అత్యున్నత సైనికరంగ ప్రముఖులు, విదేశీ దౌత్యవేత్తలు, సీనియర్ అధికారులు పెద్దసంఖ్యలో వచ్చి ఈ వేడుకలను తిలకించి కరతాళ ధ్వనులు చేశారు. గుజరాత్‌కు చెందిన సాంస్కృతిక శకటం కనిపించగానే మోదీ ఆనందంతో అదేపనిగా వారికి చేతులు ఊపి అభివాదం చేస్తూ ఉల్లాసపరిచారు. ఈ వేడుకల్లో ప్రధానమంత్రి ధరించిన తలపాగా కూడా ఆకర్షణగా మారింది. ఎరుపు–పసుపురంగుల్లో ఉన్న రాజస్థానీ సంప్రదాయాన్ని చాటిచెప్పే సఫా తలపాగా ధరించి ఆయన వేడుకల్లో పాల్గొన్నారు.ఉపరాష్ట్రపతి జగదీప్ ధన్‌కర్, రక్షణదళాల ప్రధానాధిపతి జనరల్ అనిల్ చౌహాన్, నావికాదళాధిపతి అడ్మిరల దినేశ్ కె.త్రిపాఠీ, వైమానికదళాధిపతి ఎయిర్ చీఫ్ మార్షల్ ఎ.పి.సింగ్, ఆర్మీ చీఫ్ జనరల్ ఉపేంద్ర ద్వివేదీ తదితర ప్రముఖులు హాజరయ్యారు.

**కర్తవ్యపథ్‌లో తొలిసారి అనేక ఈవెంట్లు :** కర్తవ్యపథ్‌లో జరిగిన 76వ గణతంత్ర వేడుకల్లో మొట్టమొదటిసారి అనేక ఈవెంట్లు ప్రేక్షకుల ముందుకు వచ్చాయి. ప్రాలే బాలిస్టిక్ క్షిపణిని మొదటిసారి త్రివిధ దళాల శకటం ద్వారా ఈ వేడుకల్లో ప్రదర్శించారు. సైనిక, వాయుసేనలకు దీని సేవలు ఉపయోగపడతాయి. వేగంగా కదిలే మోటార్ బైక్‌పై అమర్చిన 12 అడుగుల ఎత్తుగల నిచ్చెనపై నిలబడిన భారత తొలి మహిళా ఆర్మీ ఆఫీసర్ కెప్టెన్ డింపుల్ సింగ్ భాటి రాష్ట్రపతి ద్రౌపదీముర్ముకు గౌరవ వందనం చేశారు. తొలి మహిళా ఆర్మీ అధికారిగా డింపుల్ సింగ్ భాటి ప్రపంచ రికార్డు సృష్టించారు. డేర్ డెవిల్స్ విన్యాసాలలో భాగంగా ఎంతో సాహసంతో ఆమె కదిలే మోటార్ బైక్‌పై ఉన్న నిచ్చెనపై నిలబడి రాష్ట్రపతికి గౌరవ వందనం చేశారు. అదేవిధంగా త్రివిధ దళాలు తమ ఉమ్మడి పని తీరును చాటి చెబుతూ మొదటిసారి ఒక రంగు రంగుల శకటాన్ని ప్రదర్శించాయి. యుద్ధరంగంలో జరిగే ఘటాన్ని వారు ఈ శకటంపై కృత్రింగా సృష్టించి కర్తవ్యపథ్‌లో ప్రదర్శించారు. భూతలం, గగనతలం, జలమార్గాలలో యుద్ధ రీతుల సమన్వయాన్ని ప్రదర్శించారు. దేశీయ అర్జున్ యుద్ధ శకటం, తేజస్ ఫైటర్ ఎయిర్ క్రాఫ్ట్, అడ్వాన్స్‌డ్ లైట్ హెలికాప్ట ర్లు ఇందులో పాల్గొన్నాయి. సంజయ్ పేరుతో యుద్ధరంగ నిఘా వ్యవస్థను మొదటిసారి ప్రదర్శించారు. ఇండోనేసియా మార్చింగ్ బృందం మొదటిసారి మనవేడుకల్లో పాల్గొంది.భగవాన్ బిర్సాముం డా 150వ జయంతి వేడుకల సందర్భంగా మొదటిసారి 5,000 మంది జానపద, గిరిజన కళాకారు లు 45 రకాల నృత్యరీతులను ప్రదర్శించారు. 11 నిమిషాలపాటు "జయతి జయ మా మహాభార తం...'" అనే పేరుతో సంగీత నాటక అకాడమీ ఒక ప్రదర్శన చేసింది.







# ఏప్రిల్ 1నుండి 'ఏకీకృత పెన్షన్ పథకం'

### రాష్ట్ర ప్రభుత్వాలకూ...యుపిఎస్ అమలు 'ఛాన్స్'

### ప్రస్తుత 'జాతీయ పెన్షన్ సిస్టమ్' కంటే మెరుగ్గా 'యుపిఎస్'రూపకల్పన

**న్యూఢిల్లీ :** ప్రస్తుతం ఉన్నటువంటి నేషనల్ పెన్షన్ సిస్టమ్ (ఎన్‌పిఎస్)ను మెరుగుపర్చిన ఏకీకృత పెన్షన్ స్కీమ్ (యూనిఫైడ్ పెన్షన్ స్కీమ్‌యు పి ఎస్) ఏప్రిల్ 1 వతేదీ నుంచి అమలులోకి రానున్నది. ఈ మేరకు దీనికి సంబంధించి ప్రభుత్వం ఒక నోటిఫికేషన్‌ను శనివారంనాడు విడుదల చేసింది. ఏకీకృత పెన్షన్ పథకాన్ని ఎంచుకున్న వారు ఇక జాతీయ పెన్షన్ విధానంలోకి వెళ్లలేరని తెలియజేసింది. రాష్ట్ర ప్రభుత్వాలు కూడా యుపిఎస్‌ను అమలుచేసుకోవచ్చు.2024 మార్చి 31 నాటికి 26 లక్షల మంది కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులు, 66లక్షల మంది రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులు ఈ జాతీయ పెన్షన్ సిస్టమ్‌కు కంట్రిబ్యూషన్స్ ఇస్తున్నారు. కాగా, రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులకు రూ.9లక్షల కోట్లు జాతీయ పెన్షన్ సిస్టమ్ కింద రూ.11.7లక్షల కోట్లు ఖాతాల కింద ఉన్నాయి. ఏకీకృత పెన్షన్ పథకం వర్తించబడేందుకు ఉద్యోగి పదవీ విరమణకు ముందు కనీసం 25సంవత్సరాల సర్వీసు పూర్తి అయ్యి ఉండాలి. 12నెలవారీ సగటు బేసిక్ పేలో 50శాతం నెలవారీ చెల్లింపుకు గ్యారంటీ ఇస్తుంది. ఇది తక్కు వ ఉన్నవారికి కనీసం నెలవారీ పెన్షన్ రూ.10,000 గ్యారంటీ ఇస్తుంది. 10సంవత్సరాలు లేదా అంత కంటే ఎక్కువ సర్వీస్‌తో కానీ 25సంవత్సరాల కంటే అధిక సర్వీస్ పూర్తిచేసిన వారు కనీసం 25సంవత్సరాల తర్వాత వారు వాలంటరీ రిటైర్డ్‌మెంట్ విషయంలో, ఉద్యోగి సర్వీస్‌లో కొనసాగితే పదవీవిరమణ పొందిన తేదీ నుండి గ్యారంటీ ఇవ్వబడిన చెల్లింపు ప్రారంభం అవుతుంది. పెన్షనర్ మరణించిన సందర్భంలో, పంపిణీ చేయబడిన పెన్షన్ మొత్తంలో 60శాతాన్ని, ఆ మరణించిన పెన్షనర్ కు చెందిన కుటుంబానికి లభిస్తుంది. అయితే పెన్షన్ ద్రవ్యోల్బణానికి అనుగుణంగా ఉంటుంది. అంటే దాని అర్థం డియర్‌నెస్ రిలీఫ్ సహా ఆ చెల్లింపు ఉంటుంది. యుపిఎస్‌లో ఉద్యోగి కంట్రిబ్యూషన్‌తో, కేంద్ర ప్రభుత్వ సహకారంతో వ్యక్తిగత కార్పస్, ఈ రెండు ఫండ్స్ ఉంటాయి. అదనంగా కేంద్ర ప్రభుత్వ సహకారంతో పూల్ కార్పస్, ఉద్యోగుల కంట్రిబ్యూషన్ బేసిక్ పేలో 10శాతం, డిఎ కలిపి ఉంటుంది. ప్రభుత్వం దానిని సరిపోలుస్తూ దానికి అదనపు మొత్తంగా వ్యక్తిగత కార్పస్‌ను ఎంచుకున్న వారందరికీ బేసిక్‌పేతో పాటు డిఎలో 8.5శాతం అంచనా వేయబడిన కేటాయింపు చేస్తుంది.

# డిమాండ్ల సాధనకు రైతు సంఘాల ట్రాక్టర్ ర్యాలీ

**హోషియార్‌పూర్/చండీగఢ్ :** సంయుక్త్ కిసాన్ మోర్చా (ఎస్‌కెఎం) బ్యానర్ కింద వివిధ సంఘాలకు చెందిన రైతులు ఆదివారం పంజాబ్‌లోని అనేక ప్రదేశాలలో ట్రాక్టర్ ర్యాలీ నిర్వహించారు. స్వామినాథన్ కమిటీ ఇచ్చిన సి2 ప్లస్ 50 శాతం ఫార్ములా ఆధారంగా కనీస మద్దతు ధర (ఎంఎస్‌పి)పై చట్టపరమైన హామీ, రైతులు, వ్యవసాయ కార్మికులకు సమగ్ర రుణ మాఫీ పథకం, విద్యుత్ ప్రైవేటీకరణ చేయకూడదు, వ్యవసాయ మార్కెటింగ్‌పై జాతీయ విధాన చట్రాన్ని ఉపసంహరించుకోవడం, రుణ మాఫీ వంటి డిమాండ్లు అమలు చేయాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశాయి. రైతుల డిమాండ్ల అమలుకు సీనియర్ ఎస్‌కెఎం నాయకులతో సహా వందలాది మంది రైతులు ట్రాక్టర్ ర్యాలీలో పాల్గొన్నారు. కొన్ని చోట్ల రైతుల ట్రాక్టర్లపై నల్ల జెండాలు ప్రముఖంగా ప్రదర్శించారు. జనవరి 26, గణతంత్ర దినోత్సవం రోజున దేశవ్యాప్తంగా జిల్లా/సబ్‌డివిజన్ స్థాయిలో ట్రాక్టర్/మోటార్ సైకిల్ ర్యాలీలు నిర్వహించాలని ఎస్‌కెఎం రైతులకు పిలుపునిచ్చింది. పెండింగ్‌లో ఉన్న అన్ని డిమాండ్లను సాధించడానికి 2020–21 ఢిల్లీ సరిహద్దుల్లో జరిగిన చారిత్రాత్మక రైతుల పోరాటం కంటే పెద్ద ఎత్తున దేశవ్యాప్తంగా ఫోరాటం చేసేలా ప్రణాళికులు సిద్ధం చేస్తున్నామని ఎస్‌కెఎం ఇటీవలి ప్రకటనలో తెలిపింది. మరోవైపు, ట్రాక్టర్ల ర్యాలీలో పిలుపులో భాగంగా గత 11 నెలలుగా ఖనౌరి, శంభు సరిహద్దు పాయింట్ల వద్ద కొనసాగుతున్న రైతుల నిరసనకు నాయకత్వం వహిస్తున్న ఎస్‌కెఎం (నాన్‌పొలిటికల్)తో పాటు కిసాన్ మజ్దూర్ మోర్చా (కెఎంఎం) రాష్ట్రంలోని వివిధ ప్రదేశాలలో నిరసన ప్రదర్శనలు నిర్వహించింది. ఈ రైతు సంఘాలకు చెందిన రైతులు కార్పొరేట్ యాజమాన్యంలోని పెద్ద షాపింగ్



మాల్స్ వెలుపల తమ ట్రాక్టర్లను నిలిపివేశారు. కార్పొరేట్ సంస్థలతో అణగదొక్కబడుతున్న చిన్న వ్యాపారులు, వ్యాపారవేత్తలకు సంఘీభావం ప్రకటించడమే ఈ నిరసన లక్ష్యం అని కెఎంఎం నాయకులు తెలిపారు. రైతు నాయకుడు జగ్జిత్ సింగ్ డల్లేవాల్‌కు సంఘీభావం ప్రకటించడం కూడా దీని ఉద్దేశమని చెప్పారు. కాగా, వ్యవసాయ మంత్రిత్వ శాఖ సంయుక్త కార్యదర్శి ప్రియా రంజన్ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వ ఉన్నత స్థాయి ప్రతినిధి బృందం ఇటీవల ఫిబ్రవరి 14న చండీగఢ్‌లో జరగనున్న సమావేశంలో తమ డిమాండ్లను చర్చించడానికి ఎస్‌కెఎం (నాన్‌పొలిటికల్), కెఎంఎంలను చర్చలకు ఆహ్వానించింది. దీంతో ఎస్‌కెఎం (నాన్‌పొలిటికల్) సీనియర్ నాయకుడు జగ్జిత్ సింగ్ డల్లేవాల్ వైద్య సహాయం తీసుకున్నారు. అయనా రైతుల వివిధ డిమాండ్లపై నవంబర్ 26 నుండి ప్రారంభించిన నిరవధిక నిరాహార దీక్షను ఆయన విరమించలేదు. ట్రాక్టర్ ర్యాలీ సందర్భంగా పంజాబ్‌లోని మొహాలి, స్రమాలాలో విలేకరులతో సీనియర్ ఎస్‌కెఎం నాయకులు హరీందర్ సింగ్ లఖోవాల్, బల్బీర్ సింగ్ రాజేవాల్ మాట్లాడుతూ కేంద్రం తమ డిమాండ్లను అంగీకరించకపోతే, పెద్ద ఆందోళన చేపడతామని హెచ్చరించారు.

### జిఎస్ఎల్‌విఎఫ్ 15

# ఏకీకరణ పూర్తి

### 29న మరో ప్రయోగానికి సిద్ధం : ఇస్రో



బెంగళూరు : ఎన్‌విఎస్02 ఉపగ్రహంతో జిఎస్ఎల్‌విఎఫ్ 15 రాకెట్ సంలీనం పూర్తి అయిందని భారత అంతరిక్ష పరిశోధన సంస్థ (ఇస్రో) ఆదివారం వెల్లడించింది. దేశీయ క్రయోజెనిక్ దశతో జిఎస్ఎల్‌విఎఫ్ 15 రాకెట్ ఎన్‌విఎస్02 ఉపగ్రహంతో ఈ నెల 29న ప్రయోగానికి సిద్ధమైందని ఇస్రో తెలియజేసింది. శ్రీహరికోటలోని సతీష్ ధావన్ అంతరిక్ష కేంద్రం నుంచి ఇది 100వ ప్రయోగం. జిఎస్ఎల్‌విఎఫ్15 జియోసింక్రనస్ బదలీ కక్షలో ఎన్‌విఎస్02 ఉపగ్రహాన్ని ప్రవేశపెడుతుందని, సతీష్ ధావన్ అంతరిక్ష కేంద్రం రెండవ ప్రయోగ వేదిక నుంచి ప్రయోగం జరుగుతుందని ఇస్రో తెలిపింది. రెండవ తరం ఉపగ్రహాల్లో మొదటిదైన ఎన్‌విఎస్01న 2023 మే 29న జిఎస్ఎల్‌విఎఫ్12 రాకెట్ సాయంతో ప్రయోగించడమైంది.

# అట్టారీ–వాఘా సరిహద్దుల్లో ఘనంగా బీటింగ్ రీట్రీట్..



**చండీగఢ్ :** భారత 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలను పురస్కరించుకుని పంజాబ్ రాష్ట్రం అమృత్‌సర్‌లోని అట్టారీవాఘా సరిహద్దు ల్లో భారత సైని కు లు ఘనంగా బీటింగ్ రీట్రీట్ కార్యక్రమం నిర్వహించారు. ప్రతి ఏడాది జన వరి 26 న బిఎస్ఎఫ్ జవాన్‌లు బీటింగ్ రీట్రీట్ నిర్వహించడం ఆనవాయితీగా వస్తున్నది. ఈ సందర్భంగా ఆర్మీ జవాన్‌లు వివిధ విన్యాసాలను ప్రదర్శిస్తారు. అట్టారీవాఘా సరిహద్దు భారత్–పాకిస్థాన్ దేశాలకు సరిహద్దు. ప్రతి ఏడాది ఆగస్టు 15, జనవరి 26న భారత సైనికులు సరిహద్దును ఓపెన్ చేస్తారు. భారత్–పాకిస్థాన్ సైనికులు ఒకరినొకరు శుభాకాంక్షలు తెలియచేసుకుం టా రు. అనంతరం బిఎస్ఎఫ్ జవాన్‌లు వివిధ విన్యాసాలను ప్రదర్శిస్తారు. ఏ టా ఈ బీటింగ్ రీట్రీట్‌ను వీక్షించేందుకు పంజాబ్ నుంచి జనం భారీగా తరలి వస్తారు.

### రాజ్యాంగంలోని ప్రతి పవిత్ర సిద్ధాంతాన్ని

# నిరంకుశ పాలన ముక్కలు చేస్తోంది

### కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే విమర్శ

**న్యూఢిల్లీ/బెంగళూరు :** బిజెపి నేతృత్వంలోని కేంద్రంపై కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే ఆదివారం తీవ్ర విమర్శలు చేశారు. గత 10 సంవత్సరాలుగా మత ఛాందసవాదంలో మునిగిపోయిన ద్వేషపూరిత ఎజెండా సమాజాన్ని విభజించడానికి ప్రయత్నిస్తోందన్నారు. రాజ్యాంగంలోని ప్రతి పవిత్ర సిద్ధాంతాన్ని 'నిరంకుశ పాలన' ముక్కలుగా నరికివేస్తోందని ఆరోపించారు. అణగారిన యువతను 'జాతీయవాదం', 'మతపరమైన ఆధిపత్యం' జెండాను మోసేలా చేయడం ద్వారా పాలక బిజెపి నకిలీ జాతీయవాదాన్ని ఆచరిస్తోందని విమర్శించారు. యువత ఉపాధి పొందడానికి ఏ విధమైన చర్యలు చేపట్టలేదన్నారు. ఏమీ చేయలేదని ఆయన పేర్కొన్నారు. 76వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా దేశానికి ఖర్గే సందేశమనిచ్చారు. న్యాయం, స్వేచ్ఛ, సమానత్వం, సోదరభావం అనే రాజ్యాంగంలోని ఆలోచనలు, ఆదర్శాలను ప్రజలు కాపాడి, రక్షించాల్సిన సమయం ఆసన్నమైందన్నారు. మన వ్యవస్థాపకుల ప్రతిపాదిత విలువలను నిలబెట్టుకోవాలని, రాజ్యాంగాన్ని రక్షించడానికి ప్రతి ఒక్కరూ త్యాగం చేయడానికి సిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు. ఇదే మన పూర్వీకులకు ఇచ్చే నిజమైన నివాళి అవుతుందని ఖర్గే పేర్కొన్నారు. దేశంలో రాజ్యాంగంపై తరుచూ దాడులు జరగడాన్ని ప్రతిబింబించే సమయం ఆ సన్నమైందన్నారు. దశాబ్దాలుగా జాగ్రత్తగా నిర్మించిన భారత దేశ సంస్థలను పాలక పార్టీ నిరంతరం దిగజార్చుతోందని కాంగ్రెస్ చీఫ్ ఆరోపించారు. స్వయంప్రతిపత్తి సంస్థలలో రాజకీయ జోక్యం ఒక ప్రమాణంగా మారిందన్నారు. సమాఖ్యవాదం ప్రతిరోజూ అణగదొక్కబడుతోందని, ప్రతిపక్ష పాలిత రాష్ట్రాల హక్కులు హరించబడుతున్నాయన్నారు. పాలక ప్రభుత్వం నిరంకుశ ధోరణి కారణంగా పార్లమెంటు పనితీరులో భారీ వెనకబాటుతనం కనిపిస్తోందని ఆరోపించారు. విశ్వవిద్యాలయాలు, స్వయం పాలన సంస్థలు నిరంతరం చొరబాటుకు గురవుతున్నాయని పేర్కొన్నారు. మీడియాలో ఎక్కువ భాగం పాలక పార్టీకి ప్రచార సాధనంగా మారిందని ఆవేదన వ్యక్తం చేశారు. విపక్ష నాయకులను వేటాడి అసమ్మతిని గొంతు నొక్కడం అధికారంలో ఉన్నవారి ఏకైక విధానంగా మారిందని, గత దశాబ్దంలో, మతపరమైన మౌలికవాదంలో మునిగిపోయిన దుర్మార్గపు, ద్వేషపూరిత ఎజెండా మన సమాజాన్ని విభజించడానికి ప్రయత్నించిందని ఖర్గే ఆరోపించారు. మైనారిటీలను లక్ష్యంగా చేసుకుంటున్నారని, లౌకికవాదులను 'గోబెల్సియన్ ప్రచారం' అనే రంగుతో మసకబారిస్తున్నారని ఆయన పేర్కొన్నారు. బలహీన వర్గాలైన షెడ్యూల్డ్ కులాలు (ఎస్సీలు), షెడ్యూల్డ్ తెగలు (ఎస్టీలు), ఇతర వెనుకబడిన తరగతులు (ఓబీసీలు), పేదలు, మైనారిటీలను రెండవ తరగతి పౌరులుగా చూస్తున్నారని ఆయన అన్నారు. మణిపూర్ 21 నెలలుగా మండుతున్నప్పటికీ అధికారంలో ఉన్న వారిలో జవాబుదారీతనం కొరవడిందన్నారు. ఆర్థిక అసమానతలు భయానక స్థాయికి విస్తరించాయని కూడా ఆయన అన్నారు. మోసపూరిత బిలియనీర్ స్నేహితులకు దేశంలోని విలువైన వనరులను అప్పగిస్తున్నారని ఆరోపించారు. 'భిన్నత్వంలో ఏకత్వం'ను విశ్వసించే 140 కోట్ల మంది విభిన్న ప్రజలపై 'ఒక దేశం, ఒక పార్టీ'ని రుద్దే స్వాభావిక ధోరణ కనబడుతోందన్నారు. కాగా, 'దేశ ప్రజలకు



మరోసారి గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు. జై బా పు, జై భీమ్, జై సంవిధాన్' అని ఆయన దేశ ప్రజలకు తన సందేశంలో అన్నారు.

**దేశ స్వాతంత్ర్యం కోసం బీజేపీ చేసిందేమీ లేదు: ఖర్గే**

దేశ స్వాతంత్ర్యం కోసం కానీ, ఆర్థిక, సామాజిక వృద్ధి కోసం కానీ బిజెపి చేసిందేమీ లేదని కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే అన్నారు. ఆ పార్టీ అన్ని రాజ్యాంగ విలువలను తుంగలోకి తొక్కిందని విమర్శించారు. రిపబ్లిక్ డే సందర్భంగా కర్ణాటక ప్రదేశ్ కాంగ్రెస్ కార్యాలయంలో త్రివర్ణ పతాకా విష్కరణ అనంతరం కాంగ్రెస్ కాంగ్రెస్ కార్యకర్తలను ఉద్దేశించి ఖర్గే మాట్లాడుతూ, ఇండియాకు స్వాంతంత్ర్యం తెచ్చిందీ, దేశ ఐక్యత కోసం పోరాటం సాగించిందీ కాంగ్రెస్ పార్టీయేనని అన్నారు. 'ఇటీవల పలువురు నేతలు ముఖ్యంగా కేంద్ర హోం మంత్రి అమిత్‌షా రాజ్యాంగాన్ని అవమానించిన తీరు బాధాకరం. భారత రాజ్యాంగ నిర్మాతపై దిగజారుడు వ్యాఖ్యలు చేశారు. అప్పుడు నేను పార్లమెంటులోనే ఉన్నాను. మీరు అంబేద్కర్ నామ జపం చేస్తున్నారు..భగవంతుడి జపం చేస్తే స్వర్గంలో చోటైనా దక్కుతుందని అమిత్‌షా మాట్లాడారు. వీళ్లు దేశ స్వాంతత్రానికి గానీ, ఆర్థిక, సామాజిక వృద్ధి కోసం చేసిందేమీ లేదు'' అని ఖర్గే అన్నారు.



## గూడులేని ప్రతి ఒక్కరికీ ఇల్లు

### నకిరేకల్ శాసనసభ్యులు వేముల వీరేశం

**ప్రజాపక్షం/చిట్యాల:** పైలట్ ప్రాజెక్ట్‌గా ఎన్నికైన నల్లగొండ జిల్లా చిట్యాల మండలం వట్టిమర్తి గ్రామంలో గూడు లేని ప్రతి ఒక్కరు ఇందిరమ్మ ఇల్లు లబ్ధి పొందుతారని నకిరేకల్ శాసనసభ్యులు వేముల వీరేశం అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఆదివారం నుండి ప్రారంభించ తలపెట్టిన ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రైతు భరోసా పథకాలను ఆయన వట్టిమర్తి గ్రామంలో ప్రారంభించిన సందర్భంగా మాట్లాడుతూ వట్టిమర్తి గ్రామంలో అర్హత కలిగిన ప్రతి వారు ప్రభుత్వ పథకాల లబ్ధి పొందుతారన్నారు. ఇందిరమ్మ ఇండ్లతో పాటు మిగతా పథకాల విషయంలో కూడా ఏ ఒక్కరికి అన్యాయం జరగకుండా చూసే బాధ్యత తనదేనని వీరేశం భరోసా ఇచ్చారు. ఈ సందర్భంగా పథకాల లబ్ధిదారులకు మంజూరు పత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ కృష్ణానాయక్, ఎంపిడివో ఎస్‌పి జయలక్ష్మి , మార్కెట్ కమిటి చైర్మన్ నర్రా వినోదమోహన్‌రెడ్డి, కాంగ్రెస్ నాయకులు గుడిపాటి లక్ష్మి నర్సింహ్మా, కాటం వెంకటేశం, నరేష్ పాల్గొన్నారు.

## పేదోడి కళ్లల్లో ఆనందమే లక్ష్యం

### తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేల్



**ప్రజాపక్షం/నూతనకల్:** ప్రతి పేదవాడి కళ్ళలో ఆనందం నింపడమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం పని చేస్తుందని తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేల్ అన్నారు. ఆదివారం మండలంలోని బిక్క హేమ్లాతండ గ్రామంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన రైతు భరోసా, ఇందిరమ్మ ఇండ్లు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, నూతన రేషన్ కార్డుల లబ్దిదారులకు మంజూరు పత్రాలను పంపిణీ చేశారు. బిక్క హేమ్లాతండ గ్రామ పంచాయతీలో రైతు భరోసా పథకానికి 439 మంది, ఇందిరమ్మ ఆత్మీయ భరోసాకు 56 మంది, రేషన్ కార్డులు 65, ఇందిరమ్మ ఇండ్లు 111 మంది లబ్దిదారులు ఎంపిక చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో తుంగతుర్తి మార్కెట్ కమిటీ చైర్మన్ తిగల గిరిధర్ రెడ్డి, పిఏసిఎస్ చైర్మన్ నాగం జయసుధా సుధాకర్ రెడ్డి, మండల ప్రత్యేక అధికారి బాలు, తహసీల్దార్ శ్రీనివాసరావు, ఎపిడిఓ సునీత పాల్గొన్నారు.

## వ్యవసాయ యోగ్యమైన భూములన్నింటికీ రైతు భరోసా...

### దేవరకొండ ఎంఎల్ఎ బాలునాయక్



**ప్రజాపక్షం/దేవరకొండ :** మండల పరిధిలోని మైనంపల్లి గ్రామంలో నిర్వహించిన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజా పాలన సంక్షేమ పథకాలు రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డుల పథకాలను ప్రారంభించి మంజూరు పత్రాలను లబ్ధిదారులకు పంపిణి చేసిన దేవరకొండ ఎంఎల్‌ఏ నేనావత్ బాలునాయక్. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతు భరోసా పథకం ద్వారా ప్రస్తుతం ఉన్న 10వేలను 12వేలకు పెంచడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో దేవరకొండ ఆర్డివో రమణారెడ్డి, ప్రత్యేక అధికారి శ్రీలక్ష్మీ , ఎంపిడివో డేనియల్, తహశీల్దార్ సంతోష్‌కిరణ్, పార్లమెంట్ కో ఆర్డినేటర్ సిరాజ్‌ఖాన్, వెంకటయ్య పాల్గొన్నారు.

## లబ్ధిదారులకు సంక్షేమ పథకాలు

### ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి



**ప్రజాపక్షం/ మిర్యాలగూడ:** నియోజకవర్గంలోని ప్రతి లబ్ధిదారుడికి ప్రభుత్వ సంక్షేమ పథకాలను అందిస్తామని ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి అన్నారు. ఆదివారం 76వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా మండలంలోని రుద్రారం గ్రామంలో ప్రభుత్వం నూతనంగా ప్రవేశపెట్టిన ఇందిరమ్మ ఇండ్లు, రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రేషన్‌కార్డుల పంపిణి కార్యక్రమంలో భాగంగా లబ్ధిదారులకు ప్రొసిడింగ్స్ పత్రాలను ఆయన అందచేసి మాట్లాడారు. జాబితాలో పేర్లు లేవని ఎవరూ ఆందోళన చెందకుండా తిరిగి దరఖాస్తు చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో సబ్ కలెక్టర్ నారాయణ్‌అమిత్, అధికారులు, నాయకులు, లబ్ధిదారులు పాల్గొన్నార.

## గణతంత్ర దినోత్సవ వేడుకలు

**ప్రజాపక్షం/ ఎర్రవల్లి :** ఎర్రవల్లి శ్రీ సరస్వతి ఇంటర్నేషనల్ (సిబిఎస్ఈ) స్కూల్ నందు 76 వ గణతంత్ర దనోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగినది. ఈ సందర్భంగా మొదటగా పాఠశాల చైర్మన్ వీర గోవర్ధన్ రెడ్డి జాతీయ త్రివర్ణ పతాకాన్ని ఎగరవేశారు. ఆయన మాట్లాడుతూ భారతదేశానికి 1947 వ సంవత్సరం స్వతంత్రం వచ్చిన తర్వాత భారతదేశానికి అన్ని హక్కులు కల్పించుకోవడం కోసం భారత రాజ్యాంగం అవసరం కనుక రాజ్యాంగం రాయడం కొరకు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కృషి ఎంతైనా ఉంది అంటూ విద్యార్థులకు తెలియపరిచారు. అనంతరం చదువులలో, ఆటలలో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో పాఠశాల చైర్మన్ వీర గోవర్ధన్ రెడ్డి, డైరెక్టర్ శ్రీ వీర శ్రీనివాస్ రెడ్డి, కరస్పాండెంట్ మధులికరెడ్డి, ప్రిన్సిపాల్ నందిని కేని, అధ్యాపక బృందం విద్యార్థులు పాల్గొన్నారు.




# ప్రజాపాలనలో యాదాద్రి పురోగతి

### గణతంత్ర వేడుకల్లో జిల్లా కలెక్టర్ హన్మంతరావు

### కార్యక్రమానికి హాజరైన ఎమ్మెల్యేలు బీర్ల, కుంభం




**ప్రజాపక్షం/ యాదాద్రి భువనగిరి ప్రతినిధి :** ప్రజా పాలనలో జిల్లా అన్ని రంగాల్లో పురోగతి సాధిస్తున్నదని యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హన్మంతరావు అన్నారు. ఇందిరమ్మ రాజ్యంలోని ప్రజా ప్రభుత్వ అమలు చేస్తున్న సంక్షేమ పథకాలతో ప్రజల జీవితాల్లో వెలుగులు విరజిమ్ముతున్నాయని చెప్పారు. 76వ భారత గణతంత్ర దినోత్సవ వేడుకలను ఆదివారం భువనగిరి పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో ఘనంగా నిర్వహించారు. జిల్లా కలెక్టర్ హనుమంతరావు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. డీసీపీ రాజేష్ చంద్రతో కలిసి పోలీసుల గౌరవ వందనం స్వీకరించారు. ఈ కార్యక్రమానికి అతిథిలుగా ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య, భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి హాజరయ్యారు. ఈసందర్భంగా జిల్లా ప్రగతి గురించి కలెక్టర్ వివరించారు. ప్రజా పాలన సేవా కేంద్రాలకు వచ్చిన 45 వేల 68 దరఖాస్తుల వివరాలను పరిశీలించి అర్హులను ఎంపిక చేయనున్నట్టు వెల్లడించారు. జిల్లాలో 2024/25 సంవత్సరము రైతు భరోసా పథకం కొరకు ప్రతి గ్రామములో వ్యవసాయ మరియు రెవిన్యూ శాఖ ద్వారా సాగుకు యోగ్యమైన భూములను గుర్తించి రైతు భరోసా పోర్టల్ లో పొందుపరిచామన్నారు. ఈ ఆర్థిక సంవత్సరంలో 45 సదరం క్యాంపులను నిర్వహించి, అర్హులైన 890 మంది దివ్యాంగులకు సర్టిఫికెట్స్ అందజేశామని వెల్లడించారు. ఈ ఏడాది జిల్లాలో 248 టీచర్, 142 గ్రూప్4 ఉద్యోగాలు, 108 గురుకుల అధ్యాపకులను భర్తీ చేశామన్నారు. జిల్లాలో అన్ని గ్రామపంచాయితీలలో మరియు 6 మున్సిపాలిటీలలో (సాంఘిక, విద్య,ఆర్థిక, ఉద్యోగ, రాజకీయ మరియు కుల సర్వే) 2 లక్షల 60 వేల 766 కుటుంబాలను విజయవంతంగా సర్వే నిర్వహించి డేటా కంప్యుటరీకరణ చేశామన్నారు. రాజీవ్ ఆరోగ్య శ్రీ పథకం ద్వారా జిల్లాలో 13 వేల 415 మందికి శస్త్ర చికిత్సలకు 32 కోట్ల 75 లక్షల రూపాయలు వెచ్చించినట్టు చెప్పారు. 4 వేల 292 ఎకరాలలో ఆయిల్ ఫామ్ సాగుకు రూ.7 కోట్ల 29 లక్షలు సబ్సిడీ మంజూరైందన్నారు. బునాది గాని కాలువ పనులకు 266 కోట్ల 65 లక్షల రూపాయలతో పరిపాలన అనుమతి వచ్చిందని, దీని ద్వారా 14 వేల 575 ఎకరాల నూతన ఆయకట్టు సాగులోకి వస్తుందన్నారు. ప్రభుత్వ పాఠశాలలో మౌళిక సదుపాయాలు త్రాగు నీటి వసతి, టాయిలెట్స్ నిర్వహణ పరిశుభ్రత కొరకు అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీల ద్వారా 558 పాఠశాలలో 1929 పనులకు రూ. 23 కోట్ల 81 లక్షల రూపాయలు మంజూరైనాయని, 1910 పనులు పూర్తి చేశామని చెప్పారు. టీఎస్ ఐపాస్ ద్వారా జనవరి 2024 నుండి ఇప్పటి వరకు రూ. 198 కోట్ల 83 లక్షల పెట్టుబడితో 85 పరిశ్రమలకు అనుమతులు మంజూరైనాయని, ఈ పరిశ్రమల ద్వారా 1464 మందికి ఉపాధి అవకాశాలు కల్పించామన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మహిళా అభివృద్ధి సంస్థ చైర్మన్ బండ్రు శోభారాణి, అడిషనల్ కలెక్టర్లు వీరారెడ్డి, గంగాధర్, ఏసీపీ రాహుల్ రెడ్డి, ఆర్డీవో కృష్ణా రెడ్డి, మున్సిపల్ చైర్మెన్ పోతంశెట్టి వెంకటేశ్వర్లు తదతరులు పాల్గొన్నారు.



## వలసలు నివారించలేని ప్రభుత్వాలు తక్షణమే గద్దె దిగాలి : శ్రీనివాసరావు

**ప్రజాపక్షం/కోదాడ:** జాతీయ స్థాయిలో వలస కార్మికుల సమస్యలు పరిష్కరించాలని, వలసలు నివారించలేని ప్రభుత్వాలు తక్షణమే గద్దె దిగాలని ఎఐటియుసి జాతీయ కౌన్సిల్ సభ్యులు మేకల శ్రీనివాసరావు ప్రభుత్వాలను డిమాండ్ చేశారు. ఈనెల 25, 26 తేదీల్లో కేరళ రాష్ట్రం కొట్టాయంలో జరుగుతున్న వర్క్‌షాపులో తెలంగాణ రాష్ట్రం నుండి ముగ్గురు ప్రతినిధుల బృందం వెళ్లినట్లు తెలిపారు. ఈ బృందానికి మేకల శ్రీనివాసరావు అధ్యక్షతన వహించారు. ఈ సందర్భంగా ఆయ మాట్లాడుతూ వలస కార్మికుల సమస్యలు పరిష్కరించాలంటే వారికి పనిభద్రత, జీవిత భద్రత, రేషన్‌కార్డు, ఇల్లు, ఇంటి స్థలాలు, మంచినీరు వంటి సౌకర్యాలు కల్పించాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఏఐటియుసి జాతీయ ప్రధాన కార్యదర్శి అమరజీత్‌కౌర్ తో వలస కార్మికులపై చర్చలు జరిపారు. రానున్న రోజుల్లో తెలంగాణ రాష్ట్రంలో వలస కార్మికులు ఎదుర్కొంటున్న అనేక సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. వారి కుటుంబాలకు ఎఐటియుసి అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. ఈ ప్రతినిధుల్లో ఎస్ విలాస్‌వై మయ్య తదితరులు పాల్గొన్నారు.

## రైతు సమస్యల పరిష్కారానికి సంయుక్త కిసాన్ మోర్చా బైక్‌ర్యాలీ

**ప్రజాపక్షం/సూర్యాపేట టౌన్:** రైతు సమస్యలు పరిష్కరించాలని కోరుతూ సంయుక్త కిసాన్ మోర్చా (ఎస్‌కెఎం) ఆధ్వర్యంలో ఆదివారం సూర్యాపేట జిల్లా కేంద్రంలో బైక్ ర్యాలీని నిర్వహించారు. ఎఐకెఎంఎస్ జిల్లా కార్యదర్శి బొడ్డు శంకర్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో అఖిల భారత రైతు కూలీ సంఘం రాష్ట్ర సహా కార్యదర్శి మందారి డేవిడ్ కుమార్, రైతు సంఘం జిల్లా కార్యదర్శి దొడ్డ వెంకటయ్య, ఎంసిపిఐయు జిల్లా కార్యదర్శి ఎస్‌కె నజీర్‌లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం రైతు వ్యతిరేక విధానాలను అవలంభిస్తుందన్నారు. దీంతో రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. నూతన వ్యవసాయ మార్కెట్ పాలసీని తీసుకవచ్చారని దీన్ని రాష్ట్ర ప్రభుత్వాలు వ్యతిరేకిస్తూ అసెంబ్లీలో తీర్మానం చేసి కేంద్రానికి పంపాలని డిమాండ్ చేశారు. గత నవంబర్ 26 నుండి రైతాంగ సమస్యల పరిష్కారం కోసం జగ్జీత్ సింగ్ దల్లేవాల్ దీక్ష చేపట్టారని ఆయన ఆరోగ్యం క్షీణిస్తున్న ప్రభుత్వం పట్టించుకోకపోవడం సరైంది కాదన్నారు. తక్షణమే రైతు సంఘాలతో చర్చించి నిరాహార దీక్షను విరమింప చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఐఎఫ్‌టియు జిల్లా కార్యదర్శి గంట నాగయ్య, ఎఐటియుసి ప్రాంతీయ కార్యదర్శి ప్రభాకర్, నాయకులు నారాయణ వీరారెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, దంతాల రాంబాబు, బూర వెంకటేశ్వర్లు, లక్ష్మయ్య, సైదులు, ఉదయగిరి పాల్గొన్నారు.



# అర్హత ఉన్న లబ్ధిదారుడికీ ప్రయోజనమే లక్ష్యం

### రాష్ట్ర మహిళా, శిశు సంక్షేమ శాఖ కార్యదర్శి,ఉమ్మడి నల్లగొండ జిల్లా నోడల్ అధికారి అనితా రామచంద్రన్



**ప్రజాపక్షం/నల్లగొండ ప్రతినిధి :** రైతు భరోసా ,ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్ల కార్యక్రమాలు నిరంతరం కొనసాగుతాయని రాష్ట్ర మహిళా, శిశు సంక్షేమ శాఖ కార్యదర్శి,ఉమ్మడి నల్లగొండ జిల్లా నోడల్ అధికారి అనితా రామచంద్రన్ అన్నారు .రాష్ట్ర ప్రభుత్వం ఆదివారం నుండి రాష్ట్రవ్యాప్తంగా ప్రారంభించిన ఈ 4 పథకాల అమలులో భాగంగా ఆమె నల్లగొండ మండలం ,గుండ్లపల్లి గ్రామంలో ఈ 4 పథకాల కింద లబ్ధిదారులకు మంజూరు ఉత్తర్వులను అందజేశారు.(115) మంది లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇండ్లు, మంజూరు ఉత్తర్వులను అందజేయగా, (90) మందికి రేషన్ కార్డులు ,ఆత్మీయ భరోసా కిం( 12) మందికి, అలాగే రైతు భరోసా కింద (652 )మంది రైతులకు లబ్దిని చేకూర్చే పత్రాలను జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠితో కలిసి ఆమె అందజేశారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో నోడల్ అధికారి అనితా రామ చంద్రన్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్రవ్యాప్తంగా గణతంత్ర దినోత్సవం రోజున ఆదివారం అత్యంత అట్టహాసంగా పై నాలుగు పథకాలను అన్ని జిల్లాలలో ప్రారంభించడం జరిగిందన్నారు. గుండ్లపల్లి గ్రామంలో ఇండ్లు మంజూరు చేసిన 115 మంది లబ్దిదారులు త్వరగా ఇండ్లు నిర్మించుకోవాలన్నారు. అలాగే నిరుపేదలు, కార్డు లేనివారికి 90 మందికి గుండ్లపల్లిలో రేషన్ కార్డులు మంజూరు చేయడం జరిగిందన్నారు. జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి మాట్లాడుతూ పేదల కళ్ళల్లో ఆనందం కలిగినప్పుడే పండగని అన్నారు .ఇలాంటి పండుగ వాతావరణం గణతంత్ర దినోత్సవం రోజు రాష్ట్రవ్యాప్తంగా కలిగిందని, రాష్ట్ర ప్రభుత్వం రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్ల కింద నిరుపేదలకు లబ్ధి కలిగించడం సంతోషమని తెలిపారు.అదనపు కలెక్టర్ జే. శ్రీనివాస్, మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి, మండల ప్రత్యేక అధికారి డిఆర్డిఏ శేఖర్ రెడ్డి,మున్సిపల్ వైస్ చైర్మన్ అబ్బ గోని రమేష్ గౌడ్, జిల్లా అధికారులు ఈ కార్యక్రమానికి హాజరయ్యారు.

## ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించుకుందాం



**ప్రజాపక్షం/దేవరకొండ:** భారత రాజ్యాంగాన్ని ప్రజా స్వామ్యాన్ని పరిరక్షించుకుందాం అని అందుకోసం ప్రతి భారతీయుడు భారత రాజ్యాంగం పట్ల గౌరవంగా ఉండాలని సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పల్లా నర్సింహారెడ్డి అన్నారు. ఆదివారం 76వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా సిపిఐ దేవరకొండ పల్లా పర్వత్‌రెడ్డి భవన్‌లో భారత రాజ్యాంగ నిర్మాత డా. బిఆర్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం జాతీయ జెండాను నర్సింహారెడ్డి ఆవిష్కరించారు. అంబేద్కర్ రాజ్యాంగ విలువలు, ఫలాలు గణతంత్ర దినోత్సవ విశిష్టతను తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఐ పట్టణ కార్యదర్శి జూలూరు వెం కట్రాములు అధ్యక్షతన జరగగా సిపిఐ జిల్లా కౌన్సిల్ సభ్యులు, మండల కార్యదర్శులు పార్లపల్లి కేశవరెడ్డి, దేప సుదర్శన్‌రెడ్డి, నూనె రామస్వామి, విజేందర్‌రెడ్డి, పాండురంగారెడ్డి, ఆం జనేయులు, మండల కార్యవర్గ సభ్యులు రంగారెడ్డి, నీలా వెంకటయ్య, మైనోద్దీన్, మండల కౌన్సిల్ సభ్యులు పాల్గొన్నారు.

# అర్హులందరికీ సంక్షేమ పథకాలు : కలెక్టర్

**ప్రజాపక్షం/సూర్యాపేట ప్రతినిధి:** ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికి అందజేస్తామని జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ అన్నారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని పోలీస్ ఫరేడ్ గ్రౌండ్‌లో 76వ గణతంత్ర దినోత్సవ వేడుకల్లో జిల్లా ఎస్పి సన్ ప్రీత్ సింగ్‌తో కలిసి పోలీసుల గౌరవ వందనం స్వీకరించి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి జాతీయ గీతాన్ని ఆలపించారు. ఈ సందర్భంగా ఆయన ప్రజలను ఉద్దేశించి మాట్లాడుతూ ప్రపంచంలోనే గొప్ప సర్వ సత్తాక, సామ్యావాద, లౌకిక, ప్రజాస్వామ్య, గణతంత్ర దేశంగా భారతదేశాన్ని నిలుపుకునేందుకు డాక్టర్ బిఆర్ అంబేద్కర్ సారథ్యంలో రూపొందించిన భారత రాజ్యాంగం 1950 జనవరి 26న అమలులోకి వచ్చిందన్నారు. ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలో భాగంగా నేడు రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, కొత్త రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు పథకాలను అమలోకి తెచ్చిందన్నారు. ఈనెల 21 నుండి 24వరకు జరిగిన గ్రామ, వార్డు సభల్లో ప్రజలు సంక్షేమ పథకాలపై వివరించి ముందు దరఖాస్తు చేసుకొని వారి నుండి తిరిగి దరఖాస్తులు కూడా స్వీకరించడం జరిగిందన్నారు. ప్రభుత్వం నియోజకవర్గానికి 3500 ఇండ్లను మంజూరు చేసిందన్నారు. సూర్యాపేట జిల్లా వ్యాప్తంగా ప్రభుత్వ సంక్షేమ పథకాలు అమలుకు అధికారులు కృషి చేయడం జరుగుతుందని తెలిపారు. దీనికి ముందు ఆయా శాఖలు ప్రదర్శించిన శకటాలను పరిశీలించారు. చిన్నారుల నృత్యాలు ఆకట్టుకున్నాయి. వివిధ శాఖల్లో ఉత్తమ సేవలు అందించిన అధికారులకు ఆయన ప్రశంశా పత్రాలు అందజేశారు.ఈ కార్యక్రమంలో కోదాడ ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మవతి, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ వంగ వీటి రామారావు, అదనపు కలెక్టర్ పి రాంబాబు, అదనపు ఎస్పి జనార్ధన్ రెడ్డి, ఆర్‌డిఓ వేణుమాధవరావు, డిఆర్‌డిఎ పిడి వివి అప్పారావు, వ్యవసాయ శాఖ అధికారి శ్రీధర్ రెడ్డి, ఆయా శాఖల అధికారులు పాల్గొన్నారు.



## అలంపూర్ అభివృద్ధికి పాటుపడతా

### ఎమ్మెల్యే విజయుడు

**ప్రజాపక్షం/ఉండవెల్లి:** అలంపూర్ నియోజకవర్గాన్ని అన్ని రంగాల అభివృద్ధి కోసం పాటుపడతాయని స్థానిక ఎమ్మెల్యే విజయుడు అన్నారు. ఆదివారం అల్లంపూర్ చౌరస్తా ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. జాతీయ జెండా ఆవిష్కరణ అనంతరం విద్యార్థులకు నోటు పుస్తకాలు పెన్నులు తదితర వంటివి అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎమ్మెల్సీ చల్ల వెంకట్రామిరెడ్డి సహకారంతో వెనుకబడిన అలంపూరు అభివృద్ధి కోసం పాటుపడతాని తెలిపారు. అధికారులు గణతంత్ర వేడుకలను అన్ని ప్రభుత్వ కార్యాలయాలను జెండా ఆవిష్కరణ చేసి జాతీయ గీతాలతో కార్యక్రమాన్ని కొనసాగించారు. పథకాలను పంపిణీ చేసిన అధికారులు తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం నాలుగు పథకాలను లబ్ధిదారులకు అందజేశారు. ఎంపీడీవో తిరుపతి అన్న తాసిల్దార్ హరికృష్ణ వ్యవసాయ అధికార అనిత పంచాయతీ కార్యదర్శి జ్యోతి స్థానికులు పాల్గొన్నారు.

# ప్రజా భాగస్వామ్యంతోనే సమగ్రాభివృద్ధి

### గణతంత్ర దినోత్సవ వేడుకల్లో జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి

**ప్రజాపక్షం/నల్లగొండ ప్రతినిధి :** జిల్లాను అన్ని రంగాలలో అభివృద్ధి,నిర్మాణాత్మకంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు. 76 వ గణతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా నల్లగొండ జిల్లా కేంద్రం లో పోలీస్ పరేడ్ గ్రౌండ్ లో జాతీయ పతాకం ఆవిష్కరణ చేసి పోలీస్ గౌరవ వందనం స్వీకరించిన అనంతరం జిల్లా కలెక్టర్ ప్రసంగించారు. ప్రపంచంలోనే గొప్ప సామ్యవాద, లౌకిక, ప్రజాస్వామ్య, గణతంత్ర దేశంగా భారతదేశమును నిలుపుకునేందుకు భారతరత్న డా.బి.ఆర్. అంబేద్కర్ సారథ్యంలో భారత రాజ్యాంగాన్ని అమలులోకి తెచ్చుకోవడం జరిగిందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు జిల్లాలో క్షేత్రస్థాయిలో అమలుకోసం కృషి చేస్తున్నారన్నారు. జనవరి 21 నుంచి 24 వరకు ప్రజా పాలన గ్రామ,వార్డులలో సభలు నిర్వహించి ప్రజల నుండి దరఖాస్తు తీసుకోవడం జరిగిందని తెలిపారు. రైతు భరోసా జిల్లాలో ఇప్పటి వరకు 11లక్షల 90వేల 896 ఎకరాల భూమిని వ్యవసాయోగం భూమిగా గుర్తించడం జరిగిందన్నారు. అదేవిధంగా కొత్త రేషన్ కార్డులు లేని నిరుపేదలను గుర్తించి దరఖాస్తులను స్వీకరించి వాటిని పరిశీలనలో ఉంచడం జరిగిందని తెలిపారు. గృహ నిర్మాణం ప్రతి నియోజకవర్గానికి 3500 ఇండ్ల చొప్పున ఇల్లు లేని నిరుపేదలకు వారి సొంత స్థలం ఇల్లు నిర్మించుకు నేందుకు ప్రభుత్వం ఐదు లక్షలు ఆర్థిక సాయం చేయుటకు పథకాన్ని ప్రవేశపెట్టడం జరిగిందని జిల్లాలో 4,31831 మంది దరఖాస్తు చేసుకున్నారని వీటిని ప్రత్యేక మొబైల్ యాప్ ద్వారా పరిశీలించి 1,97,890 ప్రాథమిక దరఖాస్తుల జాబితాను రూపొందించి గ్రామ వార్డు సభలలో చదివి వినిపించడం జరిగిందన్నారు. రాష్ట్ర రోడ్డు ,భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకట్రెడ్డి ,జిల్లాలోని శాసనసభ్యులు, ప్రజలు ,ప్రజాప్రతినిధులు, అధికారులు, ప్రజలందరి సహకారంతో జిల్లా అభివృద్ధికి చర్యలు తీసుకుంటున్నామని ఆమె తెలిపారు.గణతంత్ర దినోత్సవ వేడుకల కార్యక్రమంలో జిల్లా ఎస్పీ శరత్చంద్ర పవర్ ,మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి ,అదనపు కలెక్టర్ జే. శ్రీనివాస్, ఆర్డిఓ వై. అశోక్ రెడ్డి పాల్గొన్నారు.



## భవన నిర్మాణ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి: పల్లా దేవేందర్ రెడ్డి

**ప్రజాపక్షం/ నల్లగొండ:** ఆన్‌లైన్ విధానం వల్ల భవననిర్మాణ కార్మికులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తక్షణమే వారి సమస్యలు పరిష్కరించాలని ఎఐటియుసి భవన నిర్మాణ కార్మిక సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ పల్లా దేవేందర్ రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదివారం నల్లగొండలోని ఎఐటియుసి జిల్లా కార్యాలయంలో గుండె రవి అధ్యక్షతన జరిగిన భవన నిర్మాణ కార్మికుల సమావేశంలో పల్లా దేవేందర్ రెడ్డి పాల్గొని మాట్లాడుతూ ఎన్నో పోరాటాలు చేసి సాధించుకున్న సంక్షేమ బోర్డు ఈరోజు సమస్యల నిలయముగా మారిందని ఆరోపించారు, గత ఆరు నెలలుగా కార్మికులకు డబ్బులు ఇవ్వడం లేదని ఆన్‌లైన్‌లో తీవ్రంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్నా పరిష్కరించడంలో లేబర్ డిపార్ట్మెంట్ వైఫల్యం చెందిందని అన్నారు, కార్మికులు రోజుల తరబడి లేబర్ కార్యాలయం చుట్టూ తిరగాల్సి వస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఆన్‌లైన్ అప్డేట్ పేరుతో గత ఆరు నెలలుగా కార్మికులను ఆఫీస్ చుట్టూ తిప్పుకుంటూ తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఆరోపించారు. కార్మిక సంక్షేమ బోర్డులో జమ కావాల్సిన సెస్సు సక్రమంగా వసూలు చేయకపోవడం వల్ల కార్మిక సంక్షేమ నిధులు పెరగడం లేదన్నారు. సంక్షేమ బోర్డులో కార్మిక సంఘాలకు ప్రాతినిథ్యం కల్పించాలని ప్రభుత్వాన్ని కోరారు మెడికల్ చెకప్ ల పేరుతో జరుగుతున్న ఆర్థిక దోపిడి పై సమగ్ర విచారణ జరిపించాలని కోరారు. ఏప్రిల్ లో శంషాబాద్ లో జరిగే రాష్ట్ర మహాసభ జయప్రదం చేయాలని ఆయన పిలుపునిచ్చారు ఫిబ్రవరి నెలలో మండల జిల్లా మహాసభలు పూర్తి చేయాలని కోరారు. ఈ సమావేశంలో ఏఐటీయూసీ జిల్లా ఉపాధ్యక్షులు కె ఎస్ రెడ్డి జిల్లా కోశాధికారి డి వెంకన్న భవనిర్మాణ కార్మిక సంఘం నల్లగొండ పట్టణ అధ్యక్షులు గుండె రవి కార్యదర్శి రేవెల్లి యాదయ్య కోశాధికారి. జి నరసింహ నాయకులు పుల్లారావు,యాదయ్య లింగయ్య,వెంకన్న, భాష అంజయ్య పాండు లింగయ్య ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు



## ప్రజాస్వామ్య పరిరక్షణకు పునరంకితమవుదాం : జమ్ముల



**ప్రజాపక్షం/ఖమ్మం :** ప్రజాస్వామ్య పరి రక్ష ణకు పునరంకితం కావాలని సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు జ మ్ముల జితేందర్‌రెడ్డి పిలుపునిచ్చారు. 76వ గణ తంత్ర దినోత్స వాన్ని పురస్కరించుకుని ఆదివారం సిపిఐ కార్యాలయంలో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర సమితి సభ్యులు ఎస్‌కె జానిమియా, కొండపర్తి గోవిందరావు, జిల్లా కార్యవర్గ సభ్యులు శింగు నర్సింహారావు, పోటు కళావతి, తాటి వెంకటేశ్వ రరావు, మిడికంటి వెంకటరెడ్డి, రావి శివరామకృష్ణ, మేకల శ్రీనివాసరావు, గాదె లక్ష్మి నారాయణ, ఎఐవైఎఫ్, ఎఐఎస్‌ఎఫ్ నాయకులు నానబాల రామకృష్ణ, ఇటికాల రామకృష్ణ, ప్రజా సంఘాల నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## మైలారంలో సంక్షేమ పథకాలు ప్రారంభం



**ప్రజాపక్షం/లక్ష్మీ దేవిపల్లి:** లక్ష్మీ దేవిపల్లి మండలం మైలారం ఉమ్మడి గ్రామ పంచాయతీలో ఆదివారం సంక్షేమ పథకాల ప్రారంభోత్సవం జరిగింది. గణ తంత్ర దినోత్సవం రోజు ప్రతిష్టాత్మక ఇందిరమ్మ ఇళ్ళు, కొత్త రేషన్ కార్డులు, రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా నాలుగు సంక్షేమ పథకాలు ప్రజాప్రతినిధులు, అధికారులు ప్రారంభించారు. మండలానికి ఒక గ్రామం చొప్పున ఎంపిక చేసిన అధికారులు, ఆదివారం తొలిరోజు పథకాల లబ్దిదా రులకు ఇళ్ళ పట్టాలు, కొత్త రేషన్‌కార్డులు, అన్నదాతలకు రైతుబ ంధు పెట్టుబడిసాయం,ఆత్మీయ భరోసా సాయం నమూనా పట్టాలు అంద జేశారు. ఈ కార్యక్రమంలో కొత్తగూడెం పిఏసిఎస్ డైరెక్టర్‌లు చంద్రగిరి శ్రీనివాసరావు, కంటెం సత్యనారాయణ, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి బాబురావు, ఎంపిడివో చలపతిరావు, తహశీల్దార్ కెఆర్‌కెవి ప్రసాద్ పాల్గొన్నారు.

## 27న చలో కమిషనరేట్

ఎఐటియుసి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు తోట రామాంజనేయులు



**ప్రజాపక్షం/బోనకల్ :** డిసెంబర్ 29న పరీక్ష నిర్వహించిన మల్టీపర్పస్ హెల్త్ వర్కర్స్ ఫిమేల్ నోటిఫికేషన్ ఎంహెచ్ ఎస్సార్‌బి నెం.2/2023 కు అదనంగా పోస్టులు పెంచి నియామకాన్ని చేపట్టాలని ఎఐటియుసి ఆధ్వర్యంలో 27న 'చలో కమిషనరేట్ 'కార్యక్రమాన్ని విజయవంతం చేయా లని ఎఐటియుసి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు తోట రామాంజనేయులు పిలుపునిచ్చారు. కమిషనరేట్ ఎదుట ధర్నాను సం బంధించిన వినతిపత్రాన్ని మండల కేంద్రంలోని పిహెచ్‌సి వైద్యాధికారికి సెకండ్ ఏఎన్‌ఎంలతో కలిసి వినతిపత్రాన్ని అందజేశారు.ఆయన మాట్లాడుతూ గత కొన్ని సంవత్సరాలుగా కాంట్రాక్టు అవుట్ సోర్సింగ్ పద్ధతిలో పనిచేస్తున్న సెకండ్, యూపిఎస్సీ, ఆర్‌బిఎస్‌కె ఎఎన్‌ఎంలు ఎన్నో కష్టాలను ఓర్చి తక్కువ జీతాలకు పని చేశారన్నారు. వయస్సురీత్యా అర్హత లేని కాంట్రాక్టు, అవుట్ సోర్సింగ్ ఎఎన్ ఎంలకు రూ.10 లక్షల లైఫ్‌టైం గ్రాడ్యువిటీతోపాటు హెల్త్, లైఫ్ ఇన్సూ రెన్స్‌లను ప్రభుత్వం కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు యంగల ఆనందరావు, తెలంగాణ సెకండ్ ఎఎన్‌ఎంల జిల్లా అధ్యక్షురాలు తమ్మారపు జయమ్మ, బంధం సుధారాణి తదితరులు పాల్గొన్నారు.

## అధికారులు సరే...ప్రజలు ఏరీ?



**ప్రజాపక్షం/వైరా:** వైరామండలం పుణ్యపురం గ్రామంలో నాలుగు సంక్షేమ పథకాలు అమలు కార్యక్రమం ఆదివారం మధ్యాహ్నం 12గంటలకు ఏర్పాటు చేశారు. అయితే ప్రారంభం కార్యక్రమం వద్ద టెంట్‌లో జనం లేక పోవడంతో రెవెన్యూ, మండల పరిషత్, వ్యవసాయ శాఖ అధికారులు ప్రజలను పిలిచి ప్రారంభించారు. విషయం తెలుసుకున్న ఓ కాంగ్రెస్ నేత లోకల్ నాయకులపై ఆగ్రహం వ్యక్తం చేస్తూ అధికారులు వచ్చి కూర్చొ న్న టెంట్‌లో జనం ఎక్కడ అంటూ వారికి చురకలు అంటించారు. అధికారులు అక్కడ నుంచి గ్రామంలో తిరుగుతూ ప్రజలను తీసుకొచ్చి టెం ట్‌లో కూర్చొబెట్టి కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం ఎమ్మెల్యే రాందాస్‌నాయక్ ప్రారంభ కార్యక్రమానికి ఆలస్యంగా హాజరయ్యారు. అనంతరం నాలుగు సంక్షేమ పథకాలు అమలు కార్యక్రమం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతుండగా ఓ మహిళ జోక్యం చేసుకొని మాట్లాడుతూ నిజమైన అర్హులకు న్యాయం జరగడం లేదని ఆగ్రహం వ్యక్తం చేసింది. గ్రామానికి చెందిన కొందరు వ్యక్తులు పోలీసులు ఎమ్మెల్యే గన్‌మేన్‌లు ఆమెని ఆపేందుకు ప్రయత్నం చేశారు. ప్రతిఒక్కరికి అర్హులకు అన్ని అందిస్తామని, ఎవరు భయపడాల్సిన అవసరం లేదని ఎమ్మెల్యే తెలిపారు.

## వ్యవసాయ కార్మికులకు బీమా అమలు చేయాలి

వ్య.కా.స. జిల్లా అధ్యక్షుడు వీసంశెట్టి పూర్ణచందర్‌రావు

**ప్రజాపక్షం/పాల్వంచ :** వ్యవసాయ కార్మికులకు కార్మిక బీమా అమలు చేసి రూ.5 లక్షలు ఇవ్వాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు వీసంశెట్టి పూర్ణచందర్‌రావు అన్నారు. ఆదివారం మండల పరిధి తొగ్గూడెం గ్రామంలో జరిగిన ప్రజా పాలన సభలో అడిషనల్ కలెక్టర్ హరిచందన కు కార్మిక బీమా అమలు చేసి వారికి రూ.5లక్షలు ఇవ్వాలని మెమోరాండం అందచేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..రాష్ట్రంలో పట్టాదారు పాస్‌బుక్ కలిగిన రైతు మరణిస్తే రూ.5 లక్షలు ఇస్తున్నట్లే రైతులతో పాటు సమానంగా వ్యవసాయ కూలీ పనులు చేస్తున్న వ్యవసాయ కార్మికులకు పని సమయంలో ప్రమాదం జరిగినా లేదా మరణించినా వారికి ఎటువంటి భీమా లేకపోవడం వలన వ్యవసాయ కార్మికులు నష్టపోతున్నారన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు నిమ్మల రాంబాబు, శనిగరపు శ్రీనివాస్, బాదావత్ శ్రీను, జరుపుల మోహన్, బాలకృష్ణ, భాస్కర్ పాల్గొన్నారు.

## ఉద్యోగులకు ఉత్తమ సేవల ప్రశంసా పత్రాలు



**ప్రజాపక్షం/కల్లూరుః** కల్లూరు మండల పరిధిలోని పలు శాఖలో పనిచేస్తున్న ఉద్యోగులకు ఉత్తమ సేవలకు గాను ప్రశంసా పత్రాలు గణ తంత్ర దినోత్సవం సందర్భంగా లెక్టర్ ముజామిల్ ఖాన్ చేతుల మీదుగా అందుకున్నా రు. కలెక్టర్‌చే ఉత్తమ సేవ ప్రశంసా పత్రాలను అందుకోవడం పట్ల కల్లూరు మం డల ప్రజలు, పలు శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు హర్షిస్తూ అభినం దిస్తూ ధన్యవాదములు తెలిపారు.

# రైతాంగంపై మోడీ వివక్ష

రాష్ట్ర రైతు సంఘం అధ్యక్షులు బాగం హేమంతరావు

గిట్టుబాటు ధర కల్పించాలి

ఎస్‌కెఎం ఆధ్వర్యంలో ర్యాలీ



**ప్రజాపక్షం/ఖమ్మం :** రైతాంగం పట్ల మోడీ సర్కార్ కక్షపూరిత వైఖరిని అవలంభిస్తుందని, మిగిలిన రంగాలతో పోల్చినప్పుడు వివక్షతను ప్రదర్శిస్తుందని రాష్ట్ర రైతు సంఘం అధ్యక్షులు బాగం హేమంతరావు తెలిపారు. కార్పొరేట్లకు వ్యవసాయ రంగాన్ని కట్టబెట్టే కుట్రలో భాగంగానే నూతన సాగు చట్టాలను తీసుకు వచ్చిందని ప్రజా వ్యతిరేకత తర్వాత వెనకడుగు వేసిన ప్రభుత్వం దొడ్డిదారిన అమలు చేసేందుకు పూను కుంటుందన్నారు. సంయుక్త కిసాన్ మోర్చా ఆధ్వర్యంలో ఆదివారం రిపబ్లిక్ డేను పురస్కరించుకుని స్థానిక పెవిలియన్ మైదానం నుంచి అంబేద్కర్ సెంటర్ వరకు మోటార్ సైకిల్ ర్యాలీ నిర్వహించారు. అంబేద్కర్ సెంటర్‌లో ఆందోళన నిర్వహించారు. ఈ సందర్భంగా హేమంతరావు మాట్లాడుతూ అనేక దశాబ్దాలుగా రైతాంగం పోరాటాలు చేస్తున్న పట్టించుకోవడం లేదని స్వామినాథన్ నుంచి అనేక కమిషన్లు పంటలకు గిట్టు బాటు ధర కల్పించాలని సిఫారసు చేసిన ఏ ఒక్క సిఫారసును అమలు చేయడం లేదన్నారు. పెట్టుబడి ఆధారంగా మద్దతు ధర నిర్ణయించాలని ఆ యన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు దొండపాటి రమేష్, కొండపర్తి గోవిందరావు, సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు సిద్దినేని కర్ణకుమార్, రైతు సంఘం నాయకులు మిడికంటి వెంకటరెడ్డి, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు పో టు కళావతి, పుచ్చకాయల సుధాకర్, రామ్మూర్తి, సిపిఎం నాయకులు రామిరెడ్డి, సిపిఐ(ఎంఎల్) నాయకులు మలీదు నాగేశ్వరరావు, ఎన్డి నాయకులు ప్రకాష్, వివిధ ప్రజా సంఘాల నాయకులు గాదె లక్ష్మి నారాయణ, తాటి నిర్మల, ఏలూ రి భాస్కర్‌రావు, నానబాల రామకృష్ణ, పావులూరి మల్లికార్జున్, యానాలి సాంబశివరెడ్డి, శ్రావణ్, భాస్కర్ పాల్గొన్నారు.

## ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు

* రాజ్యాంగ ఫలాలు అందరికీ సక్రమంగా అందాలి
* సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బి. అయోధ్య



**ప్రజాపక్షం/మణుగూరుః** పట్టణ పరిధిలో సిపిఐ ఆధ్వర్య ంలో గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘపంగా నిర్వహించారు. ఆదివారం మణుగూరు లో గుమస్తా సంఘం, బొగ్గు ఆఫీస్‌ల ముందు సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బి అయోధ్య జా తీయ పతాకలను ఎగుర వేశా రు.వారు మాట్లాడుతూ రాజ్యాంగ ఫలాలు అందరికీ సక్రమం గా అమలు చేయాలని, వీటి కోసం అధికారులు కృషి చేయాలని కోరారు. అందరికీ గణంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఐ పినపాక నియోజకవర్గ కార్యదర్శి సరెడ్డి పుల్లారెడ్డి, మహిళా సమైక్య జిల్లా కార్యదర్శి మున్నా లక్ష్మి కుమారి, సిపిఐ మణుగూరు పట్ట ణ కార్యదర్శి దుర్గ్యాల సుధాకర్, జిల్లా సమితి సభ్యులు ఎస్‌కె. సర్వర్, ఏఐటీయూసీ మణుగూరు మండల అధ్యక్ష కార్యదర్శులు రాయల బిక్షం, గద్దం వెంకటేశ్వర్లు, మహిళా సమైక్య ఉపాధ్యక్షురాలు సుజాత, ఎఐటియుసి కోశాధికారి కొత్తపల్లి సీతారాములు, పట్టణ సహాయ కార్యదర్శి చింతల దశరథం, ఆదెర్ల రాములు, ఎఐటియుసి గౌరవ అధ్యక్షులు తోట రమేష్, జక్కుల రాజబాబు, లారీ ఓనర్స్ అసోసియేషన్ అధ్యక్షులు, కార్యదర్శులు పార్టీ యూనియన్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## సంక్షేమం, అభివృద్ధే లక్ష్యంగా పాలన

-ఉగాది నాటికి మంచుకొండ ఎత్తిపోతల పూర్తి

జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్



**ప్రజాపక్షం/ఖమ్మం :** జిల్లా ప్రజల సంక్షేమం, అభివృద్ధే లక్ష్యంగా సేవలు అందిస్తూ పాలన సాగిస్తున్నామని ఖమ్మం జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ తెలిపారు. ఇందిరమ్మ ఇండ్లు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రైతు భరోసా, నూతన రేషన్‌కార్డులు వంటి నాలుగు ప్రజా ఉపయోగకరమైన కార్యక్రమాలను గణతంత్ర దినోత్సవ సందర్భంగా ప్రారంభించుకోవడం సంతోషంగా ఉందన్నారు. ప్రతి పథకం చివరి లబ్దిదారుని వరకు చేరేందుకు కృషి చేస్తామని ఆయన తెలిపారు. 76వ గణతంత్ర దినోత్సవ సందర్భంగా పరేడ్ మైదానంలో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. పోలీస్ గౌరవ వందనాన్ని స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వచ్ఛంద సంస్థలు, అధికార యంత్రాంగం విశేష కృషి చేసిందని ఆయన తెలిపారు. మున్నేరుకు వరదలు వచ్చినా నష్టం వాటిల్లకుండా ఇరువైపులా కాంక్రీట్ గోడలను 17 కిలో మీటర్ల మేర నిర్మించనున్నట్లు ఆయన తెలిపారు. ఈ పనులు పురోగతిలో ఉన్నాయన్నారు. జిల్లాలో 1,31,723 మంది రైతులకు గాను రూ. 908.76 కోట్ల రుణమాఫీని అందించడం జరిగిందని ఆయన తెలిపారు. జిల్లాలో 42.461 మంది రైతుల నుంచి 24.41 వేల క్వింటాళ్ల ధాన్యాన్ని కొనుగోలు చేసినట్లు కలెక్టర్ తెలిపారు. ధరణి పోర్టల్‌లో పెండింగ్‌లో ఉన్న 70వేల దరఖాస్తుల్లో 60వేల దరఖాస్తులను పూర్తి చేయడం జరిగిందన్నారు. యువత ఆర్థికంగా ఎదిగేందుకు అన్ని విధాలా తోడ్పాటునందిస్తున్నామన్నారు. గణతంత్ర దినోత్సవ సందర్భంగా విద్యార్థులు నిర్వహించిన కళా ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా పలువురు ఉద్యోగులు వివిధ రకాల సంస్థల నుంచి విశిష్ట సేవలు అందించిన వారికి ప్రశంసా పత్రాలు అందజేశారు. స్టాల్స్‌ను పరిశీలించి స్వాతంత్ర్య సమరయోధులను సన్మానించారు.ఈ కార్యక్రమంలో సిపి సునీల్ దత్, గిడ్డంగుల సంస్థ ఛైర్మన్ రాయల నాగేశ్వరరావు, అదనపు కలెక్టర్ శ్రీజ, కమిషనర్ అభిషేక్ అగస్త్య, డిఎఫ్‌వో సిద్ధార్థ్ విక్రం సింగ్, ఉన్నతాధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## రైతులను మోసగిస్తే పతనం తప్పదు

-రైతు సంఘం జిల్లా అధ్యక్షులు దొండపాటి రమేష్



**ప్రజాపక్షం/ఖమ్మంఅర్బన్ :** రైతులను మో సం చేస్తే పాలకులకు పతనం తప్పదని రైతు సంఘం జిల్లా అధ్యక్షులు దొండపాటి రమేష్, కార్యదర్శి కొండపర్తి గోవిందరావులు హెచ్చరించారు. రైతాంగ సమస్యల పరిష్కారంలో పాలకులు నాన్చివేత ధోరణిని అవలంభిస్తున్నారని ఆయన తెలిపారు. రఘునాథపాలెం మండల పరిధిలోని పంగిడి గ్రామంలో ఆదివారం తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం గ్రామశాఖ మహాసభ జామ్లా అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో దొండపాటి రమేష్, కొండపర్తి గోవిందరావు లు మాట్లాడుతూ రైతాంగం గిట్టుబాటు ధర లేక, దిగుబడులు రాక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. కేంద్రంలోని మోడీ సర్కార్ రైతులను విస్మరించి పాలన సాగిస్తుంటే రాష్ట్రంలోని రేవంత్‌రెడ్డి సర్కార్ రుణ మాఫీ విషయంలో రైతులకు ఇచ్చిన హామీని నిల బెట్టుకోలేకపోయిందన్నారు. ప్రతి రైతుకు రెండు లు రుణమాఫీ చేస్తామని హామీ ఇచ్చి దానిని పూర్తిగా అమలు చేయడంలో వైఫ ల్యం చెందారన్నారు. కొంత మంది రైతులు రెండు లక్ష లు పైన ఉన్న బకాయిలను చెల్లించి ఇప్పుడు ఆర్థిక ఇబ్బందులను ఎదుర్కొంటున్నారని ఆయన తెలిపారు. రైతు రుణ విముక్తి చట్టాన్ని అమలు చేయాలన్నా రు. అంతకు ముందు రైతు సంఘం పతాకాన్ని జామ్లా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సిపి ఐ మండల కార్యదర్శి శాఖమూరి శ్రీనివాసరావు, రైతు సంఘం నాయకులు బానోత్ రవి, బాగం ప్రసాద్, లచ్చిరాం, అజ్మీర లక్ష్మ ణ్, శ్రీను పాల్గొన్నారు. మహాసభలో రైతు సంఘం గ్రా మశాఖ నూతన నాయకత్వాన్ని ఎన్నుకున్నారు.

## అర్హులందరికీ సంక్షేమ పథకాలు

ఎమ్మెల్యే రాందాస్‌నాయక్



**ప్రజాపక్షం/వైరా :** రా ష్ట్రంలో గందరగోళ పరిస్థి తికి ప్రజల ఇబ్బందులకు కెసిఆర్ ప్రభుత్వం, వారి కు టుంబమే కారణమని వైరా ఎమ్మెల్యే మాలోతు రాం దాస్ నాయక్ అన్నారు. ఆదివారం వైరా మండలం పుణ్యపురం గ్రామం లోజరిగిన నాలుగు సంక్షేమ పథకాల కార్యక్రమంలో పాల్గొని రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇళ్ళు, రైతు భరోసా, రైతు ఆత్మీయ భరోసాపథకా లను ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ రాష్ట్రం ఏర్పడిన పది సంవత్సరాలు పరిపాలించిన కెసిఆర్ ప్రభుత్వం రాష్ట్రాన్ని అప్పులు రాష్ట్రంగా చేసిందని, ప్రస్తుతం ఉన్న గందరగోళ పరిస్థితులకు కెసిఆర్ కుటుంబం, ఆయన పాలనే కారణ మన్నారు. అర్హులైన ప్రతిఒక్కరికి ప్రభుత్వ పథకాలు అందిస్తామన్నారు. తెలం గాణ రాష్ట్ర మార్క్‌ఫెడ్ మాజీ వైస్ చైర్మన్ బొర్రా రాజశేఖర్, మండల అధ్య క్షుదు శీలం వెంకటనర్సిరెడ్డి, ప్రత్యేక అధికారి కస్తాల సత్యనా రాయణ, ఇందిరమ్మ గ్రామ కమిటీ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

## నిరుపేదలకు సంక్షేమ పథకాలు అందించేందుకు కృషి

ప్రగతి మైదానంలో ఘనంగా గణతంత్ర వేడుకలు

జిల్లా కలెక్టర్ జితేష్ వి.పాటిల్

సంక్షేమ పథకాలకు శ్రీకారం





**ప్రజాపక్షం/భద్రాచలం :** నిరు పేదలకు సంక్షేమ పథకాలు అందించేందుకు జిల్లా యంత్రాంగం కృషి చేస్తుందని జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ పేర్కొన్నారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని ప్రగతిమైదానంలో గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఇల్లెందు శాసనసభ్యులు కోరం కనకయ్య, ఎస్‌పి రోహిత్ రాజ్, అదనపు కలెక్టర్ వేణుగోపాలరావు, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యాచందన తో పాటు వివిధ శాఖల అధికారులతో కలిసి కలెక్టర్ జితేష్ వి పాటిల్ జాతీయ జెండాను ఎగురవేశారు. అనంతరం పోలీస్ కవాతులో పాల్గొని గౌరవ వందనం స్వీకరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ జిల్లాలో అమలవుతున్న సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలు, సాధించిన ప్రగతిని వివరించారు. నాలుగు సంక్షేమ పథకాలు.. పేదలకు మేలు చేయాలని సంకల్పంతో ప్రభుత్వం జనవరి 26 నుండి నాలుగు సంక్షేమ పథకాలను అమలు చేసేం దుకు శ్రీకారం చుట్టిందని అన్నారు. రైతుభరోసా, ఇందిరమ్మ ఆత్మీయభరోసా, రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇళ్లు వంటి పథకాలు నిజమైన అర్హుల దరికి చేరేందుకు అధికారులు చిత్తశుద్ధితో పనిచేయాలన్నారు. జిల్లాలోని అన్ని వర్గాలు ప్రజలు, విద్యార్థులకు ప్రభుత్వం మేలు చేసే పథకాలు అమలు చేస్తోందని చెప్పారు. అనంతరం ఉత్తమ సేవలకు గానూ ప్రభుత్వ అధికారులు, సిబ్బందికి ప్రశంసా పత్రాలు అందించారు. గణ తంత్ర వేడుకల్లో భాగంగా విద్యార్థినీ విద్యార్థులచే ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు, దేశభక్తి నృత్యాలు అహుతులను ఆకట్టుకున్నాయి.

## గిరిజనాభివృద్ధికి పునరంకితం

ఐటిడిఎలో ఘనంగా గణతంత్ర వేడుకలు

ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి బి.రాహుల్



**ప్రజాపక్షం/భద్రాచలం :** ఈ గణతంత్ర వేడుక వేళ గిరిజనాభివృద్ధికి పునరాంకితం అవుతున్నట్లు ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి బి రాహుల్ అన్నారు. ఆదివారం స్థానిక ఐటిడిఏ ప్రాంగణంలో ఆయన జాతీయ జెండా ఎగురవేసి గిరిజన విద్యార్థుల నుండి గౌరవ వందనం స్వీకరించారు. ఈ సందర్భంగా పిఒ మాట్లాడుతూ దట్టమైన అడవుల తో కొండకోనల నడుమ జీవనం సాగిస్తున్న ఆదివాసీల సంస్కృతి సాంప్రదాయాలు ఎంతో గొప్పవని, ఐటిడిఎలో ఆవిర్భవించిన గిరిజనుల మేలు కోసమే అని, ప్రభుత్వం ప్రవేశపెట్టి అమలు చేసే ప్రతీ పథకం అర్హులైన వారి దరిచేర్చేందుకు కృషి చేస్తామని తెలిపారు. గిరిజనులను అన్ని రంగాల్లో ముందుకు తీసుకెళ్లేందుకు ప్రభుత్వం అనేక పథకాలు ప్రవేశపెట్టిందని, తద్వారా వాటిని సద్వినియోగం చేసుకుని ఆర్థికాభివృద్ధి సాధించాలన్నా రు. గిరిజన విద్యార్థుల మేలు కోసం చక్కటి పౌష్టికాహారంతో పాటు మంచి విద్యను అందిస్తున్నామని, విద్యార్థులు పై చదువులను ప్రోత్సహించేందుకు ఐటిడిఏ ద్వారా ఆర్థిక సహాయాన్ని అందిస్తున్నట్లు తెలిపారు. అనంతరం ఐటిడిఏ లోని వి విధ విభాగాల్లో విధులు నిర్వహించే అధికారులు, సిబ్బందికి ప్రశంసా పత్రాలను అందజేశారు. వివిధ పాఠశాలలు, ఆశ్రమ పాఠశాలలకు చెందిన గిరిజన విద్యార్థినీ విద్యార్థులు ప లు సాంస్కృతిక కార్యక్రమాలు ప్రదర్శించా రు. ఈ కార్యక్రమంలో ఐటిడిఏ అధికారులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, ప్రజలు పాల్గొన్నారు.

## మావోల కంచుకోటలో త్రివర్ణపతాకం



- అడవుల్లో వందేమాతరం నినాదాలు
- హిడ్మా స్వగ్రామంలో గణతంత్ర వేడుకలు

**ప్రజాపక్షం/భద్రాచలం :** ఎర్రజెండా, విప్లవం వర్ధిల్లాలి అంటూ వినిపించే నినాదాలకు బదులుగా ఛత్తీస్‌గఢ్ దండకారణ్యంలోని మావోయిస్టుల కంచుకోటలో వందేమాతర గీతం నినదించింది. 76వ గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని భద్రతా బలగాలు జాతీయ జెండాను ఎగురవేశారు. ఈ సందర్భంగా అక్కడి గిరిజనులకు మువ్వన్నెల జెండాను అందించి వందే మాతరం అనిపంచారు. సుమారు 20 ఏళ్ల తర్వాత మావోయిస్టుల కంచుకోటలో ఈ తరహా కార్యక్రమం చోటు చేసుకోవడం ఆకర్షించింది. అక్కడి ప్రజలతో మమేకమై చైతన్య పరిచారు.

**హిడ్మా కోటలో..** మోస్టు వాంటెడ్ మావోయిస్టు హిడ్మా స్వగ్రామంలో పెద్ద ఎత్తున సైనికబలగాలు మోహరించాయి. ఆ గ్రామమైన పువర్తి జాతీయ జెం డాను ఎగురవేసి అక్కడి ప్రజలతో పాటు స్వయంగా హిడ్మా తల్లితో కూడా జాతీయ జెండాకు గౌరవ వందనం చేయించారు. మిఠాయిలు పంచి, సహపంక్తి భోజనాలు శారు. ఇకముందు కూడా ఇదే తరహాలో మావోయిస్టు ప్రభావిత ప్రాంతాల్లో జాతీయ జెండాలు ఎగురవేస్తామని చెప్పారు.బస్తర్ ఏరియాలోని పామోడు నుండి కవరగుట్ట వరకు బస్సు సర్వీసులను మొదలు పెట్టారు. ఆపరేషన్ కగార్‌తో అడవుల్లో పట్టు సాధిస్తున్న భద్రతా బలగాలు పే చేయి సాధిస్తున్నాయి.

## పథకాల అందజేత నిరంతర ప్రక్రియ

**ప్రజాపక్షం/ఖమ్మంరూరల్ :** అర్హులు ఎవరు ఆందోళన చెందాల్సిన పని లేదని, పథకాల అందజేత నిరంతర ప్రక్రియ అని జిల్లా అడిషనల్ కలెక్టర్ శ్రీజ అన్నారు. ఆదివారం ఖమ్మంరూరల్ మండలం ఆరెంపుల గ్రామాన్ని పైలెట్ ప్రాజెక్టుగా గుర్తించి, అక్కడి అర్హులకు పథకాలను అందజేశారు. తొలుత సీఎం రేవంత్‌రెడ్డి ప్రసంగం ఎల్ఇడి ద్వారా వినిపించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో ఆమె మాట్లాడారు. అర్హత ఉండి రానీ వారు స్థానికంగా ఉన్న పంచాయతీ కార్యదర్శులకు ఎంపిడిఒకు దరఖాస్తు చేసుకోవాలన్నారు. గ్రామంలో వెయ్యి మందికి పథకాలకై ఎంపిక జరిగినట్లు తెలిపారు. ప్రతి కుటుంబానికి రెండు లేదా మూడు పథకాలు వచ్చే అవకాశం ఉందన్నారు. మంత్రి పొంగులేటి క్యాంపు కార్యాలయ ఇన్‌చార్జ్ తుంబూరు దయాకర్‌రెడ్డి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో మద్దులపల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ బైరు హరినాథ్‌బాబు, మండల స్పెషల్ ఆఫీసర్ జ్యోతి, తహశీల్దార్ రాంప్రసాద్, ఎంపిడీఓ ఎస్ కుమార్, ఎడిఎ సరితి, ఎపిఒ శ్రీదేవి, ఏఓ ఉమాప్రకాష్, గ్రామ మాజీ సర్పంచ్‌లు బండి జగదీష్, రవి, మండల కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## పైపులైన్ నిర్మాణ పనుల పరిశీలన



**ప్రజాపక్షం/ఖమ్మం అర్బన్** మంచుకొండ ఎత్తిపోతల పథకానికి సంబంధించిన పైపులైన్ నిర్మాణ పనులను మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పరిశీలించారు. ఆదివారం రఘునాథపాలెం మండల పరిధిలోని చింతగుర్తి గ్రామ సమీపంలో ఎత్తిపోతల పథకానికి సంబంధించిన పైపులైన్ నిర్మాణ పనులను మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కలెక్టర్‌తో కలిసి పరిశీలించారు. అధికారులకు మంత్రి పలు సూచనలు చేశారు. ఉగాది నాటికి ఎత్తి పోతల పథకాన్ని ప్రారంభించేందుకు అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. పైపులైన్ నిర్మాణానికి రైతులు సహకరించాలని మంత్రి కోరారు. సిపి సునీల్ దత్, మాజీ ఎంఎల్‌సి బాలసాని లక్ష్మి నారాయణ, ఏఎంసి ఛైర్మన్ యరగర్ల హన్మంతరావు, ఏఎంసి డైరెక్టర్ తమ్మిని నాగేశ్వరరావు, సాధు రమేష్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## తిరుమలాయపాలెం ఎంఇఒ ఆఫీసులో ఎగరని జాతీయ జెండా

నిర్లక్ష్యానికి నిలువుటద్దం విద్యాశాఖ

జిల్లా కలెక్టర్ ముజామిల్ ఖాన్ స్పందించి చర్యలు తీసుకోవాలి



**ప్రజాపక్షం/తిరుమలాయపాలెం :** దేశమంతా గణతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా మువ్వన్నెల జెండా రెపరెపలాడుతుంటే తిరుమలాయపాలెం మండల కేంద్రంలోని ఎంఆర్‌సి (మండల వనరుల కేంద్రం)లో జాతీయ జెం డాను ఎగరవేయకుండా విద్యాశాఖ అధికారి నిర్లక్ష్యంగా ఉన్నారు. గత కొన్ని సంవత్సరాలుగా విద్యాశాఖ కార్యాలయంలో జాతీయ జె ండాను ఎగురువయ్యకపోవటం శోచనీయం. ప్రస్తుతం ఉన్న మండల విద్యాశాఖ అధికారి ఇన్‌చార్జిగా కొనసాగుతున్నారు. ప్రభుత్వ కార్యాలయాల్లో ఎంతమంది అధికారులు, ఉద్యోగులు మారిన కూడా స్వాతంత్ర్య,గణతంత్ర దినోత్సవ వేడుకలను పురస్కరించుకుని తప్పక జాతీయ పతాకాన్ని ఎగురవేయాలి. కానీ కొందరి అధికారుల నిర్లక్ష్య వైఖరి కారణంగా జెండా వందనం చేయకపోవడంతో స్థానిక యువకులు సంబంధిత అధికారులుపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. గణతంత్ర దినోత్సవం వేడుకల్లో ప్రభుత్వ కార్యాలయాల్లో జెండా ఎగురవేయాలల్సింది పోయి సంబంధిత అధికారులు సొంత పనుల్లో నిమగ్నమవ్వడంతోనే జెండాను ఎగుర వేయలేదని జాతీయ వాదులు ఆగ్రహిస్తున్నారు. జెండా ఎగురని విషయం పై జిల్లా కలెక్టర్ ముజామిల్ ఖాన్ సంబంధిత అధికారులు ఎలాంటి చర్యలు తీసుకుంటారో వేచి చూడాలి.

## సంక్షేమ పథకాలు అందేలా కృషి

ఎమ్మెల్యే జారే ఆదినారాయణ



**ప్రజాపక్షం/చండ్రుగొండ** ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలు పేదల అందేలా కృషి చేస్తానని అశ్వారావుపేట ఎమ్మెల్యే జారే ఆదినారాయణ అన్నారు. ఆదివారం మండల పరిధిలోని బెండలపాడు గ్రామంలో ప్రజాపాలన సంక్షేమ పథకాల పట్టాల పంపిణీ కార్యక్రమంలోపాల్గొన్నారు. ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలు ప్రతి పేదవాడికి అందేలా అధికారులు పని చేయాలన్నారు. ఈ రోజు నుండి ఇందిరమ్మ ఆత్మీయ భరోసా రైతు భరోసా రేషన్ కార్డులు పథకాలు నిరంతరాయ ప్రక్రియగా ఉంటుందన్నారు. ఈకార్యక్రమంలో మండల స్పెషల్ ఆఫీసర్ సంజీవరావు, ఎంపీడీవో అశోక్, తహసీల్దార్ సంధ్యారాణి, నాయకులు అంకిరెడ్డి కృష్ణారెడ్డి, భోజ్యా నాయక్, తుమ్మలపల్లి సురేష్, గోవింద్‌రెడ్డి, రమణ, తదిత



## బల్దియా సేవలు వెలకట్టలేనివి

మున్సిపల్ చైర్‌పర్సన్ ఆడువాల జ్యోతిలక్ష్మణ్

ప్రజాపక్షం/జగిత్యాలటౌన్: జగిత్యాల పట్టణ స్వచ్ఛత నిరంతరం శ్రమిస్తున్న మున్సిపల్ అధికారులు, సిబ్బంది పారిశుద్ధ్య కార్మికుల సేవలు చేస్తున్న కృషి వెలకట్టలేనివని జగిత్యాల మున్సిపల్ చైర్ పర్సన్ ఆడువాల జ్యోతిలక్ష్మణ్ అన్నారు. మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ చైర్ పర్సన్ ఆడువాల జ్యోతి లక్ష్మణ్ అన్నారు. మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ చైర్ పర్సన్ ఆడువాల జ్యోతిలక్ష్మణ్ పదవీ కాలం ముగిసిన సందర్భంగా మున్సిపల్ అధికారులకు, శానిటేషన్ సిబ్బందికి సన్మానించి వారి సేవలను ప్రతి ఒక్కరు గుర్తించి, గౌరవించాలని అన్నారు. మున్సిపల్ ఏఇలు శరన్, అనిల్, శానిటేషన్ ఇన్స్‌పెక్టర్ మారుతి, జవాన్లు , అర్పీలు, వార్డు ఆఫీసర్స్, ఏవో శ్రీనివాస్, రజిత, లత, అజయ్, మనోజ్, ఉదయ్, కౌన్సిలర్స్, కో అప్షన్ సభ్యులు, అధికారులు శానిటేషన్ సిబ్బంది, ఎలక్ట్రిక్ సిబ్బంది, కార్మికులు, డ్రైవర్లు, తదితరులు ఉన్నారు.

## రేషన్‌కార్డుల మంజూరుతో ఆనందోత్సాహం



ప్రజాపక్షం /జగిత్యాల రూరల్ : జగిత్యాల రూరల్ మండలం కండ్లపల్లి గ్రామంలో ఆదివారం ప్రజా పాలన ప్రత్యేక గ్రామసభలో అర్హులకు మంజూరు పత్రాలను ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్ పంపిణీ చేశారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ ఇందిరమ్మ ఆత్మీయ భరోసా భాగంగా 26 మందికి 6 వేల చొప్పున, 47 మందికి నూతన రేషన్ కార్డులు, 129 మంది రైతులకు 6 వేల చొప్పున రైతు భరోసా, 62 మందికి ఇందిరమ్మ ఇళ్లు మంజూరు పత్రాలు అందజేయటం జరిగిందన్నారు.అర్.డి.ఓ మధుసూదన్, మండల ప్రత్యేక అధికారి డా.నరేష్, జగిత్యాల రూరల్ ఎమ్మార్వో శ్రీనివాస్, జగిత్యాల రూరల్ ఎంపిడిఓ రమాదేవి, జగిత్యాల రూరల్ ఎం.పి.ఓ రవిబాబు, మాజీ సర్పంచ్లు రజిత శేఖర్, బొడ్డు దామోదర్, చందా రాధా కిషన్, నాయకులు నక్క హరీష్, అధికారులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## ఆల్ఫోర్స్‌లో వేడుకలు



ప్రజాపక్షం/కరీంనగర్ ప్రతినిధి: కరీంనగర్‌లోని వావిలాలపల్లిలో గల అల్ఫోర్స్ స్కూల్ ఆఫ్ జెన్ నెక్స్ట్ మైదానంలో అల్ఫోర్స్ విద్యాసంస్థల ఆధ్వర్యంలో భారత గణతంత్ర దినోత్సవ వేడుకలు నిర్వహించారు. అల్ఫోర్స్ గణతంత్ర ఉత్సవ్ 2025 వేడుకలకు ముఖ్య అతిధిగా అల్ఫోర్స్ విద్యాసంస్థల చైర్మన్ డా.వి.నరేందర్‌రెడ్డి జాతీయ నాయకుల చిత్రపటాలకు పుష్పాంజలి ఘటించి త్రివర్ణ పతకాన్ని ఆవిష్కరించి మాట్లాడారు. ఆయన మాట్లాడుతూ భారత రాజ్యాంగానికి నేడు ప్రపంచంలో ప్రత్యేక సంతరించుకున్నదని, ఎన్నో సంక్షేమ కార్యక్రమాలకు నాంది అని తెలిపారు. విద్యార్థులు ప్రదర్శించిన నృత్యాలు ఆకట్టుకున్నాయి. వివిధ పాఠశాలల, కళాశాలల ప్రిన్సిపాల్స్, ఉపాధ్యాయ, అధ్యాపక బృందం, తల్లిదండ్రులున్నారు.
వార్తకు ఫోటో ఉంది

## అర్హులందరికీ సంక్షేమ పథకాలు



ప్రజాపక్షం/గంగాధర: గంగాధర మండలం కురిక్యాలలో 1091 మందికి రైతు భరోసా, 146 మందికి రేషన్ కార్డులు, 25 మందికి ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, 16 మందికి ఇందిరమ్మ ఇండ్లు మంజూరు కాగా లబ్దిదారులకు ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం మంజూరీ పత్రాలను అందజేశారు. చొప్పదండి నియోజకవర్గంలోని అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందేలా కృషి చేశామన్నారు. గంగాధర మార్కెట్ చైర్మన్ జాగిరపు రజిత శ్రీనివాస్, జడ్పి సీఈవో శ్రీనివాస్, కురిక్యాల సింగిల్ విండో చైర్మన్ వెలిచాల తిర్మల్‌రావు, తహసీల్దార్ అనుపమ రావు, ఎంపిడివో రామ్, ఎంపివో జనార్ధన్, స్పెషల్ ఆఫీసర్ రాజేంద్ర ప్రసాద్, మండల అగ్రికల్చర్ ఆఫీసర్ రమ్య, పంచాయతీ కార్యదర్శి జ్యోతి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు పురుమల్ల మనోహర్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ తోట కరుణాకర్, దుబ్బాసి బుచ్చయ్య, సత్తు కనకయ్య, జవ్వాజి మహేందర్, మహేష్, వెంకటేష్, కొమురయ్య తదితరులున్నారు.

## సిఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ



ప్రజాపక్షం/తంగళ్ళపల్లి: నిరుపేద కుటుంబాలకు కార్పోరేట్ స్థాయి వైద్యాన్ని అందించడానికి సీఎంఆర్ఎఫ్ పథకం ఎంతో దోహదపడుతుందని కాంగ్రెస్ నాయకులు అన్నారు. మండలంలోని రామన్నపల్లె గ్రామంలో మేకల ఎల్లవ్వకు 37,500,జక్కుల దివ్యకు 25వేల రూపాయల విలువ చేసే చెక్కులను అందించారు.తెలంగాణ ప్రజాప్రజాప్రభుత్వం సీఎం రేవంత్‌రెడ్డి పేద ప్రజలను ఆదుకుంటారని ప్రభుత్వ విప్ ఆదిశ్రీనివాస్ నాయకత్వంలో కాంగ్రెస్ జిల్లా ఇంచార్జ్ కెకే మహేందర్‌రెడ్డి,మండల అధ్యక్షులు జలగం ప్రవీన్‌లకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.కార్యక్రమంలో సీనియర్ నాయకులు మందాటి తిరుపతియాదవ్,గ్రామశాఖ అధ్యక్షులు ఆత్మకూరి నాగరాజు, యూత్ అధ్యక్షులు మందాటి రమేష్, కనుకయ్య, సురేష్, అనీల్, ఎల్లయ్య కార్యకర్తలు ఉన్నారు.

## ఉత్తమ అధికారిగా జమ్మికుంట కమిషనర్



ప్రజాపక్షం/జమ్మికుంట:ప్రజాపాలన, జిల్లా వ్యాప్తంగా మెప్మా కార్యక్రమంలో ముందుండి నడిపించినందుకు గాను ఉత్తమ అధికారిగా మున్సిపల్ కమిషనర్ మహమ్మద్ అయాజ్‌ను కలెక్టర్ సత్కరించారు. కమిషనర్ ఆయాజ్ మాట్లాడుతూ తనకు ఈ గుర్తింపు రావడానికి ఉద్యోగుల సహకారం ఉందని ఆయన అన్నారు.

# ‘కరీంనగర్’ అభివృద్ధికి యంత్రాంగం కృషి

### అర్హులందరికీ సంక్షేమ పథకాల అమలు

### కరీంనగర్ కలెక్టర్ పమేలా సత్పతి



ప్రజాపక్షం/కరీంనగర్ ప్రతినిధి: జిల్లా సమగ్రాభివృద్ధికి అధికార యంత్రాంగం పారదర్శకంగా కృషి చేస్తుందని కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు. ఆదివారం కరీంనగర్ పోలీస్ పరేడ్ గ్రౌండ్‌లో భారత గణతంత్ర దినోత్సవ వేడుకలలో భాగంగా కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్, ఎమ్మెల్యేలు, మేయర్, అధికారులతో కలిసి కలెక్టర్ జాతీయ జెండా ఎగురవేశారు. అనంతరం పోలీసుల గౌరవ వందనం స్వీకరించారు. ప్రజలనుద్దేశించి కలెక్టర్ ప్రసంగించారు. ప్రజాపాలనలో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా భూమి లేని వ్యవసాయ కూలీ కుటుంబాలకు సంవత్సరానికి రూ.12 వేలు ఇవ్వడానికి ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాన్ని అమలు చేస్తున్నదని, గత ఆర్థిక సంవత్సరంలో కనీసం 20 రోజులు పనిచేసిన జిల్లాలోని 16 వేల 565 మంది ఉపాధిహామీ కూలీలను ఇప్పటి వరకు గుర్తించి గ్రామ సభలలో ఆమోదించడం జరిగిందన్నారు. వారికి ఆరు వేల రూపాయల చొప్పున రెండు విడతలుగా చెల్లించడం జరుగుతుందన్నారు. రైతు భరోసా సహాయాన్ని ఎకరాకు రూ.12వేల చొప్పున ప్రతి సంవత్సరం అందిస్తుందని, వ్యవసాయ యోగ్యమైన భూములకు ఈ సహాయాన్ని నేటి నుంచి అందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించిందన్నారు. జిల్లా లో కొత్త రేషన్ కార్డుల కోసం, కార్డులలో మార్పులు, చేర్పుల కోసం సుమారు 40 వేల మంది ధరఖాస్తు చేసుకున్నారని, వాటిని పారదర్శకంగా పరిశీలించి నూతన రేషన్ కార్డులను జారీ చేయడం జరుగుతుందన్నారు. జిల్లాలో ప్రతి నియోజకవర్గానికి 3 వేల 500 ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేసేందుకు ప్రభుత్వం నిర్ణయించిందని, ఇప్పటివరకు క్షేత్రస్థాయిలో అధికారులు పరిశీలించగా జిల్లాలో దాదాపు 2 లక్షల 10 వేల మంది ఇందిరమ్మ ఇల్లు కోసం ధరఖాస్తులు చేసుకున్నారన్నారు. జిల్లాలో ఇప్పటి వరకు మొత్తం 4 విడతలలో కలిపి 79 వేల 541 మంది రైతులకు 622 కోట్ల 6 లక్షల రూపాయలను రుణమాఫీ చేయడం జరిగిందన్నారు. రాష్ట్రంలో సన్నరకం వరిధాన్యం సాగును ప్రోత్సహించేందుకు ప్రభుత్వం నిర్ణయించిందన్నారు. ఎమ్మెల్యేలు కవ్వంపల్లి సత్యనారాయణ, మేడిపల్లి సత్యం, సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్‌రెడ్డి, మేయర్ సునీల్‌రావు, గ్రంథాలయ సంస్థ చైర్మన్ సత్తు మల్లేశం, సిపి అభిషేక్ మొహంతి, అదనపు కలెక్టర్లు ప్రఫుల్ దేశాయ్, లక్ష్మీ కిరణ్ పాల్గొన్నారు.



## సమాజంలో అన్ని వర్గాలకు సామాజిక న్యాయం

### సిద్దిపేట కలెక్టర్ మనుచౌదరి



ప్రజాపక్షం/ సిద్దిపేట ప్రతినిధి : సమాజంలో అన్నివర్గాలకు స్వేచ్ఛ,సామాజిక న్యాయం, సమాన అవకాశాలు దక్కాలన్న లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం సంక్షేమ పథకాల అమలుకు చర్యలు చేపట్టిందని సిద్దిపేట జిల్లా కలెక్టర్ మిక్కిలినేని మనుచౌదరి అన్నారు. ఆదివారం సిద్దిపేట జిల్లా కేంద్రంలోని డిగ్రీ కళాశాల మైదానంలో 76వ గణతంత్ర దినోత్సవ వేడుకల్లో భాగంగా జిల్లా కలెక్టర్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి గౌరవ వందనం చేశారు. ఆనంతరం జిల్లా పోలీస్ కమిషనర్‌తో కలసి పోలీసు గౌరవవందనంస్వీకరించారు. కలెక్టర్ మనుచౌదరి మాట్లాడుతూ మహలక్ష్మి పథకంతో జిల్లాలో 4.14 లక్షల మంది మహిళలకు ఉచిత రవాణ సౌకర్యాన్ని ఉపయోగించటం ద్వార 154 కోట్ల 30 లక్షల లబ్ధి చేకూరిందన్నారు. రాజీవ్ ఆరోగ్యశ్రీ పథకంలో 25 వేల 468 మంది పేదలకు 61 కోట్ల 13లక్షల వైద్య సేవలు అందించినట్లు తెలిపారు. ఇందిరమ్మ ఇండ్ల పథకంలో ప్రతినియోజక వర్గంలో 3500 ఇండ్లు కేటాయించటం జరిగిందన్నారు. మహలక్ష్మి పథకంలో కింద లక్ష 65వేల 912 వినియోగదారులకు 3లక్షల 25వేల గ్యాస్‌సిలిండర్లు పంపిణీ చేసినట్లు తెలిపారు. ఇందుకుగాను 9కోట్ల 84లక్షల సబ్సిడి అందించినట్లు తెలిపారు.గృహజ్యోతి పథకంలో లక్ష 96వేల 860 కుటుంబాలకు 41 కోట్లు సబ్సిడి అందించినట్లు తెలిపారు. లక్ష 10 వేల 934 మంది రైతులకు 921. 18 కోట్ల ఖాతాలో జమచేసినట్లు తెలిపారు. గ్రామస్థాయి నుండి జిల్లా స్థాయి వరకు సిఎం కప్ పోటీలు నిర్వహించి ఎంపికైనక్రీడకారులకు రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపిక చేసినట్లు తెలిపారు. గీత కార్మికులకు కాటమయ్య రక్షక కవచాలు మంజూరు చేసినట్లు తెలిపారు. తరం స్వాతంత్ర్య సమరయోదులకు కలెక్టర్ మనుచౌదరి, ఎస్సీ,ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య,పోలీస్ కమిషనర్ అనురాధలు సన్మానించారు. జిల్లా అదనపు కలెక్టర్ అబ్దుల్ హమీద్, అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా సంక్షేమం లక్ష్యంగా ముందడుగు

### పెద్దపల్లి కలెక్టర్ కోయ శ్రీ హర్ష





ప్రజాపక్షం/పెద్దపల్లి ప్రతినిధి: ప్రజా సంక్షేమం, అభివృద్ధి లక్ష్యంగా ప్రభుత్వ పని తీరు ఉందని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. ఆదివారం గణతంత్ర దినోత్సవం సందర్భంగా సమీకృత జిల్లా కలెక్టరేట్ ప్రాంగణంలో వేడుకలలో కోయ శ్రీ హర్ష, పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు, రామగుండం ఎమ్మెల్యే మక్కన్ సింగ్ రాజ్ ఠాకూర్ లతో కలిసి పోలీసు గౌరవం వందనం స్వీకరించి జాతీయ జెండాను ఆవిష్కరించారు. కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ ఇందిరమ్మ ఇండ్లు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రైతు భరోసా నూతన రేషన్ కార్డుల జారీ వంటి నాలుగు ప్రజా ఉపయోగకరమైన కార్యక్రమాలను గణతంత్ర దినోత్సవం సందర్భంగా నేడు ప్రారంభించు కోవడం సంతోషంగా ఉందని, అర్హులైన చివరి లబ్ధి దారుడి వరకు ప్రతి సంక్షేమ పథకం అమల వుతుందని, ఎవరు ఎటువంటి ఆందోళనకు గురికావాల్సిన అవసరం లేదని అన్నారు.రైతు బాగుంటేనే రాజ్యం బాగుంటుందని బలంగా విశ్వసించే ప్రజా ప్రభుత్వం జిల్లాలో 58 వేల 896 మంది రైతులకు 446 కోట్ల 54 లక్షల రూపాయల మేర 2 లక్షల రుణ మాఫీ చేసిందని, 26 వేల 652 మంది రైతుల నుంచి 2 లక్షల 29 వేల క్వింటాళ్ల కు పైగా సన్న రకం ధాన్యం కొనుగోలు చేసి 85 కోట్ల 33 లక్షల రూపాయలు బోనస్ అందించిందన్నారు. జిల్లా జడ్జి డాక్టర్ హేమంత్ కుమార్, జూనియర్ సివిల్ జడ్జ్ ఎన్. మంజుల, డిసిపి ఎం.చేతన, అదనపు కలెక్టర్ లు జే.అరుణ శ్రీ, డి.వేణు, పెద్దపల్లి రెవెన్యూ డివిజన్ అధికారి బి.గంగయ్య, ప్రజా ప్రతినిధులు, జిల్లా అధికారులు, పోలీస్, వివిధ శాఖల సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## జర్నలిస్టులకు ఆదర్శం సత్యనారాయణ



ప్రజాపక్షం/జగిత్యాల ప్రతినిధి : సీనియర్ జర్నలిస్ట్, మాజీ ఎమ్మెల్సీ ఆర్.సత్యనారాయణ జర్నలిస్టులకు, యువ రాజకీయ నాయకులకు ఆదర్శమని జగిత్యాల ప్రెస్ క్లబ్ అధ్యక్షులు ఎన్నం కిషన్ రెడ్డి, టీడబ్ల్యూజెఫ్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ధ్యావర సంజీవరాజు, జిల్లా అధ్యక్షులు నల్లాల జైపాల్ అన్నారు. మాజీ ఎమ్మెల్సీ సత్యనారాయణ మృతి చెందారు. తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ జిల్లా శాఖ ఆధ్వర్యంలో సంతాపం ప్రకటించారు.జర్నలిస్ట్ నాయకులు మాట్లాడుతూ ఉద్యమ సమయంలో సిద్దిపేట ఉమ్మడి జిల్లా వార్త రిపోర్టర్‌గా పనిచేస్తున్న ఆర్ సత్యనారాయణ బీఆర్ఎస్ తరపున పట్టభద్రుల ఎమ్మెల్సీగా సత్యనారాయణ గెలుపొందారని తెలిపారు.బుగ్గారం ప్రెస్‌క్లబ్ అధ్యక్షులు దూడ జీవన్, జర్నలిస్టులు తిరుణగిరి శ్రీనివాస్, ఆముద లింగారెడ్డి, కొకంటి మహేంద్రనాథ్, మాకు రాజ లింగం,రేణికుంట శ్రీనివాస్,బోరగళ్ల లావణ్యఉన్నారు.

## అర్హులందరికీ ప్రభుత్వ పథకాలు



ప్రజాపక్షం / రాజన్న సిరిసిల్ల ప్రతినిధి : అర్హులందరికి రాష్ట్ర ప్రభుత్వ పథకాలు అందజేస్తామని ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ స్పష్టం చేశారు. వేములవాడ అర్బన్ మండలం శాభాష్‌పల్లి గ్రామంలో తెలంగాణ ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకం, ఇందిరమ్మ ఇళ్లు, నూతన రేషన్ కార్డులు పంపిణీ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ హాజరై లబ్ధిదారులకు అందజేశారు. అనంతరం ప్రభుత్వ విప్ మాట్లాడారు. రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకం, ఇందిరమ్మ ఇళ్లు, నూతన రేషన్ కార్డుల పంపిణీని గణతంత్ర దినోత్సవం సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రారంభించిందని తెలిపారు. ఇందిరమ్మ ఇళ్లు, రేషన్ కార్డుల జారీ నిరంతర ప్రక్రియ అని స్పష్టం చేశారు. జిల్లా ఆడిట్ ఆఫీసర్ శ్రీనివాస్, వేములవాడ ఎంపిడివో మల్లోత్ర పాల్గొన్నారు.

## పద్మశాలీలు ఐక్యత చాటాలి

### మున్సిపల్ చైర్‌పర్సన్ ఆడువాల జ్యోతి లక్ష్మన్



ప్రజాపక్షం/జగిత్యాల టౌన్: పద్మశాలీలు ఎక్కడున్నా ఐక్యతతో ఉండాలని జగిత్యాల మున్సిపల్ చైర్‌పర్సన్ ఆడువాల జ్యోతి లక్ష్మన్ అన్నారు. జగిత్యాల జిల్లా కేంద్రంలోని శ్రీ భక్త మార్కండేయ దేవాలయంలో పద్మశాలీ సేవ సంఘం ఆధ్వర్యంలో, మున్సిపల్ చైర్ పర్సన్‌కు మున్సిపల్ పద్మశాలి కౌన్సిలర్లకు పాలకవర్గం పదవికాలం ముగిసిన సందర్భంగా ఆత్మీయ సత్కారం నిర్వహించారు.ఈ సందర్భంగా మున్సిపల్ చైర్ పర్సన్ ఆడువాల జ్యోతిలక్ష్మణ్ మాట్లాడుతూ అన్ని రంగాల్లో ముందున్న పద్మశాలీలు రాజకీయ రంగంలో వెనుకంజలో ఉన్నారని, రానున్న రోజుల్లో ఐక్యతను చాటి రాజ్యాధికార సాధించుకుందామని అన్నారు. మున్సిపల్ పాలక వర్గం తీర్మానంతో అంగడి బజార్ ప్రాంతంలో చేనేత మరమగ్గం చిహ్నంగా ఏర్పాటు చేసుకోవడం గర్వకారణమన్నారు. అంగడి బట్టల వర్తక సంఘం ఆధ్వర్యంలో దుకాణ సదుపాయాలు కల్పించేందుకు కృషి చేశామని సంఘం అభివృద్ధికి, చేనేత సహకార సంఘం ఎండోమెంట్ నుండి మన సంఘం అధీనంలోకి వచ్చేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. కౌన్సిలర్‌లు క్యాదాసు నవీన్, గుర్రం రాములు, దాసరి లావణ్య, అల్లె గంగాధర్, పద్మశాలి సేవా సంఘ అధ్యక్షులు బోగ గంగాధర్, చిన్న అజీర్, ఉపాధ్యక్షులు బోగ రాజ్‌కుమార్ , జనరల్ సెక్రటరీ గాదాసు రాజేందర్, జాయింట్ సెక్రటరీ మనపురి మహేష్, ట్రేజరర్ కొక్కుల ప్రభాకర్, డైరెక్టర్లు మంచాల జమున, మ్యాన శబరీ, కస్తూరి నరేష్, కొప్పు సందీప్, వేముల శంకర్, సంబరి కళావతి, మాజీ అధ్యక్షులు ఆకుబత్తిని శ్రీనివాస్, దాసరి మహేందర్ , అంగడి బట్టల వర్తక సంఘం అధ్యక్షులు ఎలిగేటి నర్సయ్య, మనపూరి శ్రీనివాస్, పద్మశాలి యువజన సంఘం నాయకులు అలిశెట్టి వేణు, మ్యాన రమేష్, కుసుంబ వినయ్, శేఖర్, కుల సంఘం నాయకులు తదితరులు ఉన్నారు

## లౌకిక రాజ్యంగా కొనసాగేందుకు కృషి చేయాలి



ప్రజాపక్షం/పెద్దపల్లిప్రతినిధి:అంబేద్కర్ రాసిన రాజ్యా ంగం ప్రకారం దేశం లౌకిక రాజ్యం గా కొనసాగేందుకు ప్రజలు, కార్మికులు, అభ్యుదయ వాదులు కృషి చేయాలని వక్తలు అన్నారు. 76వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా ఆదివారం గోదావరిఖని భాస్కర్ రావు భవన్ లో జాతీయ పతాకాలను ఆవిష్కరించిన సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ఎఐటియుసి ఉప ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ మడ్డి ఎల్లా గౌడ్, సిపిఐ నగర కార్యదర్శి కామ్రేడ్ కె.కనకరాజు, గణతంత్ర దినోత్సవ సందేశాన్ని ఇచ్చిన అభ్యుదయ రచయితల సంఘం జాతీయ కార్యవర్గ సభ్యులు వేల్పుల నారాయణ, ఏఐటియుసి ఆర్జీ వన్ బ్రాంచి కార్యదర్శి కామ్రేడ్ ఆరెల్లి పోషం, ఏఐటియుసి ఆర్జీ వన్ బ్రాంచి ఉపాధ్యక్షులు కామ్రేడ్ సంకె అశోక్ అధ్యక్షతన కార్యక్రమం జరిగింది. సిపిఐ, ఏఐటియుసి నాయకులు కె.స్వామి, గోసిక మోహన్, రంగు శ్రీను, ఎస్ వెంకట్ రెడ్డి, సిద్దమల్ల రాజు, సిర్ర మల్లికార్జున్, బోగ సతీష్ బాబు, దొంత సాయన్న, మానాల శ్రీనివాస్, పొన్నాల వెంకటయ్య, కారంపూడి వెంకన్న, నాయిని శంకర్, దాసరి శ్రీనివాస్, బిట్టి వెంకటేశ్వర్లు, బొడిమె సమ్మయ్య, గొడిశల నరేష్, ఎ.వి.ఎస్. ప్రకాశ్, పొన్నం రంజిత్, గడ్డం బాలకృష్ణ, గన్నెర్ల చెంద్రయ్య, మాటేటి శంకర్, సూర్య, ప్రీతం దోరగండ్ల మల్లయ్య ఉన్నారు.

## రిటైర్‌మెంట్ ఉద్యోగులకు బెనిఫిట్స్ ఇవ్వని కాంగ్రెస్



ప్రజాపక్షం/ సిద్దిపేట ప్రతినిధి : ఉద్యోగ విరమణ చేసిన రాష్ట్ర ప్రభుత్వం బెనిఫిట్స్ ఇవ్వకపోవటం వల్ల పదవి విరమణ చేసిన ఉద్యోగులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోంటున్నారని మాజీ మంత్రి హరీష్‌రావు అన్నారు. ఉద్యోగులు పదవి విరమణ పొందితే కుటుంబ సభ్యులు ఆర్థికంగా కొంత బలపడుతామని ఆశపడుతారని, రిటైర్‌మెంట్ బెనిఫిట్స్ కాంగ్రెస్ ప్రభుత్వం ఇవ్వకపోవటం వల్ల న్యాయస్థానాలకు ఆశ్రయించే పరిస్థితి ఏర్పడిందన్నారు. ఆదివారంసిద్దిపేట ఎన్జీఓ భవన్లో ఉద్యోగుల సన్మాన కార్యక్రమలో ముఖ్య అతిథిగా మాట్లాడారు. రాష్ట్రంలో 9వేల మంది ఉద్యోగులు రిటైర్‌మెంట్ అయితే ఒక్క రిటైర్‌మెంట్ ఉద్యోగికి కూడ ప్రభుత్వం డబ్బులు చెల్లించలేదన్నారు. టిన్‌జిఓ అధ్యక్షులు గ్యాదరి పరమేశ్వర్,కార్యదర్శి విక్రం రెడ్డి,మాజీ మున్సిపల్ చైర్మన్ రాజనర్సు, కౌన్సిలర్ తాడురి సాయికుమార్, ఎన్జీఓ భవన్ అధ్యక్షులు అంజయ్య, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



## ఉత్తమ పోలీసు సేవలకు ప్రశంసలు

ప్రజాపక్షం/జగిత్యాల ప్రతినిధి : జగిత్యాల జిల్లాలో ఉత్తమ సేవలందించిన అధికారులు, ఉద్యోగులకు 76వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ ప్రశంసా పత్రాలు అందించారు.పోలీస్ విభాగంలో జగిత్యాల రూరల్ సీఐ కృష్ణా రెడ్డి, గొల్లపల్లి ఎస్సై చిరసతీష్, జగిత్యాల సబ్ డివిజనల్ పోలీస్ కార్యాలయంలో(డీఎస్పీ) విధులు నిర్వహిస్తున్న హెడ్ కానిస్టేబుల్ రాములు, జగిత్యాల ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రిలో వైద్య విధులు నిర్వహిస్తున్న అసిస్టెంట్ ప్రొఫెసర్, ఆర్ఎంఓ విజయ్ కుమార్ రెడ్డి, డీ ఆర్ డీ ఏ శాఖలో పనిచేస్తున్న శ్రావణ్ కుమార్,డిపిఆర్ఓ కార్యాలయంలో పనిచేస్తున్న కనుకయ్య కొండయ్య తో పాటు వివిధ శాఖల్లో పనిచేస్తున్న అధికారులు,ఉద్యోగులు తదితరులు కలెక్టర్ ప్రశంసపత్రాలు అందుకున్నారు. ఉత్తమ సేవలంధించి ప్రశంషా పత్రాలు అందుకున్న అధికారులు, ఉద్యోగులకు జగిత్యాల ప్రెస్ క్లబ్ అధ్యక్షులు ఎన్నం కిషన్ రెడ్డి శుభాకాంక్షలు తెలిపారు.

# ‘జగిత్యాల’లో అందరికీ లబ్ధి





ప్రజాపక్షం/జగిత్యాల ప్రతినిధి : జగిత్యాల జిల్లా వ్యాప్తంగా పట్టణాలు, గ్రామాలల్లో 76వ గణతంత్ర దినోత్సవం వేడుకలు ఘనంగా జరిగాయి.జిల్లా ఎస్పీ అశోక్‌కుమార్ పోలీ స్ ప్రధాన కార్యాలయంలో జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఇందిరా భవన్ లో జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు, ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ఎమ్మెల్సీ తాటిపర్తి జీవన్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులతో కలిసి జెండా ఎగురవేశారు. జిల్లా కేంద్రంలోని పోలీస్ పరేడ్ మైదానంలో ఆదివారం జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అంతకుముందు జిల్లా కలెక్టర్ పోలీసుల గౌరవ వందనం స్వీకరించి పుర ప్రముఖులను, స్వాతంత్ర్య సమరయోధులను, అధికార అనధికారులను కలిసి గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. కలెక్టర్ జిల్లా ప్రగతి నివేదికను వివరిస్తూ ప్రజలనుద్దేశించి ప్రసంగించారు. ఉత్తమ సేవలు అందించిన అధికారులు,ఉద్యోగులకు ప్రశంసాపత్రాలు అందించారు. అలాగే ఫిష్ మొబైల్ 10 లక్షల గల వాహనాన్ని పంపిణీ చేశారు. అర్హత గల మహిళా సంఘాలకు బ్యాం కు లింకేజీ ద్వారా 64, కోట్ల చెక్కును పంపిణీ చేశారు.అనంతరం వివిధ శాఖల ద్వారా అమలవుతున్న కార్యక్రమాలు, సాధించిన ప్రగతిని తెలిపేలా ఏర్పాటు చేసిన స్టాల్స్‌ను అయన తిలకించి వివరాలను తెలుసుకున్నారు. పోలీస్ శాఖ ఆధ్వర్యంలో డాగ్ స్క్వాడ్ బృందం తో గౌరవ వందనం తెలియజేసి. డా గ్ స్క్వాడ్ విన్యాసాలు ఆకట్టుకున్నాయి. మున్సిపల్ కార్యాలయంలో జగిత్యాల ప్రెస్ క్లబ్ అధ్యక్షులు ఎన్నం కిషన్‌రెడ్డి పాత్రికేయులతో కలిసి జాతీయ జెండా ఎగురవేశారు.గణతంత్ర వేడుకల్లో ధర్మపురి శాసనసభ్యులు, ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్,జగిత్యాల ఎమ్మెల్సీ తాటిపర్తి జీవన్ రెడ్డి, జగిత్యాల శాసన సభ్యులు డాక్టర్ సంజయ్‌కుమార్, మున్సిపల్ చైర్మన్ ఆడువల జ్యోతి, ఎస్పీ అశోక్ కుమార్, అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఏకకాలంలో పథకాలు అమలు చారిత్రాత్మకం



ప్రజాపక్షం / ధర్మపురి : ఏకకాలంలో ఇన్ని ప్రభుత్వ పథకాలు అమలు చేసిన ఘనత ఒక్క తెలంగాణ రాష్ట్రానిదేనని ఇది ఒక్క చారిత్రాత్మకమని రాష్ట్ర ప్రభుత్వ విప్, ధర్మపురి ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అన్నారు.ధర్మపురి మండలం కమలాపూర్ గ్రామ ంలో ఆదివారం పథకాలను అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ప్రారంభించారు.లబ్దిదారులకు మం జూరు పత్రాలను అందజేశారు. గ్రామంలో అర్హులైన 61 మందికి రేషన్ కార్డులు, 142 మందికి ఇందిరమ్మ ఇల్లు, 768 మంది లబ్ధిదారులకు రూ.లు 47లక్షల రైతు భరోసాను అందించారు. ప్రభుత్వ విప్ మాట్లాడుతూ ధర్మపురి నియోజకవర్గంలో అర్హులైన ప్రతి లబ్దిదారుడికి ఆయా పథకాలు అందజేసే బాధ్యత తనదేనన్నారు. ఏఎంసి చైర్‌పర్సన్ చిలుముల లావణ్య లక్ష్మణ్, ప్రత్యేక అధికారి రాంచందర్, ఎంపిడివో రవీందర్, తహశీల్దార్ కృష్ణచైతన్య, డిటీ సుమన్, నాయకులు దినేష్, లక్ష్మణ్, వేముల రాజేష్, జక్కు రవీందర్, చీపిరిశెట్టి రాజేష్, సుధాకర్‌రావు, కుమ్మరి లక్ష్మణ్ ఉన్నారు.

ఫోకస్

# ఆరోగ్యం

## గుల్లల్లో 'యాంటీమైక్రోబియల్' లక్షణాలు



వివిధ రుగ్మతలకు విపరీతంగా యాంటీబయాటిక్స్ వాడకం వల్ల, క్రమంగా వాటి ప్రభావం తగ్గుతున్నది. మరో రకంగా చెప్పాలంటే, యాంటీబయాటిక్స్‌ను ఎదుర్కొనే శక్తిసామర్థ్యాలను వైరస్‌లు పెంపొందించుకుంటున్నాయి. వైద్య నిపుణులకు సవాలుగా నిలిచిన ఈ సమస్యకు పరిష్కారం త్వరలో లభించే అవకాశాలు ఉన్నాయి. తాజా అధ్యయనం ప్రకారం నత్త (ఓస్టెర్) జాతులకు చెందిన గుల్లల్లో యాంటీమైక్రోబియల్ లక్షణాలు ఉన్నాయి. ఓస్టెర్ హెమోలింఫ్ (రక్తంతో సమానం) నుంచి వేరు చేసిన యాంటీమైక్రోబియల్ ప్రొటీన్లు కొన్ని ఔషధ నిరోధక బాక్టీరియాలను చంపగలవు. అంతేగాక ఇవి సాంప్రదాయ యాంటీబయాటిక్స్ సామర్థ్యాన్ని కూడా మెరుగుపరుస్తాయి. న్యుమోనియా, టాన్సిల్సిలిటస్, రుమాటిక్ జ్వరాలకు వాడే యాంటీబయాటిక్స్ పనితీరు మెరుగుపడేందుకు గుల్లల్లోని యాంటీమైక్రోబియల్ లక్షణాలు ఉపయోగపడతాయి. ప్రస్తుతం మనం ఉపయోగించే 90 శాతానికిపైగా యాంటీబయాటిక్స్ ప్రకృతి నుండి తీసుకున్నవే. ఇటీవలి అభివృద్ధిలో ఉన్న 65 శాతం యాంటీబయాటిక్స్‌కు కూడా ఇదే వర్తిస్తుంది. ఓవల్ లేదా పియర్ ఆకారంలో ఉండి, పైన పెంకులుగల గుల్లలు ప్రపంచ వ్యాప్తంగా లోతులేని సముద్ర జలాల్లో విరివిగా కనిపిస్తాయి. కొన్ని రకాల నత్తలను దిబ్బల్లో నివాసాలు ఏర్పాటు చేసుకుంటాయి. ఆహార గుల్లలు అప్పుడప్పుడు ముత్యాలను ఉత్పత్తి చేస్తాయి. అయినప్పటికీ ఇవి ముత్యాల గుల్లల మాదిరి ఉండవు. వీటిని బివాల్వ్ కుటుంబానికి చెందినవిగా వర్గీకరించారు. వీటిలో కాల్షియం, ప్రొటీన్లు అధికంగా ఉన్నాయి. వేల సంవత్సరాలుగా మనిషికి ఆహారంలో భాగమయ్యాయి. వీటి నుంచి సేకరించిన యాంటీమైక్రోమయల్ ప్రొటీన్లు ఔషధ పరిశ్రమలో విప్లవాత్మక మార్పులు తీసుకురావడం ఖాయంగా కనిపిస్తున్నది.

# డెంగ్యూ ముందస్తు హెచ్చరిక వ్యవస్థ

ఉష్ణమండల వ్యాధుల్లో ప్రమాదకరమైన డెంగ్యూ వ్యాప్తి ముందుగానే కనిపెట్టి, హెచ్చరించే వ్యవస్థను రూపొందుతున్నది. పూణేలోని ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ట్రాపికల్ మెటియోరాలజీ (ఐఐటిఎం) నేతృత్వంలోని అధ్యయన బృందం నివేదికను అనుసరించి, వాతావరణ మార్పు డెంగ్యూ వ్యాప్తిని ఎలా ప్రభావితం చేస్తుందో ఈ వ్యవస్థ అన్వేషిస్తుంది. సంభావ్య వ్యాప్తిని అంచనా వేసి, ముందస్తు హెచ్చరికలు జారీ చేస్తుంది. వర్షపాతం హెచ్చుతగ్గులు, రుతుపవనాలలో తేమ 60 నుంచి 78 శాతం స్థాయికి చేరుకోవడం వంటి అంశాలు డెంగ్యూ వ్యాప్తిని ప్రేరేపిస్తాయి. అదే విధంగా 150 మిల్లీ మీటర్ల కంటే ఎక్కువ వర్షపాతం దోమల వ్యాప్తిని తగ్గిస్తుంది. ఈ మార్పులను అధ్యయనం చేయడానికి వ్యవస్థ ఏర్పడనుంది. పెరుగుతున్న ఉష్ణోగ్రతల కారణంగా 2050 నాటికి భారతదేశంలో డెంగ్యూ సంబంధిత మరణాలను 40 శాతం వరకూ పెరుగుతాయని ప్రపంచ ఆరోగ్య సంస్థ (డబ్ల్యుహెచ్ఒ) చేసిన హెచ్చరికను ఈ సందర్భంగా ప్రస్తావించుకోవాల్సిన అవసరం ఉంది.



డెంగ్యూ వ్యాధి కారకాలను, పరిస్థితులను గమనించి, హెచ్చరించడం వల్ల, దాని వ్యాప్తిని నిరోధించవచ్చు. ఇప్పటి వరకూ ముందస్తు సమాచార వ్యవస్థ సక్రమంగా లేని కారణంగా డెంగ్యూ వ్యాప్తిని అడ్డుకోవడం కష్టమవుతున్నది. అధిక జ్వరం, విపరీతమైన తలనొప్పి, కళ్ల వెనుకభాగంలో నొప్పి, తీవ్రమైన కీళ్ల నొప్పులు, కండరాల నొప్పులు వంటి లక్షణాలు ఉంటే వైద్య పరీక్షలు చేయించుకోవడం శ్రేయస్కరం. ప్రస్తుత పరిస్థితుల్లో, రక్త పరీక్షల ద్వారా రోగ నిర్ధారణ జరుగుతుంది, కానీ డెంగ్యూకి నిర్దిష్ట చికిత్స లేదు. అందుకే, ముందస్తు సమాచారం ఉంటే, వ్యాప్తిని నిరోధించడానికి కట్టుదిట్టమైన చర్యలు తీసుకునే అవకాశం ఉంటుంది.

## 'కవాసకి'తో జాగ్రత్త..

ఇటీవల 'కవాసకి' వ్యాధిపై సర్వత్రా ఆందోళన వ్యక్తమవుతున్నది. ప్రముఖ హాస్య నటుడు మునావర్ ఫరూఖీ తన చిన్న కొడుకు 'కవాసకి'తో బాధపడుతున్నాడని ప్రకటించడంతో, అందరి దృష్టి ఈ వ్యాధిపై కేంద్రీకృతమైంది. ఆరోగ్య సంస్థలు సైతం ఈ వ్యాధి పట్ల అప్రమత్తంగా ఉండాల్సిందిగా సూచిస్తున్నాయి. ఇది అరుదైన వ్యాధి. జ్వరం, రక్తనాళాల వాపు ఈ వ్యాధి ప్రధాన లక్షణాలు. 5 సంవత్సరాలు లేదా అంతకంటే తక్కువ వయసుగల పిల్లలకు ఈ వ్యాధి సోకుతుంది. 1967లో ఈ వ్యాధిని జపాన్‌లో గుర్తించారు. జపాన్ వెలుపల మొదటి కేసు హవాయిలో, 1976లో నమోదైంది. ఇప్పటి వరకూ ఈ వ్యాధికి కారణాలను ఎవరూ గుర్తించలేదు. శీతాకాలం చివరిలో, వసంత రుతువు ప్రారంభంలో 'కవాసకి' కేసులు ఎక్కువగా నమోదవుతున్నట్టు గణాంకాలు స్పష్టం చేస్తున్నాయి. పిల్లలలో గుండె జబ్బుల సాధారణ లక్షణాలకూ, 'కవాసకి' రోగ లక్షణాలకూ దగ్గరి సంబంధం ఉంది. ఈ వ్యాధి నేరుగా రోగనిరోధక వ్యవస్థ రక్తనాళాలపై దాడి చేస్తుంది. ఫలితంగా చర్మం ఎర్రబడి, వాపు కనిపిస్తుంది. గుండె కండరాలకు రక్తాన్ని తీసుకెళ్లే కరోనరీ ధమనులను ప్రభావితం చేస్తుంది కాబట్టి, 'కవాసకి'పై ఆందోళనలు పెరుగుతున్నాయి. వ్యాధి సోకిన తర్వాత జ్వరం కనీసం ఐదు రోజులు ఉంటుంది. కళ్లు ఎర్రబడతాయి. శరీరంపై దద్దుర్లు కనిపిస్తాయి. తరచుగా ఛాతి, గజ్జ ప్రాంతంలో ఇవి అధికం. కాళ్లూ, చేతులు ఉబ్బుతాయి. పెదవులు పగిలి, వాపు కనిపిస్తుంది. నాలుగు ఎర్రగా మారుతుంది. సాధారణంగా 'కవాసకి' వ్యాధికి ఆసుపత్రుల్లో ఇమ్యునోగ్లోబలిన్ (ఐవిఐజి) యాంటీబాడీస్‌కు సంబంధించిన ఇంట్రావీనస్ (ఐవి) ద్వారా చికిత్స అందిస్తారు. జ్వరాన్ని, వాపులను తగ్గించడానికి ప్రాధాన్యం ఇస్తారు. 'కవాసకి' రోగ లక్షణాలు కనిపించిన వెంటనే వైద్యులను సంప్రదించడం అత్యవసరం.



## జన్యు పరిశోధనలకు చేయూత

దేశంలో జన్యు పరిశోధనలకు చేయూతనిచ్చే క్రమంలో, జీనోమ్ ఇండియా ప్రాజెక్ట్ (జిఐపి) కింద ఇండియన్ జెనోమిక్ డేటా (ఐజిడి) సెట్ ఆరభమైంది. డేటా ప్రోటోకాల్స్ మార్పిడి కోసం ప్రేమ్‌వర్క్, ఇండియన్ బయోలాజికల్ ఫ్రేమ్‌వర్క్ న్యూఢిల్లీని జీనోమ్ ఇండియా డేటా కాన్‌క్లేవ్‌లో ప్రారంభం కావడం భారత వ్యవసాయ, పర్యావరణ, ఆరోగ్య రంగాల్లో గొప్ప మైలురాయి. జెనోమిక్స్‌లో భారతదేశం ఇప్పుడు అగ్రస్థానానికి ఎగబాకింది. ఇండియన్ జెనోమిక్ డేటా సెట్ అనేది మొత్తం 10,000 జీనమోమ్ సీక్వెన్సింగ్ (డబ్ల్యుజిఎస్) నమూనాలను కలిగి ఉన్న సమగ్ర భారతీయ జన్యుసంబంధ డేటా. ఈ డేటా ప్రపంచ పరిశోధకులకు జన్యు నమూనాలకు ప్రాప్యతను అందిస్తుంది. జెనోమిక్ డేటాలో స్వీయవిశ్వాసాన్ని పెంపొందిస్తుంది. లైఫ్ సైన్స్ డేటా కోసం భారతదేశం యొక్క మొట్టమొదటి జాతీయ రిపోజిటరీ అయిన ఇండియన్ బయోలాజికల్ డేటా సెంటర్ (ఐబిడిసి)లో సమాచారాన్ని నిక్షిప్తం చేశారు. దీనితో డేటా ఇప్పుడు ప్రపంచవ్యాప్తంగా పరిశోధకులకు అందుబాటులో ఉంది. జన్యుశాస్త్ర పరిశోధన, నిర్దిష్టమైన వైద్య పురోగతికి మద్దతునిస్తుంది. డిపార్ట్మెంట్ ఆఫ్ బయోటెక్నాలజీ (డిబిటి) ద్వారా 2021లో విడుదలైన 'బయోటెక్ ప్రైడ్ మార్గదర్శకాలు' భారతదేశంలోని పరిశోధనా సమూహాలలో జీవసంబంధమైన డేటా మార్పిడిని అనుమతిస్తుంది. హర్యానాలోని రీజనల్ సెంటర్ ఫర్ బయోటెక్నాలజీ (ఆర్‌సిబి)లో ఉన్న ఇండియన్ బయోలాజికల్ డేటా సెంటర్ (ఐబిడిసి) ఈ ప్రాజెక్టు మార్గదర్శకాలను తాజాగా విడుదల చేసింది. దేశంలో జన్యు వైవిధ్యాన్ని మ్యాపింగ్ చేసే లక్ష్యంగా పేర్కొంది. దేశంలోని విభిన్న జనాభా సమూహాల జన్యువులను క్రమం చేయడం, విశ్లేషించడం ధ్యేయమని స్పష్టం చేసింది. మన దేశంలో 4,600 కంటే ఎక్కువ విభిన్న జనాభా సమూహాలు ఉన్నాయని అంచనా. మొదటి దశ కేన్సర్, మధుమేహం, అరుదైన వ్యాధులతో బాధపడేవారి జన్యువులను క్రమం చేయడంపై ఈ ప్రాజెక్టు దృష్టి పెడుతుంది. వ్యాధిగ్రస్తమైన జన్యువులను ఆరోగ్యకరమైన జన్యువులతో పోల్చడం ద్వారా, ఈ పరిస్థితులకు అనుసంధానించిన జన్యువులను గుర్తించడంలో ఈ అధ్యయనాలు సహాయపడతాయి. ఒక వక్రీకృత ఆకారంతో, రెండు తంతువులు ఉన్న అణువును డిఎన్ఎగా పిలుస్తారు. దీనిని డబుల్ హెలిక్స్ అని కూడా అంటారు. వంశపారంపర్యమైన డిఎన్ఎ లోపాలను కూడా సరిదిద్దే అవకాశాలు భవిష్యత్తులో ఉంటాయని పరిశీలకుల నమ్మకం. కేవలం ఆరోగ్య రంగంలోనే గాక, వ్యవసాయ, పర్యావరణ రంగాల్లోనూ జీనోమ్ ఇండియా ప్రాజెక్ట్ డాటా ఉపయోగపడుతుంది. పంటల పెంపకం నుంచి చీడల నిరోధకత వరకూ ఎన్నో రకాలుగా వ్యవసాయాభివృద్ధికి జన్యు పరిశోధనలు, సమాచారం పనికివస్తుంది. పర్యావరణ స్థిరత్వాన్ని పెరుగుపరచగల జన్యు వైవిధ్యంపై అంతర్దృష్టులను కల్పిస్తుంది.



ఈ శీర్షికన ఇచ్చిన సమాచారం కేవలం పాఠకుల అవగాహన కోసం మాత్రమే. ఆరోగ్య సమస్యలకు వైద్యులను సంప్రదించడం తప్పనిసరి

# రాజ్యాంగ పరిరక్షణకు కృషి చేద్దాం

### సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి తక్కళ్లపల్లి శ్రీనివాస్‌రావు సిపిఐ కార్యాలయాల్లో ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు

**ప్రజాపక్షం/హనుమకొండ ప్రతినిధి :** ఎందరో మహనుభావుల కృషితో ఏర్పడిన రాజ్యాంగ పరిరక్షణకు ప్రతిఒక్కరూ కృషి చేయాలని సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి తక్కళ్లపల్లి శ్రీనివాస్‌రావు పిలుపునిచ్చారు. హనుమకొండ బాలసముద్రంలోని సిపిఐ జిల్లా కార్యాలయంలో ఆదివారం 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ కార్యాలయంపై జాతీయ జెండాను సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి తక్కళ్లపల్లి శ్రీనివాస్‌రావు ఎగురవేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కేంద్రంలో నరేంద్ర మోదీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత రాజ్యాంగ సంస్థలను నిర్వీర్యం చేస్తున్నారన్నారు. అంబేద్కర్ అందించిన రాజ్యాంగం స్థానంలో మనుస్మృతిని ప్రవేశ పెట్టేందుకు ప్రయత్నం చేస్తున్నారన్నారు. అందుకే ఈ గణతంత్ర దినోత్సవం సందర్భంగా రాజ్యాంగ పరిరక్షణకు ప్రతిఒక్కరూ ప్రతిన బూనాలని కోరారు. కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు నేదునూరి జ్యోతి, హనుమకొండ కార్యదర్శి కర్రె బిక్షపతి, రాష్ట్ర సమితి సభ్యులు ఆదరి శ్రీనివాస్, సీనియర్ నాయకులు మోతె లింగారెడ్డి, జిల్లా నాయకులు మునగాల బిక్షపతి, బాషబోయిన సంతోష్, నేదునూరి రాజమౌళి, కొట్టెపాక రవి, ఏదునూరి వెంకట్రాజం,సుదర్శన్, రమేష్ దేవా, మాలోతు శంకర్,యాళ్ల సంజయ్ తదితరులు పాల్గొన్నారు.

**నిజామాబాద్ :** గణతంత్ర దినోత్సవ వేడుకలను జిల్లాలో సిపిఐ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. జిల్లా కేంద్రంలోని ఎస్‌సిఐ అంబేద్కర్ కాలనీ హమాలీ యూనియన్ కార్యాలయం ఎదుట జాతీయ జెండాను సిపిఐ జిల్లా కార్యదర్శి పి.సుధాకర్ ఎగురవేశారు. కార్యక్రమంలో సిపిఐ నాయకులు పాల్గొన్నారు.

**సిద్దిపేట :** సిద్దిపేట జిల్లా కేంద్రంలో సిపిఐ కార్యాలయంలో గణతంత్య్ర దినోత్సవ వేడుకలను ఆదివారం ఘనంగా నిర్వహించారు. సిపిఐ జిల్లా కార్యదర్శి మందపవన్ జాతీయ జెండాను ఆవిష్కరించి గౌరవవందనం చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ రాజ్యాంగ సంస్థల పరిరక్షణకు అందరు కలసికట్టుగా ఉద్యమించాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో సిపిఐ, ఎఐటియుసి, ఎఐవైఎఫ్, ఎఐఎస్‌ఎఫ్ నాయకులు పాల్గొన్నారు.

**మహబూబాబాద్ :** మహబూబాబాద్ జిల్లా కేంద్రంలోని సిపిఐ కార్యాలయంలో గణతంత్ర దినోత్సవ వేడకలను ఘనంగా నిర్వహించారు. సిపిఐ జిల్లా కార్యదర్శి బి.విజయసారథి జాతీయ జండా ఎగురవేశారు. కార్యక్రమంలో సిపిఐ మున్సిపల్ ఫ్లోర్‌లీడర్ బి.అజయ్‌సారథిరెడ్డి, పెరుగుకుమార్, రేషపల్లి నవీన్, చింతకుంట్ల వెంకన్న, మామిండ్ల సాంబలక్ష్మి , ఎండిఫాతిమా, వీరవెల్లి రవి, జలగం ప్రవీణ్, ఎండి మహమూద్, మాలోత్ రవీందర్, తోట రాజకుమారి, మంద శంకర్, ఎర్రోజు పద్మ, మైస శ్రీనివాస్, రవిచంద్రబోస్, డి.రమేష్, తోట రమేష్, సింగు శ్రీనివాస్, నక్క నాగార్జున,నూనావత్ బాలు, పాల శ్రీను తదితరులు పాల్గొన్నారు.

### దేశంకోసం ప్రాణాలర్పించిన యోధుల వారసులు కమ్యూనిస్టులే

**కొత్తగూడెం టౌన్ :** దేశం కోసం ప్రాణాలర్పించిన యోధుల వారసులు కమ్యూనిస్టులేనని సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్‌కె.సాబీర్ పాషా అన్నారు. గణతంత్ర దినోత్సవం సందర్భంగా ఆదివారం ఆటో, భవన నిర్మాణ కార్మికులు, హమాలీ, పార్టీ కార్యాలయంతో పాటు వివిధ బస్తీల్లో జాతీయ జెండాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఏర్పాటైన సభల్లో సాబీర్ మాట్లాడుతూ సర్వసత్తాక సామ్యవాద, లౌకిక ప్రజాస్వామిక గణతంత్ర దేశాన్ని పరిరక్షించుకోవడంతో పాటు గణతంత్ర రాజ్యాన్ని కాపాడుకునే బాధ్యత ప్రతిఒక్కరిపై ఉందన్నారు. కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు దుర్గరాసి వెంకటేశ్వర్లు, సలిగంటి శ్రీనివాస్, జిల్లా సమితి సభ్యులు కంచర్ల జమలయ్య, వాసిరెడ్డి మురళి, గెద్దాడు నగేష్, కె రత్నకుమారి, ఎస్‌కె ఫహీమ్, పోలమూరి శ్రీనివాస్, కౌన్సిలర్లు ధర్మరాజు, బోయిన విజయ్ కుమార్, నాయకులు మాచర్ల శ్రీనివాస్, యూసుఫ్, పిడుగు శ్రీనివాస్, పోగుల కోటేశ్వరరావు, గుత్తుల శ్రీనివాస్, ఖయూమ్, యాంద్ర మహేష్, నేరెళ్ల రమేష్, కృష్ణ, ధనలక్ష్మి, షాహీన్, విజయలక్ష్మి, రామకృష్ణ, ఇర్ఫాన్, జహీర్, అస్మత్, జోసెఫ్, రాకేష్, షమీమ్ తదితరులు పాల్గొన్నారు.

**రాజన్న సిరిసిల్ల :** గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని రాజన్న సిరిసిల్ల జిల్లా సిపిఐ కార్మిక భవనంలో జిల్లా కార్యదర్శి గుంటి వేణు జాతీయ జెండా ఆవిష్కరించారు. కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు మంద సుదర్శన్, సిపిఐ జిల్లా నాయకులు సోమ నాగరాజు, తిరుపతిరెడ్డి, శ్రావణపెల్లి మల్లేశం, కొంక విజయ్, తన్నీరు రామస్వామి, బాలరాజు, శంకర్, ఆనంద్, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

### రాజ్యాంగ ఫలాలు అర్హులకు అందాలి

**సూర్యాపేట :** రాజ్యాంగం అందించిన ఫలాలు అర్హులైన ప్రతి ఒక్కరికి అందేలా ప్రభుత్వాలు చూడాలని సిపిఐ జిల్లా కార్యదర్శి బెజవాడ వెంకటేశ్వర్లు అన్నారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని కామ్రేడ్ ధర్మభిక్షం భవన్ (సిపిఐ కార్యాలయం)లో గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. జాతీయ పతాకాన్ని బెజవాడ వెంకటేశ్వర్లు ఆవిష్కరించగా పార్టీ పతాకాన్ని పట్టణ కార్యదర్శి బూర వెంకటేశ్వర్లు ఎగురవేశారు. కార్యక్రమంలో మహిళ సమాఖ్య రాష్ట్ర ఉపాధ్యక్షురాలు ఉస్తె సృజన, రాష్ట్ర కౌన్సిల్ సభ్యురాలు అనంతుల మల్లేశ్వరి, ఎఐటియుసి జిల్లా గౌరవ అధ్యక్షులు దంతాల రాంబాబు, ప్రాంతీయ గౌరవ అధ్యక్ష, కార్యదర్శులు చామల అశోక్ కుమార్, నిమ్మల ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

**భువనగిరిరూరల్:** రాజ్యాంగ పరిరక్షణ కోసం కలిసికట్టుగా పని చేయాలని సిపిఐ జిల్లా కార్యదర్శి గోదా శ్రీరాములు అన్నారు. గణతంత్ర దినోత్సవం సందర్భంగా ఆదివారం జిల్లా కేంద్రంలోని సిపిఐ కార్యాలయ ఆవరణలో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన సిపిఐ జిల్లా కార్యదర్శి గోద శ్రీరాములు జాతీయ జెండా ఎగుర వేశారు. కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ఏశాల అశోక్, ఎఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎండి ఇమ్రాన్, ఎఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు వస్తువుల అభిలాష్, సిపిఐ భువనగిరి పట్టణ కార్యదర్శి పుట్ట రమేష్, భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు దాసరి లక్ష్మయ్య, పట్టణ సహాయ కార్యదర్శి చింతల మల్లేశం, కార్యవర్గ సభ్యులు చింతల పెంటయ్య, నాయకులు చొప్పరి సత్తయ్య, ఎండి బాబా, ఎండి రేష్మ, నాగపురి యాదగిరి, గుజ్జ సత్యనారాయణ, సామేలు పాల్గొన్నారు.

**నల్లగొండ :** అంబేద్కర్ రచించిన రాజ్యాంగాన్ని మార్చాలని కుట్ర పన్నుతున్న కేంద్ర ప్రభుత్వ వైఖరికి వ్యతిరేకంగా ప్రజాస్వామ్యవాదులు లౌకికవాదులు కమ్యూనిస్టులు ఐక్యంగా పోరాడాలని సిపిఐ జిల్లా కార్యదర్శి నెల్లికంటి సత్యం అన్నారు. గణతంత్ర దినోత్సవ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యాలయంలో జాతీయ జెండాను పార్టీ సీనియర్ నాయకులు మల్లెపల్లి ఆదిరెడ్డి ఆవిష్కరించారు. కార్యక్రమంలో పార్టీ జిల్లా సహాయ కార్యదర్శి పల్లా దేవేందర్‌రెడ్డి, ఎల్.శ్రావణ్ కుమార్, జిల్లా కార్యవర్గ సభ్యులు పబ్బు వీరస్వామి, బొల్గురి నరసింహ, రమేష్, లెనిన్, ముత్యాలు, కెవిఎస్ రెడ్డి, సుజాత, వెంకన్న, యాదయ్య పాల్గొన్నారు.

**కరీంనగర్ :** భారతదేశ రాజ్యాంగ పరిరక్షణ కోసం, దేశంలోని ప్రజలందరూ స్వేచ్ఛ, సమానత్వం, పౌరహక్కుల సాధన కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాల్సిన అవసరం ఉందని సిపిఐ జిల్లా కార్యదర్శి మర్రి వెంకటస్వామి పిలుపునిచ్చారు. గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని సిపిఐ జిల్లా కార్యాలయం బద్దం ఎల్లారెడ్డి భవన్ వద్ద ఏర్పాటు చేసిన జాతీయ పతాకాన్ని మర్రి వెంకటస్వామి ఎగురవేశారు. కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు పొనగంటి కేదారి, నగర కార్యదర్శి కసిరెడ్డి సురేందర్‌రెడ్డి, జిల్లా కౌన్సిల్ సభ్యులు కటికరెడ్డి బుచ్చన్న యాదవ్, పైడిపల్లి రాజు, కిన్నెర మల్లవ్వ, బోనగిరి మహేందర్, కంది రవీందర్, బూడిద సదాశివ, నాయకులు కొట్టె అంజలి, చెంచల మురళి, నాయిని సురేష్, సంతోష్ చారి, గోపి, మహేందర్‌రెడ్డి, వెంకట్రాములు, సాంబయ్య, ప్రకాష్, వినయ్ తదితరులు పాల్గొన్నారు.

**మహబూబ్‌నగర్ :** సిపిఐ జిల్లా కార్యాలయంలో గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహింరు. జాతీయ జెండాను సిపి జిల్లా కార్యదర్శి బి.బాలకిషన్ ఆవిష్కరించారు. కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కొండపల్లి రాము, కౌన్సిల్ సభ్యులు చాంద్‌బాషా కోట, కదిరి నరసింహ, సత్యనారాయణరెడ్డి, మహిళా సమాఖ్య జిల్లా ప్రధాన కార్యదర్శి పద్మావతి, ఎఐఎస్ఎఫ్ అధ్యక్ష కార్యదర్శులు లక్ష్మణ్, రాజశేఖర్, నాయకులు ఎస్కే దావీద్, ఆనంద్, శ్రావణ్ కుమార్, శివన్న, గూడుబాషా, ఇందిరమ్మ, పద్మ, అనసూయ, విగ్నేష్, తదితరులు పాల్గొన్నారు.

**జనగామ :** గణతంత్ర దినోత్సవం సందర్భంగా సిపిఐ జిల్లా కార్యాలయంలో పార్టీ జిల్లా కార్యదర్శి సిహెచ్ రాజారెడ్డి జాతీయ జెండా ఎగురవేశారు. సిపిఐ కార్యాలయం గబ్బెట గోపాల్‌రెడ్డి భవన్‌లో జెండావిష్కరణ చేసిన అనంతరం జిల్లా సహాయ కార్యదర్శి ఆది సాయన్న అధ్యక్షత జరిగిన కార్యక్రమంలో సోమయ్య, ఆకుల శ్రీనివాస్, చింతకింది అరుణ, చామకూర యాకూబ్ దయా నగేష్, పుప్పాల ఐలయ్య, చామకూర యాకూబ్, బుడిగె వీరస్వామి, తిప్పారపు సిద్దులు, దయా నగేష్, చామకూర తిరుమలేష్‌తో పాటు పెద్ద ఎత్తున కార్మికులు పాల్గొన్నారు.




































## బల్దియాలో గణతంత్ర దినోత్సవ వేడుకలు



**ప్రజాపక్షం/ఖిలా వరంగల్:** గణతంత్ర దినోత్సవం సందర్భంగా ఆదివారం గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయంలో నగర మేయర్ గుండు సుధారాణితో కలిసి కమిషనర్ డాక్టర్ అశ్విని తానాజీ వాకడే జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు, బల్దియాలోని అన్ని విభాగాల అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఇచ్చిన హామీలన్నీ నెరవేరుస్తాం

ప్రభుత్వ విప్ డాక్టర్ రాంచంద్రునాయక్



**ప్రజాపక్షం/మరిపెడ:** కాంగ్రెస్ అంటేనే నమ్మకమని, పేద బడుగు బలహీన వర్గాల కోసం నాటి నుంచి నేటి వరకూ ప్రత్యేక చట్టాలు రూపొందిస్తూ వారి అభ్యున్నతికి పాటుపడుతున్న పార్టీ కాంగ్రెస్ అని ప్రభుత్వ విప్, డోర్నకల్ ఎమ్మెల్యే డాక్టర్ జాటోతు రాంచంద్రునాయక్ అన్నారు. ఆదివారం ప్రభుత్వం అందిస్తున్న నాలుగు సంక్షేమ పథకాల పట్ల హర్షం వ్యక్తం చేస్తూ మరిపెడ మండల కేంద్రంలోని ఆర్అండ్‌బి అతిథిగృహం వద్ద కాంగ్రెస్ శ్రేణులు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, డిప్యూటీ సిఎం భట్టి విక్రమార్క చిత్రపటాలకు క్షీరాభిషేకం చేశారు. జిల్లా కాంగ్రెస్‌నాయకులు ఒంటికొమ్ము యుగంధర్‌రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు పెండ్లి రఘువీరారెడ్డి,పట్టణ అధ్యక్షులు షేక్ తాజొద్దీన్, జిల్లా ప్రధాన కార్యదర్శి గుగులోత్ రవినాయక్, మైనార్టీ నాయకులు షేక్ అఫ్జల్, మాజీ సర్పంచ్ పానుగోతు రాంలాల్, మాజీ ఎంపిటిసి గంధసిరి అంబరీష, మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## కర్సిహ్యాండ్ రైటింగ్‌లో తెలంగాణ స్టేట్ ఫస్ట్‌లో... నిలిచిన కావ్య



**ప్రజాపక్షం/జనగామ టౌన్:** పట్టణంలోని సెయింట్ మేరీస్ స్కూల్‌లో 5వ తరగతి చదువుతున్న జాజాల కావ్య కర్సిహ్యాండ్ రైటింగ్‌లో తెలంగాణ స్టేట్ ఫస్ట్ రావడంతో గణతంత్ర దినోత్సవ వేడుకలలో పాఠశాల ప్రిన్సిపల్ జగన్‌మోహన్ చేతుల మీదుగా బెస్ట్ అవార్డు అందుకున్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## పేదల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు



**ప్రజాపక్షం/జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి :** సంక్షేమానికి దిక్సూచిగా తెలంగాణ రాష్ట్రమని, పేద ప్రజల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యమని భూపాలపల్లి ఎమ్మెల్యే గాండ్ర సత్యనారాయణ రావు అన్నారు. ఆదివారం భూపాలపల్లి మండలం రాంపూర్‌లో పండుగ వాతావరణంలో ప్రారంభమైన రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇళ్లు, రేషన్ కార్డుల పంపిణీ లబ్ధిదారులకు జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మతో కలిసి ఎమ్మెల్యే చేతుల మీదుగా అందజేశారు. ఈ కార్యక్రమాలో డిసిసి అధ్యక్షుడు, రాష్ట్ర ట్రేడ్ ప్రమోషన్ కార్పొరేషన్ చైర్మన్ అయిత ప్రకాష్ రెడ్డి, భూపాలపల్లి మండల రూరల్ అధ్యక్షుడు సుంకర రామచంద్రయ్య, ఈ సమావేశాల్లో మండల ప్రత్యేక అధికారులు నారాయణరావు, కుమారస్వామి, తహసీల్దారులు శ్రీనివాసరావు, సత్యనారాయణ స్వామి, ఎంపిడిఒలు ఇక్బాల్ హుస్సేన్, భాస్కర్, సింగిల్ విండో చైర్మన్ కుమార్ యాదవ్, భూపాలపల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ కిష్టయ్య, వైస్ ప్రెసిడెంట్ రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

## అర్హులైన లబ్ధిదారులందరికీ సంక్షేమ పథకాలు

ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి



**ప్రజాపక్షం/పాలకుర్తి:** అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలు అందించడమే ప్రజా ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్యే మామిడాల యశస్వినిరెడ్డి అన్నారు. ఆదివారం మండలంలోని తీగారం గ్రామం లో తెలంగాణ రాష్ట ప్రజాప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా ప్రవేశపెట్టిన ఇందిర మ్మ ఆత్మీయ భరోసా, రైతు భరోసా, ఇందిరమ్మ ఇండ్లు, రేషన్‌కార్డుల మంజూరు పథకాల దారులకు పత్రాలు అందించే కార్యక్రమాన్ని ఆమె ప్రారంభించారు. మండల ప్రత్యేక అధికారి వసంత, తహశిల్దార్ శ్రీనివాస్, ఎంపిడిఒ రాములు, మార్కెట్ కమిటీ చైర్మన్‌లు తిరుపతిరెడ్డి, మంజుల భాస్కర్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు రాపాక సత్యనారాయణ, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు గిరగానికుమారస్వామి,వివిధశాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## అర్హులందరికీ ప్రభుత్వ పథకాలు

పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్‌రెడ్డి



**ప్రజాపక్షం/ఆత్మకూరు:** ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన హామీలన్నింటిని నెరవేరుస్తామని పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్‌రెడ్డి అన్నారు. ఆదివారం గు డెపాడ్ జాతీయ రహదారి నుంచి ఆత్మకూరు మండలం గుడెపాడ్ గ్రామపంచాయతీ కార్యాలయం వరకు భారీ బైక్ ర్యాలీతో ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్‌రెడ్డికి స్థానిక నాయకులు ఘనస్వాగతం పలికారు. అనంతరం ఏర్పాటుచేసినసభలో రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇళ్ల మంజూరు పత్రాలను ఎమ్మెల్యే రేవూరి, పరకాల ఆర్‌డిఒ నారాయణ చేతుల మీదుగా లబ్ధిదారులకు అందచేశారు. మండలాధ్యక్షుడు కమలాపురం రమేశ్, ఆత్మకూరు సొసైటీ చైర్మన్ జనగాం ప్రభాకర్, పెద్దాపురం సొసైటీ వైస్ చైర్మన్ అంబటి రాజస్వామి, మాజీ ఎంపిపి మార్క సుమలత రజనీకర్‌గౌడ్, మాజీ జడ్‌పిటిసి కక్కెర్ల రాధిక రాజుగౌడ్, మాజీ వైస్ ఎంపిపి జనగాం శ్రీలత రాజుగౌడ్, మాజీ సర్పంచులు బీరం శ్రీలత రామకృష్ణారెడ్డి, పర్వతగిరి రాజు, కంచ కుమారస్వామి, కాంగ్రెస్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ వాసు, కాంగ్రెస్ జిల్లా నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు

జాతీయ జెండా ఎగురవేసిన మంత్రి కొండా సురేఖ



**ప్రజాపక్షం/ వరంగల్ ప్రతినిధి:** వరంగల్ జిల్లా ఓసిటీలోని క్యాంప్ ఆఫీస్ లో గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని మంత్రి కొండా సురేఖ జాతీయ జెండాను ఆవిష్కరించి, జాతీయ గీతాన్ని ఆలపించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ భారత రాజ్యాంగం అమలులోకి వచ్చిన జనవరి 26 దేశ ప్రజలందరికీ అత్యంత శుభదినమని అన్నారు. భారతదేశంలో ప్రజాస్వామ్యం పరిఢవిల్లడంలో ప్రధాన భూమిక రాజ్యాంగానిదేనన్నారు. భారతదేశాన్ని సర్వసత్తాక, సామ్యవాద, లౌకిక, ప్రజాస్వామ్య, గణతంత్ర రాజ్యంగా నిలపడంలో కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ఎప్పుడూ ముందుంటుందని పేర్కొన్నారు. ప్రపంచంలోనే సర్వోత్కృష్టమైన రాజ్యాంగాన్ని అందించిన రాజ్యాంగ నిర్మాతల ఆశయాల సాధనకు కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం నిరంతరం శ్రమిస్తుందన్నారు. ఈ శుభదినాన్ని పురస్కరించుకుని రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, కొత్త రేషన్ కార్డుల జారీ, ఇందిరమ్మ ఇండ్ల పథకాలను ప్రారంభించుకోవడం సంతోషకరమని మంత్రి తెలిపారు. ఈ కార్యక్రమంలో మేయర్ గుండు సుధారాణి, స్థానిక కాంగ్రెస్ నాయకులు తదితరులుపాల్గొన్నారు.

## పేదలకు అండగా కాంగ్రెస్ ప్రభుత్వం



**ప్రజాపక్షం/జఫర్‌గఢ్:** పేదలకు కాంగ్రెస్ ప్రభుత్వం అండగా ఉంటుందని, అర్హులందరికీ ప్రభుత్వ పథకాలు అందించడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని ఎంపి డాక్టర్ కడియం కావ్య అన్నారు. మండలంలోని శంకర్‌తండా గ్రామంలో రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, కొత్త రేషన్‌కార్డులు, ఇందిరమ్మ ఇండ్ల పథకాల ప్రారంభోత్సవ కార్యక్రమానికి ఎంపి కావ్య ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ తీగల కరుణాకర్‌రావు, మార్కెట్ వైస్ చైర్మన్ నూక ఐలయ్య, ఆర్డీవో వెంకన్న, తహశిల్దార్ శంకరయ్య, ఎంపీడీవో సుమన్, ఆర్ఐ అనిల్, బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎల్లయ్య, నాయకులు రాజేష్ నాయక్, తదితరులు పాల్గొన్నారు.

## సంక్షేమ పథకాలను ప్రారంభించిన దొంతి



**ప్రజాపక్షం/ఖానాపూర్ :** ఖానాపురం మండలంలోని రాగంపేట గ్రామంలో నర్సంపేట ఎమ్మెల్యే శ్రీ.దొంతి మాధవరెడ్డి రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన రైతు భరోసా, ఇందిరమ్మ ఇళ్లు,రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, పథకాలను అధికారులు, స్థానిక నాయకులతో కలిసి అట్టహాసంగా ప్రారంభించి, పథకాలకు సంబంధించిన లబ్ధిదారులకు మంజూరి పత్రాలను పంపిణీ చేశారు. కాం గ్రెస్ పార్టీ నాయకులు నర్సంపేట వ్యవసాయ మార్కెట్ వైస్ చైర్మన్ శాఖమూరి హరిబాబు, నెక్కొండ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు మాజీ జెడ్పిటిసి ఎడ్ల జగన్మోహన్ రెడ్డి, కాంగ్రెస్ జిల్లా కన్వీనర్ తక్కలపల్లి రవీందర్రావు, ఖానాపురం మండలం యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఎలగందుల రాజు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజాపాలనలో ప్రజలకు మేలు

మహబూబాద్ ఎంపి పోరిక బలరాంనాయక్

**ప్రజాపక్షం / నల్లబెల్లి :** కాంగ్రెస్ ప్రభుత్వం అందిస్తున్న ఇందిరమ్మ ప్రజాపాలనలో ప్రజలకు మేలుకలుగుతుందిన మహబూబాద్ ఎంపి పోరిక బలరాం నాయక్ అన్నారు. ఆదివారం వరంగల్ జిల్లా నల్లబెల్లి మండలంలోని రాంతీర్థం గ్రామంలో రాష్ట్ర ప్రభుత్వం అందించిన రేషన్ కార్డు ,ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల ఎంపిక సమావేశంలో పాల్గోని మాట్లాడారు ఈ సందర్భంగా ఎంపి బలరాంనాయక్ మాట్లాడుతూ గత బిఆర్ఎస్ ప్రభుత్వం రేషన్ కార్డు అందించలేదని డబుల బెడ్‌రూం ఇండ్ల పేరుతో ప్రజలను మభ్యపెడుతూ కాలయాపన చేసిందన్నారు. పదెండ్ల పాలనలో రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా మార్చి అదోగతి పాలు చేసిన ఘనత బిఆర్ఎస్ ప్రభుత్వానికే దక్కుతుందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వాన్ని బదనాము చేసే దిశగా ప్రతిపక్ష పార్టీలు గ్రామ సభలను అడ్డుకున్నారని కానీ అధికారులు మాత్రం సమన్వయంతో గ్రామ సభలు నిర్వహించి అర్హులైన లబ్ధిదారులను వెల్లడించారన్నారు. రాష్ట్ర ప్రభుత్వం నాలుగు పథకాలను ప్రజలకు అందించాలనే ఉద్దేశ్యంతో ఇందిరమ్మ ఇండ్లు ,రైతు భరోసా ,ఇందిరమ్మ ఆత్మ భరోసా ,రేషన్ కార్డులను అందించి ప్రజలను



అదుకునేందుకు సిఎం రేవంత్‌రెడ్డి కృషి చేస్తున్నారని చెప్పారు . రాంతీర్థం గ్రామానికి మంజురైన రేషన్‌కార్డులు ,ఇందిరమ్మ ఇండ్ల అబ్ధిదారులను గ్రామ సభలో అధికారులు ఎంపిక చేసిన వారికి ఎంపి బలరాంనాయక్ అందించారు . ఈ కార్యక్రమంలో వరంగల్ డిఆర్డిఒ పిడి కౌసల్యదేవి ,తహసిల్దార్ ఎం.క్రిష్ణా ,ఎంపిడిఓ జి.నరసింహమూర్తి ,ఎంపిఓ రవి ,కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# పారదర్శకంగా ప్రభుత్వ పథకాలు అమలు

కలెక్టర్ అద్వైత్‌కుమార్ సింగ్



**ప్రజాపక్షం/మహబూబాబాద్ ప్రతినిధి:** ప్రభుత్వ పథకాలు అందించేందుకు జిల్లాలో ప్రజలకు చేరువగా పాలన అందించడానికి క్షేత్రస్థాయిలో జవాబుదారి తనం, పారదర్శకతతో కూడిన మెరుగైన పాలన అందిస్తూ ప్రభుత్వ పథకాలు అమలుచేస్తున్నామని మహబూబాబాద్ జిల్లా కలెక్టర్ అద్వైత్‌కుమార్ సింగ్ తెలిపారు. 76వ గణతంత్ర దినోత్సవ వేడకలు పురస్కరించుకుని మహబూబాబాద్ ఎన్‌టిఆర్ స్టేడియంలో కలెక్టర్ జాతీయపతాకాన్ని ఎగురవేశారు. స్వాతంత్ర్య సమరయోధులను శాలువాలతో ఘనంగా సన్మానించారు. జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్‌పి సుధీర్ రాంనాథ్ కేకన్ పోలీసుల నుండి గౌరవ వందనం స్వీకరించిన అనంతరం జిల్లా ప్రగతి వివరాల నివేదికను వివరించారు. అనంతరం చిన్నారుల సాంస్కృతిక కార్యక్రమాలను తిలకించారు. విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలను జిల్లా కలెక్టర్, ఎస్‌పిలతో పాటు మహబూబాబాద్ ఎం పి పోరిక బలరాంనాయక్, రాష్ట్ర ప్రభుత్వ విప్ డాక్టర్ రామచంద్రునాయక్, ఎమ్మెల్యే డాక్టర్ భూక్య మురళీనాయక్ తిలకించారు. తదుపరి జిల్లాలో ఉ త్తమ సేవలు అందించిన వివిధ శాఖలకు చెందిన అధికారులు, ఉద్యోగులు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులకు కలెక్టర్ ప్రసంసా పత్రాలను అందజేసి అభినందించారు. అనంతరం గణతంత్ర దినోత్సవ వేడుకల్లో భాగంగా ఏర్పాటుచేసిన స్టాల్స్‌ను కలెక్టర్, ఎస్పి సందర్శించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్లు లెనిన్ వత్సల్ టోప్పో, కె.వీరబ్రహ్మాచారి,జిల్లా అధికారులు, కవులు, కళాకారులు, వివిధ పాఠశాలల విద్యార్థులు, పట్టణ ప్రజలు పాల్గొన్నారు.

## నిరుపేదలకే సంక్షేమ పథకాలు



**ప్రజాపక్షం/జనగామ ప్రతినిధి:** నిరుపేదలకు సంక్షేమ పథకాలను అందించేందుకు జిల్లా యం త్రాంగం కృషి చే స్తుందని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అన్నారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని ధర్మకంచ లోగల మినీ స్టేడియంలో 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి, మున్సిపల్ చైర్‌పర్సన్ పోకల జమున, అదనపు కలెక్టర్లు పింకేష్‌కుమార్, రోహిత్‌సింగ్, డిసిపి రాజమహేంద్రనాయక్, ఎఎస్‌పి పండారి చేతన్ నితిన్, ఆర్‌డిఒ గోపిరాంలతో కలిసి ముఖ్య అతిథిగా జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ ముఖ్య అతిథిగా హాజరై జాతీయ జెండాను ఎగురవేశారు. అనంతరం పోలీసు కవాతులో పాల్గొని గౌరవ వందనాన్ని స్వీకరించారు. అనంతరం వివిధ శాఖల ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన స్టాల్స్‌ను జిల్లా కలెక్టర్, అదనపు కలెక్టర్లు, డిసిపి, ఎఎస్‌పి సందర్శించి అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమ వివరాలను అడిగి తెలుసుకుని వారిని అభినందించారు.ఈ కార్యక్రమంలో డిఆర్ఒ వసంత, సిపిఒ పాపయ్య, డిసిఎస్ఒ సరస్వతి, డిఇఒ రమేష్, డిఎఒ రామరావు నాయక్, వివిధ శాఖల అదికారులు, తదితరులు పాల్గొన్నారు.

# మహనీయుల త్యాగఫలమే గణతంత్ర దినం

జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ



**ప్రజాపక్షం/జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి :** ఎంతోమంది మహనీయుల త్యాగఫలమే గణతంత్ర దినోత్సవం అని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అన్నారు. ఆదివారం 76వ గణతంత్ర దినోత్సవ వేడుకల్లో భాగంగా జిల్లా కేంద్రంలోని డా॥ బిఆర్ అంబేద్కర్ క్రీడా ప్రాంగణంలో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు, ఎస్పి కిరణ్ ఖరే తో కలిసి జాతీయ జెండాను ఎగరవేశారు. ఈ సందర్భంగా జిల్లా ప్రగతి నివేదిక వెల్లడించారు. గణతంత్ర వేడుకల్లో భాగంగా సాంస్కృతిక కార్యక్రమాలు, వివిధ శాఖల అభివృద్ధి శకటాలు ఆకర్షణగా నిలిచాయి. అనంతరం జిల్లాలో పనిచేసిన ఉత్తమ ఉద్యోగులకు జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు, ఎస్పీ కిరణ్ కార చేతుల మీదుగా ఉద్యోగులకు అవార్డులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ట్రేడ్ కార్పొరేషన్ చైర్మన్ ఐతా ప్రకాష్ రెడ్డి, అదనపు కలెక్టర్లు అశోక్ కుమార్, విజయలక్ష్మి, ఇతర శాఖల అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## వరంగల్‌లో వైభవంగా గణతంత్ర వేడుకలు

జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన కలెక్టర్ డాక్టర్ సత్య శారద



**ప్రజాపక్షం/ వరంగల్ ప్రతినిధి :** 76వ భారత గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని వరంగల్ జిల్లా కేంద్రంలోని ఖిలా వరంగల్ ఖుష్ మహల్ మైదానంలో గణతంత్ర దినోత్సవ వేడుకలను అంగరంగ వైభవంగా నిర్వహించారు. జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద జాతీయ త్రివర్ణ పతాకాన్ని ఆవిష్కరించి, పోలీసుల నుండి గౌరవ వందనం స్వీకరించారు. వివిధ శాఖల ద్వారా జిల్లాలో అమలవుతున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు, సాధించిన ప్రగతి గురించి వివరించారు. ఈ సందర్భంగా ఉత్తమ సేవలందించిన ప్రభుత్వ అధికారులు ఉద్యోగులకు, స్వచ్ఛంద సంస్థలకు జిల్లా కలెక్టర్, నగర మేయర్ గుండు సుధారాణి, అదనపు కలెక్టర్ సంధ్యారాణి, డిసిపి రవీందర్‌లతో కలిసి ప్రశంస పత్రాలను అందజేశారు. అనంతరం జిల్లాలో అమలు చేస్తున్న అభివృద్ధి సంక్షేమ పథకాలపై పలు శాఖల ద్వారా ఏర్పాటుచేసిన ప్రదర్శనశాలలను కలెక్టర్ పరిశీలించారు. గణతంత్ర దినోత్సవ వేడుకల్లో భాగంగా పలు ప్రభుత్వ పాఠశాలల విద్యార్థినీ విద్యార్థులచే ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు, దేశభక్తి నృత్యాలు, పాటలు ఆహూతులను ఎంతగానో ఆకట్టుకున్నాయి. వారికి కూడా ప్రశంస పత్రాలు అందించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ బస్వరాజు సారయ్య, ప్రజాప్రతినిధులు, కార్పొరేటర్లు, జిల్లా అధికారులు, ఉద్యోగులు, స్వచ్ఛంద సంస్థలు ప్రతినిధులు, విద్యార్థులు తదితరులుపాల్గొన్నారు.

# హనుమకొండలో ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు

హనుమకొండ కలెక్టర్ ప్రావిణ్య



**ప్రజాపక్షం/హనుమకొండ ప్రతినిధి :** హనుమకొండలోని వరంగల్ పోలీస్ కమిషనరేట్ కార్యాలయ ఆవరణలోని పోలీస్ పరేడ్ మైదానంలో 76వ గణతంత్రదినోత్సవ వేడుకలను ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా హనుమకొండ జిల్లా కలెక్టర్ పి. ప్రావిణ్య త్రివర్ణ పతాకాన్ని ఎగురవేశారు. వేడుకలలో భాగంగా హనుమకొండ జిల్లా కలెక్టర్ పి. ప్రావిణ్య, వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝూ పోలీసుల నుండి గౌరవ వందనం స్వీకరించారు. జిల్లా కలెక్టర్ ప్రావిణ్య జిల్లా సమగ్ర ప్రగతి నివేదికను చదివి వినిపించారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న నాలుగు కొత్త పథకాలతో పేదల, బడుగు జీవితాలలో వెలుగు నిండుతుందని, పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అనంతరం స్వాతంత్ర్య సమరయోధులను కలెక్టర్, పోలీస్ కమిషనర్ శాలువాలతో ఘనంగా సన్మానించారు. వివిధ పాఠశాలలకు చెందిన విద్యార్థులు ప్రదర్శించిన నృత్యాలు అలరించాయి. విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలను జిల్లా కలెక్టర్ ప్రావిణ్య, పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝూ, వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి తిలకించారు. జాతీయ స్థాయిలో విభిన్న రంగాలలో ప్రతిభ కనబర్చిన పోలీసులకు పతకాలను కలెక్టర్ చేతుల మీదుగా అందజేశారు. అనంతరం ఉత్తమ సేవలు అందించిన వివిధ శాఖ ల అధికారులు, ఉద్యోగులకు, స్వచ్ఛంద సంస్థ ప్రతినిధులకు ప్రశంసా పత్రాలను కలెక్టర్ ప్రావిణ్య, సీపీ అంబర్ కిషోర్ ఝూ, మేయర్ గుండు సుధారాణి, ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి, గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ అశ్విని తానాజీ వాకడే, అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి అందజేసి అభినందనలు తెలియజేశారు. పరేడ్ గ్రౌండ్ లో ఏర్పాటు చేసిన వివిధ స్టాల్స్ ను కలెక్టర్, పోలీస్ కమిషనర్ సందర్శించారు. ఈ కార్యక్రమంలో హనుమకొండ ఆర్‌డిఒ రాథోడ్ రమేష్, ఇతర అధికారులు, స్వాతంత్య సమరయోధులు, కవులు, కళాకారులు, వివిధ పాఠశాలల విద్యార్థులు, ప్రజలు పాల్గొన్నారు.

## రాజ్యాంగ పరిరక్షణ, రాజ్యాధికారంలో వాటా కోసం పోరాడాలి

బిసి హక్కుల సాధన సమితి రాష్ట్ర అధ్యక్షుడు వెంకట్రాములు



**ప్రజాపక్షం/ వరంగల్ :** రాజ్యాంగ పరిరక్షణకై,రాజ్యాధికారంలో న్యాయమైన వాటా కోసం చైతన్యంతోపోరాడేందుకు సంసిద్ధం కావాలని బిసి హక్కుల సాధన సమితి రాష్ట్ర అధ్యక్షుడు తాటిపాముల వెంకట్రాములు అన్నారు.గణతంత్ర దినోత్సవ సందర్భంగా వరంగల్ కొత్తవాడలో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి, ప్రసంగించారు. మహా మేధావి బా బా సాహెబ్ అంబేద్కర్ రూపొందించిన సర్వసత్తాక ,సామ్యవాద, లౌకిక, ప్రజాస్వామ్య, గణతంత్ర రాజ్యాంగం అమలులోకి వచ్చి సం.75 పూర్తయినా పాలకుల విధానాలతో నేటికీ సమానత్వం, సామాజిక న్యాయం అందని ద్రాక్షగానేమిగిలిందన్నారు. సామాన్యులకువిద్యా, వైద్యం అందుబాటులో లేకుండాపోయిందన్నారు. ఆర్థిక అసమానతలు, అధిక ధరలు, నిరుద్యోగం, అవినీతి అంతులేకుండా పెరిగిందని, ప్రజాస్వా మ్యం ధనస్వామ్యంగా మారిందని , కులమత బేధాలతో ప్రజల ఐక్యతకు భంగం వాటిల్లుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. బిసి, ఎస్‌సి, ఎస్‌టి, బలహీన వర్గాలకు రాజ్యాధికారంలో న్యాయమైన వాటా నేటికీ దక్కలేదన్నారు. లింగబత్తిని శంకర్, సామల రమేష్, ఆదేపుదేవేందర్, ఎం కుమార్, బాసబత్తిని శ్రీనివాస్, పవన్, జహంగీర్ హఫీజ్, రమా, తదితరులుపాల్గొన్నారు.

## ప్రజాస్వామ్యాన్ని గెలిపించుకుందాం

సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు నేదునూరి జ్యోతి



**ప్రజాపక్షం/హసన్ పర్తి :** రాజ్యాంగాన్ని రక్షించుకుని ప్రజాస్వామ్యాన్ని గెలిపించుకుం దాం అని సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు, ఎన్ఎఫ్ఐడబ్ల్యూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నేదునూరి జ్యోతి పిలుపునిచ్చారు.హసన్ పర్తి మం డలంలోని ఎల్లాపూర్ సిపిఐ కార్యాలయంలో 76వ గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొ ని ఆదివారం జాతీయ జెండాను ఎగురవేశారు. ఈ సందర్భంగా నేదునూరి జ్యోతి మాట్లాడుతూ భారత రాజ్యాంగాన్ని పరిరక్షించుకునే బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. ఈ కార్యక్రమంలో బికేఎంయూ జాతీయ నాయకులు మోతే లింగారెడ్డి, బిసి హక్కుల సాధన సమితి రాష్ట్ర డిప్యూటీ జనరల్ సెక్రటరీ నేదునూరి రాజమౌళి, సిపిఐ మండల కార్యదర్శి మెట్టు శ్యాంసుందర్ రెడ్డి, ఎల్లాపూర్ గ్రామ శాఖ సిపిఐ కార్యదర్శి షేక్ బాబు, సహాయ కార్యదర్శి రేణిగుంట్ల రాజయ్య, నేదునూరి సాంబయ్య, వీరమల్లు, నేదునూరి సాంబయ్య, మెట్టు జక్కిరెడ్డి, వడ్లూరి సుధాకర్, గోలి తిరుపతిరెడ్డి, నేదునూరి కుమారస్వామి నవ చేతన బుక్ హౌస్ మేనేజర్ ఎర్ర నాగరాజు, ఎర్ర కుమారస్వామి, నాంపల్లి లక్ష్మ య్య, రేణిగుంట్ల చిరంజీవి, దుస్స వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## లౌకిక ప్రజాస్వామ్య పరిరక్షణకై పోరాడుదాం

సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు పంజాల రమేష్



**ప్రజాపక్షం/ నర్సంపేట :** 76వ గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని నర్సంపేట సిపిఐ కాలనీలో జాతీయ పతాకాన్ని సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు పంజాల రమేష్ ఆదివారం ఎగరవేశారు. సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు గుంపల్లి మునీశ్వర్, అక్క పెల్లి రమేష్, జిల్లా సమితి సభ్యులు గడ్డం యాకయ్య పాలక కవిత, మియాపురం గోవర్ధన్, అయితే యాకబ్ ,చింతకింది కుమారస్వామి,గడ్డం నాగరాజు పిట్టల సతీష్, కమ్మాల వెంకన్న, మమత, శైలజ, మంజుల, గుంటి ఉపేంద్ర, యశోద తదితరులుపాల్గొన్నారు

## ఆర్బిట్ ఇ-టెక్నో స్కూల్లో గణతంత్ర దినోత్సవం



**ప్రజాపక్షం/హసన్ పర్తి :** హనుమకొండ జిల్లా హసన్‌పర్తి మండలం 66వ డివిజన్ ఎల్లాపూర్ గ్రామ శివారులో గల ఆర్బిట్ ఇ టెక్నో పాఠశాలలో 76వ భారత గణతంత్ర దినోత్సవ వేడుకలు ఆదివారం ఘనంగా నిర్వహించినట్లు కరస్పాండెంట్, ప్రిన్సిపల్ చిట్టి రెడ్డి భగవాన్ రెడ్డి తెలిపారు. దేశ నాయకుల ఫోటోలను పూలమాలతో అలంకరించి, జాతీయ జెండాను ఆవిష్కరించినట్లు ఆయన తెలిపారు. విద్యార్థులు ఉపన్యాసాలతో, సాంస్కృతిక కార్యక్రమాల్లో భాగంగా పిర మిడ్స్, పాటలు, డ్యాన్సులు, స్కిట్( నాటకాలు) లలో ఉత్సాహంగా పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ చిట్టి రెడ్డి హారిక రెడ్డి ,అకాడమిక్ ఇన్చార్జి వాసుదేవరెడ్డి, మధుకర్, కళ్యాణి, సారంగపాణి, వహీదా బేగం, జావిద్ ఖాన్, షర్మిల, వెంకటేష్, రంజిత్, వినయ్ కుమార్, ఇంద్రాణి, రాజ్ కుమార్ పాల్గొన్నారు.

# అన్ని వర్గాలను మోసగించిన బిఆర్ఎస్ ప్రభుత్వం..



ప్రజాపక్షం/రామాయంపేట: గత పది సంవత్సరాలు అధికారంలో ఉన్న బిఆర్ఎస్ ప్రభుత్వం అన్ని వర్గాల ప్రజలను మోసం చేసిందని మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు అన్నారు. ఆదివారం మండలంలోని దామరచెర్వులో ఏర్పాటు చేసిన సంక్షేమ పథకాల పంపిణీ కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. కాంగ్రేస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేస్తుందని గుర్తు చేశారు. ఏడుపాయల అభివృద్దికి స్వయాన ముఖ్యమంత్రి వచ్చి 30 కోట్లు నిదులు విడుల చేయడం జరిగిందన్నారు. కూరగాయల వ్యాపారులు ఎమ్మెల్యేకు స్వాగతం పలికి నూతనంగా ఏర్పాటు చేసుకున్న మార్కెట్‌ను ప్రారంబించారు. మల్లిఖార్జున స్వామి జాతర ఉత్సవాలకు హాజరు కావాలని యాదవ సంఘం నాయకులు ఆహ్వానపత్రికను అందజేశారు. వెంకటేశ్వర స్వామి ఉత్సవాలకు హాజరు కావాలని ఆలయ కమిటి సభ్యులు ఆహ్వానం పలికి సత్కరించారు. ఈకార్యక్రమంలో చౌదరి సుప్రబాత్‌రావు, రమేష్‌రెడ్డి, దేమె యాదగిరి, సుందర్‌సింగ్, అల్లాడి వెంకటేశంతో పాటు పాల్గొన్నారు.

# ఒక్కడిని కాపాడితే.. పది మందిని కాపాడుతాడు



ప్రజాపక్షం/బోధన్: రైతుకు భరోసా కల్పించి రైతు వ్యవసాయం లాభసాటిగా చేసి రైతును కాపాడితే అతను పది మందిని కాపాడుతాడని బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి అన్నారు. ఆదివారం నిజామాబాద్ జిల్లా ఎడపల్లి మండలం జైతాపూర్ గ్రామంలో ఏర్పాటు చేసిన ప్రభుత్వ పథకాల లబ్ధిదారులకు మంజూరు పత్రాల అందచేసి, మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం నిరుపేదల అభివృద్ధే లక్ష్యంగా పని చేస్తుందన్నారు. గత పదేళ్లుగా అధికారంలో ఉండి బీఆర్ఎస్ ప్రజలను, పేద వర్గాన్ని పట్టించుకోలేదని విమర్శించారు. తమ ప్రభుత్వం ఇచ్చిన మాట ప్రకారం రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు, ఆత్మీయ భరోసా వంటి కార్యక్రమాలు అమలు చేయడానికి లబ్ధిదారులను ఎంపిక చేయడం జరిగిందన్నారు. జైతాపూర్ గ్రామానికి గ్రంథాలయం మంజూరు చేస్తున్నట్లు ప్రకటించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు పులి శ్రీనివాస్, అంతిరెడ్డి రాజిరెడ్డి, గంగాధర్, కరుటూరి నారాయణ, సూర్య నారాయణ మూర్తి, రాజుగౌడ్, లింగం, తహసీల్దార్ ధన్వాల్, ఎంపీడీఓ శంకర్, పలువురు పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# జాతీయపతాకాన్ని ఆవిష్కరించిన కలెక్టర్



ప్రజాపక్షం/నిజామాబాద్ ప్రతినిధి: భారత గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని జిల్లా కేంద్రంలోని పోలీస్ పరేడ్ మైదానంలో రిపబ్లిక్‌డే వేడుకలను ఘనంగా నిర్వహించారు. జిల్లా కలెక్టర్ రాజీవ్‌గాంధీ హన్మంతు ముఖ్య అతిథిగా విచ్చేసి త్రివర్ణ పతాకాన్ని ఆవిష్కరించి పోలీసుల నుండి గౌరవ వందనం స్వీకరించారు. కార్యక్రమంలో ఎమ్మెల్యేలు సుదర్శన్‌రెడ్డి, ధన్‌పాల్ సూర్యనారాయణగుప్తా, డాక్టర్ భూపతిరెడ్డి, అదనపు కలెక్టర్లు అంకిత్, కిరణ్‌కుమార్, ట్రేనీ కలెక్టర్ సంకేత్, వికాస్ మీనా, తాహెర్‌బిన్ హందాన్, మానాల మోహన్‌రెడ్డి, గంగాధర్, బస్వారెడ్డి అధికారులు ఆపల్గొన్నారు.

# రెండో ఎఎన్ఎంల సమస్యలు పరిష్కరించాలి



ప్రజాపక్షం/ఆసిఫాబాద్ : కుమ్రం భీం జిల్లా వ్యాప్తంగా పనిచేస్తున్న రెండో ఏఎన్ఎంల సమస్యలు పరిష్కరించాలని ఏఐటియూసి జిల్లా ప్రధాన కార్యదర్శి భోగె ఉపేందర్ డిమాండ్ చేశారు. స్థానికంగా మాట్లాడుతూ గతంలో ప్రభుత్వం విడుదల చేసిన నోటిఫికేషన్‌కు అదనంగా పోస్టులు పెంచాలని, శతశాతం గ్రాస్ జీతం ఇవ్వాలని పలు డిమాండ్లు చేశారు. తెలంగాణ రాష్ట్రంలో 18 సంవత్సరాలు రెండో ఏఎన్ఎంలు కాంట్రాక్టు పద్దతిలో పనిచేస్తున్నారని, వారిని బేషరతుగా రెగ్యులర్ చేయాలని డిమాండ్ చేశారు. సమస్యలు పరిష్కరించాలని కోరుతూ సోమవారం హైదరాబాద్‌లోని తెలంగాణ వైద్య ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ కమిషనర్ కార్యాలయం ఎదుట ధర్నా కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ ధర్నాలో రెండో ఏఎన్ఎంలు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. అనంతరం రెబ్బెన పిహెచ్‌సి మెడికల్ అధికారి సుజిత్‌కు డిమాండ్లతో కూడిన వినతిపత్రం అందజేశారు.

# ప్రశంసాపత్రం అందజేత



ప్రజాపక్షం/నిజామాబాద్ ప్రతినిధి : ఎక్సైజ్ నేరాలను అరికట్టంలో మాదకద్రవ్యాలు పట్టుకోవడంలో ఉత్తమ ప్రతిభ కనబర్చిన ఎన్‌ఫోర్సమెంట్ సిఐ స్వప్నకు తెలంగాణ ప్రోహిబిషన్ అండ్ ఎక్సైజ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టర్ కమలాసన్‌రెడ్డి పంపిన ప్రశంసాపత్రాన్ని డిప్యూటీ కమీషనర్ సోమిరెడ్డి అందజేశారు.

# గణతంత్ర దినోత్సవ వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే పవార్



ప్రజాపక్షం/భైంసా: నియోజకవర్గం ప్రజలకు ఎమ్మెల్యే పవార్ రామారావు పటేల్ గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షాలు తెలియజేశారు.భైంసా ఏరియా ఆసుపత్రిలో గణతంత్ర దినోత్సవ వేడుకల్లో పాల్గొని,ఆయన జాతీయ జెండాను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ స్వాతంత్రం కోసం త్యాగం చేసిన మహనీయుల సేవలు చిరస్మరణీయంగా ఉండిపోతాయన్నారు.రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ సేవలు అమోఘమని,ఆయన వల్లే నేడు అన్ని వర్గాల ప్రజలకు సమన్యాయం జరుగుతుందన్నారు.ప్రపంచంలోనే అత్యంత గౌరవప్రదమైన ప్రజాస్వామ్య దేశంగా భారతదేశం ఉందంటే అది అంబేద్కర కృషి అన్నారు.

# గణతంత్ర దినోత్సవ వేడుకలు





## కలెక్టర్ అభిలాష అభినవ్

ప్రజాపక్షం/నిర్మల్ టౌన్: భారత గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని జిలా కేంద్రంలోని ఎన్ టి.ఆర్ పోలీస్ పరేడ్ మైదానంలో రిపబ్లిక్ డే వేడుకలను ఘనంగా నిర్వహించారు. జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ ముఖ్య అతిథిగా విచ్చేసి త్రివర్ణ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం పోలీసుల నుండి గౌరవ వందనం స్వీకరించారు. వివిధ శాఖల ద్వారా జిల్లాలో అమలవుతున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు,సాధించిన ప్రగతి గురించి తన ప్రసంగం ద్వారా తెలియజేశారు. ఈ సందర్భంగా జిల్లా అధికారులు, పుర ప్రముఖులను కలెక్టర్ కలిసి గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఉత్తమ సేవలు అందించిన ఉద్యోగులకు కలెక్టర్ ప్రశంసాపత్రాలు బహుకరించారు. వ్యవసాయ, ఉద్యానవన, జిల్లా గ్రామీణభివృద్ధి సంస్థ, అటవీ, డెయిరీ, పశువైద్య, విద్య, వైద్యం, మహిళా శిశు సంక్షేమ, నీటీ పారుదల, మిషన్ భగీరథ, ఫిషరీస్ తదితర శాఖల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన స్టాల్స్‌ను తిలకించారు. అంతకుముందు ప్రభుత్వం గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని ప్రతిష్టాత్మకంగా అమలులోకి తెచ్చిన రైతు భరోసా, ఇందిరమ్మ ఇళ్లు, ఆహార భద్రత(రేషన్) కార్డులు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసాతో పాటు ఇతర సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాల అమలు తీరును చాటుతూ శకటాల ప్రదర్శన ఆకట్టుకుంది.

**ఉత్సాహభరితంగా చిన్నారుల సాంస్కృతిక ప్రదర్శనలు..**

రిపబ్లిక్ డే వేడుక సందర్భంగా చిన్నారుల సాంస్కృతిక ప్రదర్శనలు ఆహుతులను అలరింపజేశాయి. ఎదనిండా దేశభక్తి భావాన్ని నింపుకుని తమ ప్రదర్శనలతో గణతంత్ర దినోత్సవ వేడుకలకు వన్నె తెచ్చారు. ప్రభుత్వ, ప్రయివేటు పాఠశాలలకు చెందిన బాలబాలికలు చూడచక్కని నృత్య రీతులను అలవోకగా ప్రదర్శిస్తూ ఔరా అనిపించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ లు ఫైజాన్ అహ్మద్, కిషోర్ కుమార్‌లు, ఎస్పీ జానకి షర్మిల అదనపు ఎస్పీలు అవినాష్ కుమార్, మహంతి,)ఇతర అధికారులు, సిబ్బంది, ప్రజలు, ఉపాధ్యాయులు విద్యార్థులు, పాల్గొన్నారు.

# 101 అడుగుల జాతీయ జెండాను ఆవిష్కరించిన ఎమ్మెల్యే



ప్రజాపక్షం/బోధన్: నిజామాబాద్ జిల్లా బోధన్ పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తాలో ఏక చక్ర సేవా సమితి ఆధ్వర్యంలో ఆదివారం 101అడుగుల జాతీయ జెండావిష్కరణ మహోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మాజీ మంత్రి బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి హాజరయ్యారు. 76వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా బోధన్ సబ్ కలెక్టర్ వికాస్ మహాతో, ఏసీపీ శ్రీనివాస్, మున్సిపల్ ఛైర్ పర్సన్ తూము పద్మావతి శరత్ రెడ్డి, వ్యవసాయ మార్కెట్ కమిటీ ఛైర్ పర్సన్ అంకు సంధ్య దామోదర్, ఏక చక్ర సేవా సమితి కమిటీ సభ్యులతో కలిసి 101అడుగుల భారత జాతీయ జెండాను వారు ఆవిష్కరించారు. బోధన్ పట్టణ ప్రజలకు నియోజకవర్గ ప్రజలకు గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో తాహెర్ బిన్ హందాన్, గంగాధర్, ప్రకాష్ రెడ్డి, కౌన్సిలర్లు, కాంగ్రెస్ నాయకులు, ఏక చక్ర సేవా సమితి సభ్యులు పాల్గొన్నారు.

# 150 అడుగుల జాతీయ పతాకంతో ర్యాలీ



ప్రజాపక్షం/ఎడపల్లి: 76వ గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని నిజామాబాద్ జిల్లా ఎడపల్లి మండలంలోని జాన్కంపేట్ జడ్పీ హై స్కూల్ ఆధ్వర్యంలో ఆదివారం గ్రామంలో 150అడుగుల జాతీయ పతాకంతో విద్యార్థుల ర్యాలీ నిర్వహించారు. పాఠశాల హెడ్మాస్టర్ జోన్స్ ర్యాలీని ప్రారంభించారు. పాఠశాల నుంచి గాంధీచౌక్ మీదుగా ప్రధాన రహదారి గుండా ర్యాలీ కొనసాగింది. ఈ ర్యాలీలో మాజీ ప్రజాప్రతినిధులు, నాయకులు, యువకులు, డ్వాక్రా మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# రెపరెపలాడిన మువ్వన్నెల జెండా



## కలెక్టర్ వెంకటేశ్ ధోత్రే

ప్రజాపక్షం/ఆసిఫాబాద్: కుమ్రం భీం ఆసిఫాబాద్ జిల్లాను అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తాం అని జిల్లా కలెక్టర్ వెంకటేశ్ ధోత్రే స్పష్టం చేశారు. ఆదివారం 76వ గణతంత్ర దినోత్సవంను పురస్కరించుకొని జిల్లా కేంద్రంలోని స్థానిక పరేడ్ మైదానంలో గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ధోత్రే ముందుగా జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం ప్రజలకి గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలుపుతూ జిల్లా ప్రగతిపై మాట్లాడారు. 76వ గణతంత్ర దినోత్సవ సందర్భంగా రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇండ్లు, నూతన రేషన్ కార్డుల జారీ వంటి కార్యక్రమాలను రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు అందించాలని నిర్ణయించినట్లు తెలిపారు. ప్రభుత్వం జారీ చేసిన మార్గదర్శకాల ప్రకారం లబ్దిదారులను ఎంపిక చేసి వారిని గుర్తించడం జరిగింది అన్నారు. రైతుల సంక్షేమం కోసం ప్రతి ఏడాది రైతు రుణ మాఫి, రైతు నేస్తం వరి పంటకు బోనస్ ఆయిల్ ఫామ్ పంట విస్తరణకు పుస్తకాలు వంటి అనేక కార్యక్రమాలను అమలు చేసినట్లు పేర్కొన్నారు. ఆత్మీయ భరోసా కింద ఉపాధి హామీ కూలీగా పని చేసిన భూమిలేని రైతు కూలీ కుటుంబం మెరుగు పరచడానికి అర్హులను గుర్తించి అమలు చేసినట్లు పేర్కొన్నారు. అదే విధంగా వివిధ శాఖల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన స్టాల్స్ శకటాలు ఆకట్టుకున్నాయి. విధి నిర్వహణలో ఉత్తమ ప్రతిభ కనబర్చిన వివిధ శాఖలకు చెందిన అధికారులకు, పోలీస్ శాఖ సిబ్బందికి ప్రశంస పత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆసిఫాబాద్ ఎంఎల్ఏ కోవలక్ష్మి , ప్రజా ప్రతినిధులు, జిల్లా అదనపు కలెక్టర్ దీపక్ తివారి, డేవిడ్, కాగజ్‌నగర్ సబ్ కలెక్టర్ శ్రద్ధ శుక్ల, ఎస్‌పి డివి శ్రీనివాసరావు, ఏఎస్‌పి చిత్తరంజన్, అడిషనల్ ఎస్‌పి ప్రభాకర్, డిఎస్‌పి కరుణాకర్, జిల్లాకు చెందిన సిఐలు, ఎస్ఐలు, ఆయా శాఖలకు చెందిన అధికారులు పాల్గొన్నారు.

# నూరు శాతం సంక్షేమ పథకాలు అమలు



ప్రజాపక్షం/మెదక్ ప్రతినిధి: మెదక్ జిల్లాలోని అర్హులైన నిరుపేదలకు సంక్షేమ పథకాలను అందించేందుకు జిల్లా యంత్రాంగం కృషి చేస్తుందని, జిల్లాలో నిరుపేదల అభివృద్దే లక్ష్యంగా ప్రత్యేక ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ పేర్కొన్నారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని పోలీస్ పెరేడ్ గ్రౌండ్ మినీ స్టేడియంలో 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు, జిల్లా ఎస్పీ ఉదయ్ కుమార్ రెడ్డి, అదనపు కలెక్టర్ నగేష్, ఏఎస్పీ మహేందర్, ఆర్డీవో రమాదేవి, డిఎస్పీ ప్రసన్న కుమార్, వివిధ శాఖల అధికారులతో కలిసి ముఖ్య అతిథిగా జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ పాల్గొని జాతీయ జెండాను ఎగురవేశారు. అనంతరం పోలీసుల నుంచి గౌరవ వందనాన్ని స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఎందరో మహనీయుల త్యాగఫలంగా సిద్ధించిన స్వాతంత్ర్య ఫలాలు అందరికి అందాలని డా॥ బాబా సాహెబ్ అంబేద్కర్ అధ్వర్యంలో ప్రపంచంలోనే పెద్దదైన, గొప్పదైన భారత రాజ్యాంగాన్ని రచించి 26/01/1950 రోజున మనకు అందించారని తెలిపారు. మహనీయులను గుర్తుచేసుకొనుట మన భాద్యత అన్నారు.వేడుకల్లో భాగంగా పలు శాఖల శకటాలు ప్రభుత్వ పాఠశాలల విద్యార్థినీ, విద్యార్థులచే ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు దేశభక్తి నృత్యాలు పాటలు ఆహుతులను ఎంతగానో ఆకట్టుకున్నాయి.ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, అధికారులు, పాల్గొన్నారు.

# జాతీయ జెండాను ఆవిష్కరించిన ఎమ్మెల్యే అనిల్



ప్రజాపక్షం/బోథ్: 76వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా బోథ్ మండల కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ నాయకులతో కలిసి జాతీయ జెండాను ఆవిష్కరించారు.అనంతరం జాతీయ గీతాన్ని ఆలపించారు. అనంతరం విద్యార్థులకు పుస్తకాలను పంపిణీ చేశారు. అనంతరం గ్రామ పంచాయితీ కార్మికులకు కార్మికులను సన్మానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ 1950 జనవరి 26న దేశ రాజ్యాంగం అమలులోకి వచ్చిందని ఆ సందర్భంగా గణతంత్ర దినోత్సవాన్ని జరుపుకుంటున్నామని అన్నారు.ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ నారాయణ రెడ్డి, మాజీ ఎంపిపి తుల శ్రీనివాస్, మాజీ జడ్పీటీసి సంధ్యారాణి, మాజీ సర్పంచ్ సురేందర్ తో పాటు ఆయా గ్రామాల మాజీ సర్పంచులు, ఎంపిటిసిలు పాల్గొన్నారు. కాగా గణతంత్ర వేడుకలను పురస్కరించుకొని బోథ్ గురుకుల కళాశాలలో కళాశాల ప్రిన్సిపల్ జి.సంగీత జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం సభలో మాట్లాడుతూ గణతంత్ర దినోత్సవ ప్రాముఖ్యతను వివరించారు.

# కెసిఆర్ హయాంలో..గజ్వేల్‌లో స్వర్ణ యుగం

## మాజీ మంత్రి తన్నీరు హరీష్ రావు



ప్రజాపక్షం/గజ్వేల్: కెసిఆర్ హయాంలో గజ్వేల్‌కు నిధులు పారించి స్వర్ణ యుగం తలపించేలా అభివృద్ధి చేసినట్లు మాజీ మంత్రి తన్నీరు హరీష్ రావు పేర్కొన్నారు. ఆదివారం గజ్వేల్ లోని శోభా గార్డెన్స్ లో మున్సిపల్ చైర్మన్ రాజమౌళి గుప్త, వైస్ చైర్మన్ జకియొద్దిన్ తో పాటు మున్సిపల్ పాలకమండలి అభినందన సభకు ముఖ్య అతిథిగా హాజరై దుబ్బాక ఎమ్మెల్యే ప్రభాకర్ రెడ్డి, ఎమ్మెల్సీ డాక్టర్ యాదవ రెడ్డి, ఎఫ్డిసి మాజీ చైర్మన్ వంటేరు ప్రతాపరెడ్డి లతో కలిసి ఆయన ప్రసంగించారు. మున్సిపల్ ను అన్ని రంగాల్లో తీర్చిదిద్దిన ఘనత తమకే దక్కుతుండగా, విద్య, వైద్యం, రవాణా, సాగునీరు, తాగునీరు తదితర రంగాలకు ప్రాధాన్యతనిచ్చి నిధులు వెచ్చించినట్లు స్పష్టం చేశారు. ప్రజలను మాయ, దగా చేయడం, మభ్యపెట్టడం, రేవంత్ రెడ్డికి వెన్నతో పెట్టిన విద్య కాగా, అబద్దాలతో అధికారం చేపట్టిన ఆయన అధికారంలోనూ అబద్ధాలు మాట్లాడడం ఆనవాయితీగా మారిందని విమర్శించారు. ఇందుకు కొడంగల్ ప్రక్కన ఉన్న గురుమూర్తి ఆలంయలో ప్రమాణం చేయడానికి సిఎం రేవంత్ రెడ్డి సిద్ధం కావాలని సవాల్ చేశారు. ముఖ్యంగా కాలేశ్వరం ప్రాజెక్టు కూలిపోయిందని దుష్ప్రచారం చేయగా, మరి మల్లన్న సాగర్ నుండి 20 టీఎంసీల నీరు జంట నగరాలకు ఎలా తీసుకెళ్తారో...? చెప్పాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో 400 మంది రైతులు ఆత్మహత్యలు చేసుకోగా, వారిని పట్టించుకున్న పాపాన పోవడం లేదని ఆరోపించారు. అయితే కాంగ్రెస్ పోలీసులను నమ్ముకోగా, తాము ప్రజలను నమ్ముకొని ముందుకెళుతున్నట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ పాతూరి సుధాకర్ రెడ్డి, రోజా రాధాకృష్ణ శర్మ, ఎర్రోళ్ల శ్రీనివాస్, మాదాసు శ్రీనివాస్, పాల్గొన్నారు.

# 76వ గణతంత్ర దినోత్సవం



ప్రజాపక్షం/సంగారెడ్డిప్రతినిధి: జిల్లాలో ఘనంగా 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా జాతీయ పతథకాన్ని జిల్లా కేంద్రంలోని పోలీస్ పరేడ్ మైదానంలో కలెక్టర్ క్రాంతి వల్లూరు.ఆవిష్కరించి 76వ భారత గణతంత్ర దినోత్సవాన్ని జరుపుకున్నారు. అనంతరం పోలీసుల నుండి గౌరవ వందనం స్వీకరించారు. వివిధ శాఖల ద్వారా జిల్లాలో అమలవుతున్న సంక్షేమ ,అభివృద్ధి కార్యక్రమాలు ,సాధించిన ప్రగతి గురించి తన ప్రసంగం ద్వారా తెలియజేసారు. ఉత్తమ సేవలు అందించిన ఉద్యోగులకు సిఎం క్రీడా పోటీలలో పథకాలు సాధించిన క్రీడాకారులకు ప్రశంస పత్రాలు అందించారు. జిల్లా ప్రధాన న్యాయమూర్తి భవాని చంద్ర టీజీఐఐసి నిర్మల జగ్గారెడ్డి జిల్లా ఎస్పీ రూపేష్ ,అదనపు కలెక్టర్లు చంద్రశేఖర్ ,మాధురి, డిఆర్ఓ, పద్మజరాణి, అదనపు ఎస్పీ సంజీవ రావు ఆయా శాఖల జిల్లా అదికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా అధికారులు పుర ప్రముఖులను కలెక్టర్ కలిసి గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఉత్తమ సేవలు అందించిన ఉద్యోగులకు కలెక్టర్ ప్రశంసాపత్రాలు బహుకరించారు. పోలీస్ శాఖ, వ్యవసాయశాఖ, ఉద్యానవన శాఖ, జిల్లా గ్రామీణ సంస్థ, డెయిరీ పశువైద్య ,మహిళా శిశు సంక్షేమం ,నీటి పారుదల ,ఫిషరీస్, తదితర శాఖల ఆద్వర్యంలో ఏర్పాటు చేసిన స్టాల్స్ ను తిలకించారు.ఇందిరమ్మ ఇళ్లు నమూనాతో కూడిన హౌసింవ శకటం ప్రజలను ఆకట్టుకుంది.

**ఉత్సాహ భరితంగా చిన్నారుల సాంస్కృతిక ప్రదర్శనలు**

రిపబ్లిక్ డే వేడుక సందర్భంగా చిన్నారుల సాంస్కృతిక ప్రదర్శనలు ఆహుతులను ఆలరింపజేశాయి. ఎదనిండా దేశభక్తి భావాన్ని నింపుకుని తమ ప్రదర్శనలతో గణతంత్ర దినోత్సవ వేడుకలకు వన్నె తెచ్చారు.

ఈ సందర్భంగా చిన్నారులను కలెక్టర్ తో పాటు ఇతర అతిథులు జిల్లా ఉన్నతాధికారులు వారి వద్దకు వెళ్లి మెమోంటోలు ప్రశంసా పత్రాలను బహుకరించి ప్రత్యేకంగా అభినందించారు. ఈ వేడుకల్లో అన్ని శాఖలకు చెందిన అధికారులు ,సిబ్బంది, స్వాతంత్ర్య సమరయోధులు, ప్రజలు విద్యార్థిని,విద్యార్థులు పాల్గొన్నారు.

# బాన్సువాడను ఆదర్శ నియోజకవర్గంగా తీర్చిదిద్దుదాం...

## పోచారం శ్రీనివాస్ రెడ్డి



ప్రజాపక్షం/బాన్సువాడ: బాన్సువాడ నియోజకవర్గాన్ని రాష్ట్రంలోనే ఆదర్శ నియోజకవర్గంగా తీర్చిదిద్దేందుకు ప్రతి ఒక్కరు సహకరించాలని రాష్ట్ర వ్యవసాయ సలహాదారు పోచారం శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. ఆదివారం గణతంత్ర దినోత్సవ వేడుకల్లో భాగంగా క్యాంప్ కార్యాలయంలో ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్ రెడ్డి జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ దేశ ప్రజలందరు జరుపుకునే గొప్ప పండుగ స్వాతంత్ర్య దినోత్సవం, గణతంత్ర దినోత్సవ పండుగ అన్నారు. నియోజకవర్గాన్ని పార్టీలకు కుల మతాలకు అతీతంగా అన్ని రంగాల్లో అభివృద్ధి చేసేందుకు ప్రతి ఒక్కరు సహకరించాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం గణతంత్ర దినోత్సవం రోజునే నాలుగు సంక్షేమ పథకాలను ప్రజలకు అందించేందుకు శ్రీకారం చుట్టారన్నారు. ఇందిరమ్మ ఇండ్లు, రేషన్‌కార్డులు, రైతుభరోసా, ఇందిరమ్మ ఆత్మీయ బరోసా పథకాలు అర్హులైన పేదవారికి మాత్రమే అందుతాయన్నారు. ఈ సందర్భంగా స్వాతంత్ర్య సమరయోధుల వేషధారణలో ఉన్న చిన్నారులను పోచారం, కాసుల బాలరాజు అభినందించారు. కార్యక్రమంలో రాష్ట్ర ఆగ్రో ఇండస్ట్రీస్ కార్పొరేషన్ ఛైర్మన్ కాసుల బాలరాజు, మునిసిపల్ ఛైర్మన్ జంగం గంగాదర్, పట్టణ, రూరల్ సిఐలు, మండల అశోక్, రాజేష్, కాలేక్, నాయకులు అంజిరెడ్డి, కృష్ణారెడ్డి, రోహిత్, పాల్గొన్నారు.

# తెలంగాణ ఉద్యమ కారుడు ఆర్ సత్యనారాయణ మృతి

ప్రజాపక్షం/సంగారెడ్డిప్రతినిధి: తెలంగాణ ఉద్యమ కారుడు, మాజీ ఎమ్మెల్సీ, జర్నలిస్టు ఆర్ సత్యనారాయణ శనివారం సంగారెడ్డిలోని తన స్వగృహంలో మృతి చెందారు. గతకొంత కాలంగా ఆయన అనారోగ్యంతో భాదపడుతూ మృతి చెందారు. తెలంగాణ ఉద్యమ సమయంలో ఉమ్మడి మెదక్ జిల్లా వార్త రిపోర్టర్‌గా పనిచేస్తున్న ఆర్ సత్యనారాయణ బీఆర్ఎస్ పార్టీలో చేరి తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ఉద్యమాల్లో చురుగ్గా పాల్గొన్నారు.

**మాజీ ఎమ్మెల్సీ సత్యనారాయణ మృతి పట్ల పలువురి సంతాపం**

మాజీ ఎమ్మెల్సీ ,సినియర్ జర్నలిస్టు ఆర్ సత్యనారాయణ మృతి పట్ల రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహా విచారం వ్యక్తం చేశారు. జర్నలిస్టుగా ,ఎమ్మెల్సీగా ఆయన చేసిన సేవలు చిరస్మరణీయమని మంత్రి కొనియాడారు. తెలంగాణ ఉద్యమంలో క్రియాశీలకంగా పని చేసారని మంత్రి గుర్తుచేశారు. సత్యనారాయణ మృతి పట్ల సంతాపం వ్యక్తం చేశారు. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుని ప్రార్థించారు. సత్యనారాయణ కుటుంబ సభ్యులకు మంత్రి సొను భూతి ప్రకటించారు.

**మాజీ మంత్రి హరీష్‌రావు సంతాపం**

ఆర్ సత్యనారాయణ ప్రార్థివ దేహానికి మాజీ మంత్రి హరీష్‌రావు నివాళులు అర్పించారు. శోకతప్తులైన వారి కుటుంబ సభ్యులను ,, ఓదార్చారు

**ఎమ్మెల్యే చింతాప్రభాకర్ సంతాపం**

ఆర్ సత్యనారాయణ మృతి పట్ల సంగారెడ్డి శాసన సభ్యులు చింతా ప్రభాకర్ సంతాపం వ్యక్తం చేశారు.తెలంగాణ ఉద్యమంలో వారి కృషి బీఆర్ఎస్ పార్టీకి వారు చేసిన సేవలు చిరస్మరణీయమని సత్యన్న ఆత్మకు శాంతి చేకూరాలని ఆ భగవంతుని కోరుకుంటున్నానన్నారు. రాజేంధర్‌రెడ్డి, నరహరి రెడ్డి, వరలక్ష్మి , కొండల్ రెడ్డి, పట్టణ అధ్యక్షులు ఆర్ వెంకటేశ్వర్లు, పెరుమాండ్ల నర్సింలు తదితరులు సంతాపం తెలిపారు.



**సిపిఐ నాయకుల సంతాపం**

తెలంగాణ ఉద్యమ కారుడు ,మాజీ ఎమ్మెల్సీ ఆర్ సత్యనారాయణ మృతి పట్ల సిపిఐ సీనియర్ నాయకులు వీర్ల ప్రకాష్‌రావు, సిపిఐ సిద్దిపేట జిల్లా కార్యదర్శి మంద పవన్, సంగారెడ్డి జిల్లా కార్యదర్శి సయ్యద్ జలాలుద్దీన్ తమ సంతాపాన్ని వ్యక్తంచేశారు.తెలంగాణ ఉద్యమంలో వారి కృషి , వారు చేసిన సేవలు చిరస్మరణీయమని ఆర్ .సత్యనారాయణ ఆత్మకు శాంతి చేకూరాలని ఆ భగవంతుని కోరుకుంటున్నామన్నారు.

